# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

హైదరాబాద్ | బుధవారం • 29-3-2023 • సంపుటి:7 • సంచిక:57 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


చైత్రమాసం, బుధవారం, తిథి: అష్టమి, రా. 9.07 వరకు, నక్షత్రం: ఆరుద్ర, రా.8.07 వరకు, తదుపరి పునర్వసు, వర్జ్యం: ఉ.9.33-11.20 వరకు, దుర్ముహూర్తం: లేదు, రాహుకాలం: మ.12.21-1.52 వరకు



## పాన్-ఆధార్ అనుసంధానానికి గడువు పొడిగింపు

2



## భారత్‌కు చమురు అమ్మకాలు 20 రెట్లు పెరిగాయి..

రష్యా ఉప ప్రధాని ప్రకటన

2

# రైతులను ఆదుకుందాం..

## 'గృహ లక్ష్మి'కి విధివిధానాలు రూపొందించాలి: సీఎం

అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి

పంట నష్టం వివరాలు సేకరించాలి

సొంత స్థలం ఉన్న వారికి రూ.3లక్షల సాయం

సీఎం కె.చంద్రశేఖర్ రావు

ప్రగతిభవన్‌లో అధికారులతో సమీక్ష



**హైదరాబాద్, మార్చి 28 (మనం న్యూస్):** రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. ప్రగతి భవన్‌లో మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల పలు జిల్లాల్లో వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. భారీగా కురిసిన వడగళ్లకు భారీగా పంట నష్టం జరిగింది. ఈ క్రమంలోనే పంటలను పరిశీలించిన సీఎం కేసీఆర్ అక్కడికక్కడే ఎకరానికి రూ.10వేలు పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అప్పటికప్పుడే జీవోను సైతం విడుదల చేయించారు. ఈ సందర్భంగా పంట నష్టంపై అధికారులతో చర్చించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎకరాకు రూ.10వేల ..మిగతా 2లో



## లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం..!

**న్యూఢిల్లీ, మార్చి 28:** రాహుల్ గాంధీ అనర్హత దేశంలో రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. ఇదిలా ఉంటే తాజాగా మరో వార్త వెలుగులోకి వచ్చింది. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఉన్న సమాచారం ప్రకారం సోమవారం స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావచ్చని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎంపీల సమావేశంలో ఈ ప్రతిపాదన చేశారు. కాగా, ఇతర పార్టీల నేతలతో ఈ అంశంపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే లోక్ సభ స్పీకర్ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సభలో ..మిగతా 2లో



## సీతారాముల కళ్యాణం చూతుము రారండి..!

కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

వేడుకలకు ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులు, అధికారులు

కోటి రూపాయలు మంజూరు చేసిన సీఎం

లోకాభిరాముని 'శ్రీరామ' నవమి విశిష్టత.. సత్యవాక్కు పరిపాలకుడైన రాముని గొప్పతనం, మంచితనం గురించి మనం ఎన్ని సార్లు చెప్పుకున్నా.. విన్నా తక్కువే. ఈ శ్రీరామ నవమి నాడే లోకాభిరాముడు జన్మదినం, సీతారాముల కళ్యాణం జరిగిన రోజు కూడా.

శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే

భద్రాచలం, మార్చి 28 (మనం న్యూస్):

2



## ఆ నోటీసులకు కట్టుబడి ఉంటా..

### బంగ్లాను ఖాళీ చేస్తా

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** ప్రభుత్వం కేటాయించిన అధికారిక బంగ్లాను ఖాళీ చేయాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి లోక్ సభ హౌసింగ్ కమిటీ సోమవారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ నోటీసులపై తాజాగా రాహుల్ స్పందించారు. తన హక్కులకు భంగం కలగకుండా, ప్రభుత్వ నోటీసులకు కట్టుబడి ఉంటానని అన్నారు. అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తానని చెప్పారు. ఈ ..మిగతా 2లో

## పేపర్ లీకేజీలో కోట్ల రూపాయల కుంభకోణం

పాలకులు, ప్రభుత్వాధికారుల పాత్ర

ప్రశ్నించినందుకే నాకు నోటీసులు

నిజానిజాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ, ఈడీ, ఐటీలతో దర్యాప్తు చేయాలి

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 28 (మనం న్యూస్):** టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో కోట్ల రూపాయల కుంభకోణం, మనీలాండరింగ్ జరిగిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై ప్రశ్నించినందుకు తమకు నోటీసులు ఇచ్చారని, కానీ దోపిడీ దొంగతనం చేసిన కేటీఆర్‌కు మాత్రం సమాచారం ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో హవాలాతో పాటు విదేశాల్లో లావాదేవీలు కూడా జరిగాయంటూ ఆరోపించారు. ఈ పేపర్ లీక్ స్కామ్లో పాలకులు, ప్రభుత్వాధికారుల పాత్ర కూడా ఉందన్నారు. ఈ కేసుని అవినీతి నిరోధక చట్టం, మనీలాండరింగ్ చట్టాలు ..మిగతా 2లో

## నగరం వేగంగా విస్తరిస్తోంది

అత్యాధునిక వసతులతో చెరువుల అభివృద్ధి

ఆఫీస్ స్పేస్ ఆక్యుపేషన్‌లో నెంబర్ 1

మూడేండ్లలో శంషాబాద్ మెట్రో లైన్ పూర్తిచేస్తాం

తెలంగాణపై కేంద్రానికి సవతి తల్లి ప్రేమ

మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 28 (మనం న్యూస్):** హైదరాబాద్ నగరం రోజురోజుకీ విస్తరిస్తోందని మంత్రి కేటీఆర్ అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువులన్నింటినీ అన్ని రకాల అత్యాధునిక వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని 185 చెరువుల అభివృద్ధిలో క్రెడాయ్‌ను భాగస్వామ్యం చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణ రంగంలో ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నగరంలోని నీటి అవసరాలు, సుందరీకరణ లక్ష్యంలో భాగంగానే ఈ కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు. నిర్మాణ రంగంతో పాటు ఫార్మా, పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్ అంతర్జాతీయ కేంద్రంగా మారుతుందని హర్షం వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో జీహెచ్ఎంసీ పరిధిలోని 25, హెచ్ఎండీఏ పరిధిలోని 25 చెరువుల అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న వివిధ నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులకు ఒప్పంద పత్రాలను కేటీఆర్ అందించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి 440 పైచిలుకు సంవత్సరాల చరిత్ర ఉంది. హైదరాబాద్‌లో 1908లో ..మిగతా 2లో



## విద్వేష ప్రసంగాలపై.. ఏం చర్యలు తీసుకున్నారు?

### కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 28:** విద్వేష ప్రసంగాలపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలో మత సామరస్యాన్ని కాపాడుకునేందుకు విద్వేషపూరిత ప్రసంగాలను కట్టడి చేయడం అవసరమని పేర్కొంది. విద్వేష ప్రసంగాలకు వ్యతిరేకంగా దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. విద్వేష ..మిగతా 2లో

## తెలంగాణలో వైద్య విప్లవం



### మెడికల్ సీట్లలో దేశంలోనే మొదటి స్థానం

రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న కేంద్రం

ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు

వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, మార్చి 28 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ వల్ల తెలంగాణలో వైద్య విద్య విప్లవం వచ్చిందన్నారు మంత్రి హరీష్ రావు. మారుమూల జిల్లాకు సైతం మెడికల్ కాలేజీలు వచ్చాయని, మెడికల్ సీట్లలో ఇప్పటికే తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఆయన అన్నారు. ప్రతి లక్ష జనాభాకు 19 ఎంబీబీఎస్ సీట్లు, 7 పీజీ సీట్లున్నాయని చెప్పుకొచ్చిన మంత్రి.. ఈ ఏడాది 9 మెడికల్ కాలేజీలతో సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేయనున్న 9 మెడికల్ కాలేజీలపై నిమ్స్ నుంచి సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'కేంద్రం ఒక్క కాలేజీ ఇవ్వకున్నా, సొంత నిధులతో స్వరాష్ట్రంలో 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాం. కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగంగా కొనసాగించాలి. ఎన్ఎంసీ నిబంధనలు సంతృప్తి చెందేలా పనులు ఉండాల'ని తెలిపారు. ఈ ..మిగతా 2లో

## ధర్నా ఢిల్లీలో కాదు సీఎం ఇంటి ముందు చేయండి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 28 (మనం న్యూస్):** మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి వెళ్లి మహిళా రిజర్వేషన్ బిల్లుపై పోరాడం ఏంటని, మీకు ఏ అధికారం ఉందంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్‌పై ఢిల్లీలో వచ్చి ఆందోళన చేస్తున్న కేసీఆర్ కుటుంబంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు ఏ రకమైన అధికారం ఉందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అధికారంలో వున్న ఐదు సంవత్సరాల పాటు మీ మంత్రి వర్గంలో ఒక్క మహిళా కూడా లేని ప్రభుత్వాన్ని ఎలగబెట్టిన మీరు ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లుపై పోరాడటం ఏంటని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ధర్నా చేయాలంటే.. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాదు సీఎం కేసీఆర్ కుటుంబం మీద చేయాలని మండిపడ్డారు. ధర్నా చేయాలంటే కేసీఆర్ నివాసం ముందు, సీఎం కార్యాలయం ముందు, తెలంగాణ ప్రభుత్వం ముందు నిరసన దీక్ష చేయాలి కానీ ఢిల్లీలో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో అత్యధికంగా ..మిగతా 2లో



## హైదరాబాద్‌లో వేసవి తాపం..

గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పెరిగే ఛాన్స్

ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

2

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై హోరెత్తిన పార్లమెంట్



చర్చకు వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టిన నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత

నామ నాయకత్వంలో బీఆర్ఎస్ ఎంపీల ఆందోళన

కొనసాగిన వాయిదాల పర్వం.. మహిళల పట్ల కేంద్రం చిన్న చూపు

మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాటం మరింత ఉధృతం

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

**ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో):** మహిళా రిజర్వేషన్ బిల్లుపై మంగళవారం పార్లమెంట్ ఉభయ సభలు బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనతో హోరెత్తాయి. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చించాలని లోక్ సభలో ఎంపీలు నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ అంశంపై చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులతో కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టారు. లోక్ సభ ప్రారంభం కాగానే నామ ..మిగతా 2లో



## ముచ్చటగా మూడోసారి అధికారంలోకొస్తాం..

మునుగోడు కురుక్షేత్ర యుద్ధంలో ప్రజలు ధర్మాన్ని గెలిపించారు

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఘాటు విమర్శలు

త్వరలోనే 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తా

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల

2

### మంచిమాట

జీవితం ఒక యుద్ధ భూమి. పోరాడితే గెలిచే అవకాశం ఉంటుంది. ఊరికే నిల్చుంటే ఓటమి తప్పదు.

శుభోదయం

## భారత్‌కు చమురు అమ్మకాలు 20 రెట్లు పెరిగాయి..

మాస్కో: రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాను ఆర్థికంగా ఏకాకిని చేసి, రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీద్దాం అనుకున్న అమెరికా, యూరోపియన్ దేశాలకు ప్లాన్ బెడిసికొట్టింది. భారత్, చైనా రూపంలో బలమైన మార్కెట్లను రష్యా ఆదాయంగా మలుచుకుంది. ఈ రెండు దేశాలకు కావాల్సిన చమురును అత్యంత చౌకగా రష్యా అందిస్తోంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రష్యా నుంచి భారత్ కు క్రూడ్ ఆయిల్ దిగుమతులు పెరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో యూరోపియన్ దేశాలు రష్యా నుంచి సహజవాయువు, చమురు కొనుగోలును ఆపేశాయి. అప్పటి నుంచి రష్యా భారత్ కు చమురును సరఫరా చేస్తోంది. భారత్ కు చమురు అమ్మకాలు 20 రెట్లు పెరిగినట్లు రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ తెలిపారు. గ్రూప్ ఆఫ్ సెవన్ దేశాలు రష్యా చమురుపై ధర పరిమితి విధించింది. సముద్ర మార్గాల ద్వారా రష్యన్ చమురు సరఫరాపై ఆంక్షలు విధించింది. కాగా.. మా ఇంధన వనరులను ఇతర మార్కెట్లు, స్నేహపూర్వక దేశాల మార్కెట్లకు మళ్లించబడ్డాయని ఉప ప్రధాని అన్నారు. మనం భారతదేశానికి చేస్తున్న చమురు సరఫరా 22 రెట్లు పెరిగిందని ఆయన అన్నారు. పాశ్చాత్య దేశాల ఆంక్షలకు ప్రతిస్పందనగా ఈ నెలలో ముడి చమురు ఉత్పత్తిని రోజుకు 5 లక్షల బ్యారెళ్లకు రష్యా తగ్గించింది. రోజూవారీ ఉత్పత్తిలో 5 శాతం ఉత్పత్తి తగ్గింపు జూన్ వరకు కొనసాగుతుందని నోవాక్ గత వారం ప్రకటించారు. గత ఏడాదితో పోలిస్తే ఫిబ్రవరిలో రష్యా చమురు-ఎగుమతి ఆదాయం దాదాపు సగానికి పడిపోయిందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ ఈ నెలలో పేర్కొంది.

## పాన్-ఆధార్ అనుసంధానానికి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 28: పాన్- ఆధార్ అనుసంధానానికి గడువును కేంద్రం పొడిగించింది. మార్చి 31తో గడువు ముగియాల్సి ఉండగా.. మరో మూడు నెలలు పెంచుతూ జూన్ 30 వరకు అనుసంధానానికి అవకాశం ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులకు మరింత సమయం ఇచ్చే ఉద్దేశంతో గడువు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలియజేసింది. నిర్దేశిత గడువులోగా పాన్- ఆధార్ అనుసంధానం పూర్తి చేయకుంటే జులై 1 నుంచి పాన్ నిరుపయోగంగా మారనుంది. పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపు పన్ను చట్టం-1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. రూ.1000 అపరాధ రుసుముతో మార్చి 31లోపు అనుసంధానానికి చివరి అవకాశం ఇచ్చింది. తాజాగా ఆ గడువును మరో మూడు నెలలు పొడిగించింది. చెల్లుబాటులో లేని పాన్‌తో బ్యాంకు ఖాతా, డీమ్యాట్ ఖాతాల్లాంటివి తెరవలేరు. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేందుకూ నిబంధనలు అడ్డువస్తాయి. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారు. ఇప్పటికే 51 కోట్ల పాన్లు ఆధార్తో అనుసంధానం అయ్యాయని సీబీడీటీ పేర్కొంది.

## లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం..!

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ గాంధీ మాట్లాడే సమయంలో స్పీకర్ కట్ చేయడంపై ఇప్పటికే రాహుల్ గాంధీ లండన్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఇటీవల క్రిమినల్ పరువునష్టం కేసులో సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్లు జైలు శిక్ష విధించిన వెనువెంటనే పార్లమెంట్ సెక్రటేరియట్ ఆయనపై అనర్హత వేటు వేసింది. ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తాను స్పీకర్ ను కలిసేందుకు సమయం అడిగితే నవ్వారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీలు యోచిస్తున్నట్లు సమాచారం.

## ఆ నోటీసులకు కట్టుబడి ఉంటా..

(మొదటిపేజీ తరువాయి)

మేరకు ప్రభుత్వానికి రాహుల్ లేఖ రాశారు. 'నాలుగు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన నేను ఇక్కడే గడిపాను. ఈ భవనంతో ఎన్నో మధుర జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయి. వాటన్నింటికీ ప్రజలే కారణం. వారికి రుణపడి ఉంటాను. నా హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వ నోటీసులకు కట్టుబడి ఉంటాను. అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తాను' అని రాహుల్ పేర్కొన్నారు. 2019 పరువు నష్టం కేసులో గుజరాత్‌లోని సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేండ్లు జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పుతో రాహుల్‌పై లోక్‌సభ సెక్రటేరియట్ ఎంపీగా అనర్హత వేటు వేశారు. దీంతో పార్లమెంట్ సభ్యులకు కేటాయించే అధికారిక బంగ్లాను ఖాళీ చేయాలంటూ లోక్‌సభ హౌసింగ్ కమిటీ రాహుల్‌కు నోటీసులు ఇచ్చింది. ఇందుకు 30 రోజుల సమయం ఇచ్చిన కమిటీ.. ఏప్రిల్ 23లోగా బంగళాను ఖాళీ చేయాలని పేర్కొంది. రాహుల్ గాంధీ యూపీలోని అమేథీ నుంచి లోక్‌సభ ఎంపీగా 2004లో మొదటిసారి ఎన్నికయ్యారు. అప్పుడు నిబంధనల ప్రకారం.. ఆయనకు ఢిల్లీలోని తుగ్లక్ వీధిలో 12వ నంబర్ బంగ్లా కేటాయించారు. 2005 నుంచి రాహుల్ అక్కడే ఉంటున్నారు. తాజా నోటీసులతో రాహుల్ ఆ బంగ్లాను వీడాల్సి వచ్చింది.

## 'విద్వేష ప్రసంగాలపై.. ఏం చర్యలు తీసుకున్నారు?'

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగాలకు సంబంధించి 18 కేసులు నమోదు చేసినట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సందర్భంగా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. అయితే, కేవలం కేసుల నమోదుతో ఈ సమస్య పరిష్కారం కాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. నమోదైన ఎఫ్ఐఆర్ల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారని సొలిసిటర్ జనరల్ మెహతాను ప్రశ్నించింది. తదుపరి విచారణ నిమిత్తం కేసును బుధవారానికి వాయిదా వేసింది. విద్వేష ప్రసంగాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సర్వోన్నత న్యాయస్థానం గతంలోనూ పేర్కొంది. ఫిర్యాదు కోసం ఎదురుచూడకుండా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఎంతో తీవ్రమైన ఈ సమస్యపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం ఏదైనా జాప్యం చేస్తే.. కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని కూడా హెచ్చరించింది.

## ధర్నా ఢిల్లీలో కాదు సీఎం ఇంటి ముందు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులు ఉన్న పార్టీ అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత మొదటి సారి అత్యధికంగా మంత్రులు ప్రాతి నిత్యం వహిస్తున్నటు వంటి ప్రభుత్వం మాదని కొనియాడారు. మహిళలంటే మాకు గౌరవమని, మీలాగా మహిళా ద్వేషి కలిగినటువంటి పార్టీ కాదని స్పష్టం చేశారు. ఈరోజు సీఎం కుటుంబంపై వచ్చినటు వంటి అనేక రకాల అవినీతి ఆరోపణలపై ప్రజల దృష్టిని మళ్లించడం కోసం నాటకమే తప్పా మరేంకాదని కిషన్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు గుప్పించారు.

# సీతారాముల కళ్యాణం చూతుము రారండి..!

భద్రాచలం, మార్చి 28 (మనం న్యూస్): సత్యవాక్కు పరిపాలకుడైన శ్రీరాముని జన్మదినం చైత్రశుద్ధ నవమిని శ్రీరామ నవమిగా జరుపుకుంటారు. చైత్ర నవమి అంటే చైత్ర మాసంలోని తొమ్మిదవ రోజు అని అర్థం. ఈ రోజు ప్రాముఖ్యత ఏంటంటే.. రాముడి పుట్టినరోజు, శ్రీ సీతారాముల పెళ్లి రోజు కూడా. ఈ శ్రీరామ నవమి హిందువులకు ఎంతో ముఖ్యమైన పండుగ. శ్రీ మహా విష్ణువు దశావతారాల్లో ఏడోది రామావతారం. దుష్ట శిక్షణ కోసం శ్రీ హరి.. రాముడిగా మానవ రూపంలో భూమిపై అవతరించి ధర్మ సంస్థాపన చేసాడు.

శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పవిత్రమైన పండుగగా జరుపుకుంటారు. పద్నాలుగు సంవత్సరాలు అరణ్యావాసము ఉండి, రావణ సంహారము చేసిన తరువాత శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని విశ్వాసము.

చరిత్ర:- రామాయణంలో అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలున్నారు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేక పోతే రాజ్యానికి వారసులు ఉండరని ఎప్పుడూ బాధపడేవారు. అప్పుడు వశిష్ట మహాముని దశరథ రాజుకు పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చాడు. ఋష్య శృంగ మహామునికి యజ్ఞాన్నినిర్వహించే బాధ్యతను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వచ్చాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికిచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగ భాగం మొదటి భార్య కౌసల్యకూ, రెండో సగ భాగం చిన్న భార్య యైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చారు. కొద్దికాలానికే వారు ముగ్గురూ గర్భం దాల్చారు. చైత్ర మాసం తొమ్మిదవ రోజైన నవమి నాడు, మధ్యాహ్నం కౌసల్య రామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతుడికీ, సుమిత్ర లక్ష్మణ శతృఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీ మహా విష్ణువు యొక్క ఏడవ అవతారం. రావణుని అంతమొందించడానికి అవతరించిన వాడు.

ఉత్సవం :- ఈ పండగ సందర్భంగా హిందువులు సాధారణంగా తమ ఇళ్ళలో చిన్న సీతా రాముల విగ్రహాలకు కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. చివరగా విగ్రహాలను వీధుల్లో ఊరేగిస్తారు. చైత్ర నవరాత్రి (మహారాష్ట్రలో), లేదా వసంతోత్సవం (ఆంధ్రప్రదేశ్ లో) తో తొమ్మిది రోజులు పాటు సాగే ఈ ఉత్సవాలను ముగిస్తారు. ఇటీవల జరిపిన జ్యోతిష శాస్త్ర పరిశోధనల ఆధారంగా శ్రీరాముడు క్రీ.పూ శాలివాహన శకం 5114, జనవరి 10 న జన్మించినాడని పరిశోధన ద్వారా తెలియజేశారు.

ఉత్సవంలో విశేషాలు :- ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కల్యాణ ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారు. బెల్లం, మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనది. ఉత్సవ మూర్తుల ఊరేగింపు. రంగు నీళ్ళు చల్లుకుంటూ ఉల్లాసంగా వసంతోత్సవం సాగుతుంది. ఈ సందర్భంగా హిందువులు ఉపవాస దీక్షను పాటిస్తారు. లేదా పరిమితమైన ఆహారం స్వీకరిస్తారు. దేవాలయాలను అందంగా విద్యుద్దీపపు కాంతులతో అలంకరిస్తారు. రామాయణాన్ని పారాయణం చేస్తారు. శ్రీరామునితో బాటు సీతాదేవిని, లక్ష్మణుని, ఆంజనేయుని కూడా ఆరాధిస్తారు.

భద్రాచలంలో రామదాసుచే కట్టబడిన రామాలయంలో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా చేస్తారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి తన తలమీద సీతారామ కళ్యాణ సందర్భంగా తలంబ్రాలకు వాడే ముత్యాలను తీసుకుని వస్తాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా శ్రీరామ కళ్యాణం ఎంతో ఘనంగా జరుగుతుంది. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల శుభ ఫలితం కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముడు. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు



తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. దేశములో రాముడి గుడి లేని వీధి ఉండదు అంటే అతిశయోక్తి కాదేమో. శ్రీరామ నవమి వస్తుందంటే చాలు ఊరువాడా సందడే సందడి. శ్రీరామ నవమి రోజున వేకువజామునే నిద్ర లేచి శుచిగా స్నానమాచరిస్తారు. దేవుడి మందిరం శుభ్రం చేసుకున్నాక దీపారాధన చేస్తారు. అలానే శ్రీ రామునికి పండ్లు, తులసి ఆకులని, పూలని, ప్రసాదాన్ని సమర్పిస్తారు. ఈ శ్రీరామ నవమి రోజున దేశంలో రామాలయం ఉన్న ప్రాంతాల్లోనే కాదు.. ఊరువాడా కూడా రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపిస్తారు. వడపప్పు, పానకం రాములవారి కళ్యాణానికి ప్రసాదంగా పెట్టి అందరికీ నైవేద్యంగా పంచిపెడతారు. ఈ పానకం, వడపప్పు సేవించండం వలన శరీరంలోని అధిక ఉష్ణోగ్రతలు నియంత్రణలో ఉంటుంది. అంతేకాదు ' చలువ' కూడా చేస్తుంది.

భద్రాచలం స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను దేవస్థానం అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు కూడా పూర్తి ఏర్పాట్లు చేశారు.

స్వామి వారి కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ తమిళ సై, హిమాచల ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా ఎస్పీ వినీత్‌తో ఇతర అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు కూడా స్వామివారి కళ్యాణానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## పేపర్ లీకేజీలో కోట్ల రూపాయల కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

వర్తిస్తాయన్నారు. కానీ.. అవినీతి నిరోధక చట్టంలోని ఒక్క సెక్షన్ కింద కూడా సిట్ అధికారి కేసు పెట్టలేదని పేర్కొన్నారు. తద్వారా.. ముఖ్యమైన వ్యక్తుల్ని కాపాడేందుకు సిట్ అధికారి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ కేసులో నిజానిజాలు వెలుగులోకి రావాలంటే.. సీబీఐ, ఈడీ, ఐటీ శాఖలతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీక్‌పై ఫిర్యాదు చేసేందుకు తాము సీబీఐ, ఈడీ డైరెక్టర్ల అపాయింట్ మెంట్ అడుగుతున్నా ఇవ్వడం లేదని.. వెంటనే అపాయింట్ ఇవ్వాల్సిందిగా మీడియా ద్వారా కోరుతున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసు నుంచి తప్పించుకోవడానికి మంత్రి కేటీఆర్ ఎదురుదాడులకు దిగుతూ.. విచారణ అధికారులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీ విషయాన్ని తామే పసిగట్టామని కేటీఆర్ చెప్పడం అబద్ధమని, డబ్బు పంపకాల్లో వచ్చిన తేడాల కారణంగా నిందితుల ద్వారా ఈ లీకేజీ బయటపడిందని అన్నారు. దీన్ని కప్పిపుచ్చడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో ఏదైనా సంచలన సంఘటనలో ప్రభుత్వ పెద్దల పాత్ర కనిపిస్తే.. వారిని కాపాడేందుకు, కేసుని పక్కదారి పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను రంగంలోకి దింపుతుందని వెల్లడించారు. ఇప్పటివరకూ సిట్ వివిధ కేసుల్లో ఒక్క నివేదికను కూడా ఇవ్వలేదని, నిందితులపైనా చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ కుంభకోణంలో ఉన్న పాత్రధారులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని.. తనకు సంబంధం లేదంటూ కేటీఆర్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. నిబంధనలను ఉల్లంఘించి, అర్హత లేని వాళ్లను టీఎస్పీఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమించారని.. ఆ కమిషన్ చైర్మన్తో పాటు ఏడు మంది సభ్యుల నియామకంతోనే అవకతవకలకు పునాది వేశారని రేవంత్ రెడ్డి చెప్పారు. కస్టడీలోకి తీసుకోకముందే.. ఈ లీకేజీ విషయం కేవలం ఇద్దరు వ్యక్తులకు సంబంధించినదని మంత్రి కేటీఆర్ ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. ఒకవేళ ఈ లీకేజీ వ్యవహారంతో కేటీఆర్కు సంబంధం లేకుంటే.. సిట్ విచారణ జరుగుతున్న సమయంలో, ఇంకా నివేదిక పూర్తి కాకముందే ఆయనకు పూర్తి సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందని నిలదీశారు. కేటీఆర్ వద్ద నిర్దిష్టమైన సమాచారం ఉందని, ఆయనకు కూడా సిట్ అధికారులు నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రైతులను ఆదుకుందాం..

(మొదటిపేజీ తరువాయి)

చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. క్లస్టర్ల వారీగా సర్వే చేయించి పంట నష్టం వివరాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా రెండో విడత గొర్రెల పంపిణీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని చెప్పారు. కలెక్టర్ల నేతృత్వంలోనే గొర్రెల కొనుగోలు చేపట్టాలని స్పష్టం చేశారు. సొంత స్థలం ఉన్న వారికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. గృహలక్ష్మి పథకానికి విధివిధానాలు రూపొందించాలని చెప్పారు. దాంతో పాటు పోడు భూముల పట్టాల పంపిణీ కోసం త్వరలోనే తేదీ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన కేబినెట్ సమావేశంలో రెండో విడత గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి పథకం ప్రారంభించడంతో పాటు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అధికారులకు ఆయా పథకాలపై మరోసారి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి సీతారాముల కల్యాణ నిర్వహణకు రూ.కోటి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించాలని, భక్తులకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై హోరెత్తిన పార్లమెంట్

(మొదటిపేజీ తరువాయి)

నాగేశ్వరరావు నాయకత్వంలో ఎంపీలంతా సీట్లలో నుంచి లేచి నిలబడి మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరపాలని నినాదాలు చేస్తూ డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. అందుకు ప్రభుత్వం మొండికేయడంతో ఎంపీలు మరింత పట్టుదలతో ఆందోళన కొనసాగించడంతో స్పీకర్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. మళ్ళీ మధ్యాహ్నం కూడా అదే పరిస్థితి కొనసాగడంతో సభను తిరిగి బుధవారానికి వాయిదా వేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ బయట బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల, మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల చిత్త శుద్ధి లేదని, ఉంటే ఈరోజు ఖచ్చితంగా పార్లమెంట్లో చర్చకు అవకాశం ఉండేదని పేర్కొన్నారు. కానీ పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యేంత వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. పార్లమెంట్ లోపల, బయట ఈ విషయమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. కేంద్రానికి ఎంతమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, మహిళలు సాధికారతపై గౌరవం ఉన్నా బిల్లుపై ఈ సెషన్లోనే చర్చ జరిపి, ఆమోదించాలని నామ డిమాండ్ చేశారు. బిల్లు పాస్ అయ్యేంత వరకు కేంద్రాన్ని వదిలే ప్రసక్తే లేదని నామ చెప్పారు. మరో వైపు అదానీ అంశంపై జేపీసీ వేయకుండా, ప్రజాస్వామ్యాన్ని ఆపహాస్యం చేస్తూ సభలు వాయిదా వేస్తూ తప్పించుకుంటూ పోతుందన్నారు. ప్రజలు కూడా వాస్తవాలు గ్రహిస్తున్నారని, రానున్న కాలంలో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని నామ పేర్కొన్నారు.

## తెలంగాణలో వైద్య విప్లవం

(మొదటిపేజీ తరువాయి)

సమీక్షా సమావేశంలో.. మంత్రులు సత్యవతి రాథోడ్, అజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, హెల్త్ సెక్రటరీ రిజ్వి, 9 జిల్లాల కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేలు, వైద్యాధికారులు, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి ఇంజినీర్లు పాల్గొన్నారు. జూమ్ ద్వారా నిర్వహించిన ఈ సమీక్షలో మెడికల్ కాలేజీల వారీగా పనుల పురోగతి గురించి మంత్రి హరీశ్ రావు సమీక్ష చేశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జూలై నాటికి తరగతులు ప్రారంభించేందుకు సిద్ధం కావాలన్నారు. అవసరమైన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు భర్తీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో స్థానికంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకుంటూ, మెడికల్ కాలేజీల్లో అకాడమిక్ ఇయర్ ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో గతేడాది ఒకేసారి 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించి రికార్డు కొట్టగా, ఈ ఏడాది జనగాం, వికారాబాద్, ఖమ్మం, కామారెడ్డి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జూలై నుంచి తరగతులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది కాబట్టి, విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన హాస్టల్స్ వసతి విద్యార్థులు, విద్యార్థినులకు వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు.

## నగరం వేగంగా విస్తరిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

మూసీ నదికి వరదలు వచ్చినప్పుడు.. నాటి నిజాం మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిచి మాట్లాడారు. ఈ నగరం బాగుండాలంటే.. భవిష్యత్‌లో వరదల ముప్పు రాకుండా సమన్వయం చేయాలని ఇంజినీరింగ్ ప్రణాళిక ఇవ్వాలని విశ్వేశ్వరయ్యను కోరారు. ఆ క్రమంలో వచ్చిందే హిమాయాత్ సాగర్, ఉస్మాన్ సాగర్. 1920లో గండిపేట్ పూర్తయింది. 94 శాతం నీళ్ల గ్రావిటీ ద్వారా మూసీలో కలుస్తున్నాయని తెలిపారు. జులై నాటికి హైదరాబాద్లో వంద శాతం మురుగు నీరు శుద్ధి చేస్తాం. దేశంలోనే వంద శాతం మురుగునీటి శుద్ధి చేసే నగరంగా హైదరాబాద్ నిలుస్తుందని పేర్కొన్నారు.

### దుర్గం చెరువుకు టూరిస్టుల తాకిడి..

హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని కేటీఆర్ గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో 155 చెరువులు ఉన్నాయి. దుర్గం చెరువు అభివృద్ధి చెందిన తర్వాత టూరిస్టులు అధికంగా వస్తున్నారు. సినిమా షూటింగ్లు కూడా చాలా అయ్యాయి. ఇటీవల హైదరాబాద్ సందర్శించిన ప్రముఖులు విదేశాల్లో ఉన్నామా అని ఆశ్చర్యపోతున్నారు. ఇది మన నగరం.. ఎంత గొప్పగా అభివృద్ధి చేసుకుంటే అంత బాగుంటుంది. మన పిల్లల భవిష్యత్ కోసం పెట్టుబడిగా భావించాలి. చాలా చెరువుల్లో ప్రైవేటు పట్టాలు ఉన్నాయి. చెరువుల్లో ఉన్న ప్రైవేటు భూముల యజమానులకు మరో చోట భూమి ఇస్తున్నాం. టీడీఆర్ కింద 200శాతం విలువ కల్పిస్తున్నాం. 2000 సంవత్సరం నుంచి 5 దశల్లో చెరువుల శాటిలైట్ మ్యాప్స్ తీశాం. చెరువుల అభివృద్ధిలో రియల్టర్లను భాగస్వాములను చేస్తున్నాం. పక్కా ప్లాన్ రూపొందించి అమలు చేయాలని కేటీఆర్ సూచించారు.

### ఆఫీస్ స్పేస్ ఆక్యుపేషన్‌లో హైదరాబాద్ నెంబర్ వన్..

ఆఫీస్ స్పేస్ ఆక్యుపేషన్లో దేశంలోనే హైదరాబాద్ నెంబర్ వన్గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎంతో కృషి చేస్తే తప్ప ఇంత అభివృద్ధి జరగదు. ప్రపంచానికే వ్యాక్సిన్ క్యాపిటల్గా హైదరాబాద్ మారింది. ఫార్మా సిటీ ప్రారంభమైతే ప్రపంచ ఫార్మా నగరంగా మారుతుంది. శాంతిభద్రతలు, పరిపాలన బాగుండటం వల్లే భారీగా పెట్టుబడులు వచ్చాయి. 2030 కల్లా 250 బిలియన్ డాలర్ల స్థాయికి హైదరాబాద్ ఫార్మా ఇండస్ట్రీ. హైదరాబాద్లో వరల్డ్ క్లాస్ ఫిల్మ్ సిటీని రాచకొండలో నిర్మిస్తాం. ఒలింపిక్స్ స్థాయి స్పోర్ట్స్ సిటీ కూడా నిర్మిస్తాం. హైదరాబాద్లో మరిన్ని ఐకానిక్ భవనాలు రావాలన్నారు కేటీఆర్.

### మూడేండ్లలో శంషాబాద్ మెట్రో లైన్ పూర్తి చేస్తాం..

రెండు, మూడేండ్లలో శంషాబాద్ మెట్రో లైన్ పూర్తి చేస్తాం అని కేటీఆర్ ప్రకటించారు. లక్డీకాపూల్ - బీహెచ్ఈఎల్, నాగోల్ - ఎల్బీనగర్ రూట్లలో మెట్రోకు కేంద్రం సాయం కోరాం. ఆ రెండు రూట్లలో ఫీజిబులిటీ లేదని కేంద్రం లేఖ రాయడం దుర్మార్గం. మనం కట్టే పన్నుల్లో కూడా మనకు కేంద్రం మొండి చేయి చూపిస్తోంది. యూపీ లాంటి రాష్ట్రాలకు మెట్రోలు ఇస్తున్నారు. ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. హైదరాబాద్లో మెట్రో లైన్ 250 కిలోమీటర్లకు విస్తరిస్తాం. ఇప్పటి వరకు చూసిన అభివృద్ధి గోరంత.. చేయాల్సింది చాలా ఉంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో వేసవి తాపం..

హైదరాబాద్, మార్చి 28 (మనం న్యూస్): తెలంగాణ రాధాజని హైదరాబాద్‌లో వేసవి తాపం మొదలైంది. నిన్న మొన్నటి వరకు వర్షాలతో వాతావరణ చల్లగా ఉంది. అయితే, రాబోయే రోజుల్లో ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వారం నగరంలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉన్నందున భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హైదరాబాద్ ఎల్లో అలర్ట్ జారీ చేసే అవకాశం ఉంది. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్కు చేరుకునే అవకాశం ఉంది. ఆదిలాబాద్, జగిత్యాల, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఎండలు మండిపోనున్నాయి. ఇటీవల, హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో వేసవి వేడి నుంచి నగర వాసులకు ఉపశమనం కలిగించింది. ఇప్పుడు హైదరాబాద్లో ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉన్నందున మార్చి 31 వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ (టిఎస్డిపిఎస్) కూడా రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుండి 40 డిగ్రీల సెల్సియస్లో నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. హైదరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 డిగ్రీల సెల్సియస్ నుంచి 37 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉంది. కనిష్ట ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ నుండి 24 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండే అవకాశం ఉంది. వాతావరణ శాఖ సూచనల దృష్ట్యా, నగర వాసులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, తదనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

రంజాన్ సందర్భంగా వేసవి తాపం పెరుగుతున్నందున, సెహ్రీ సమయంలో తగినంత నీరు త్రాగటం చాలా అవసరం. దాదాపు 2 లీటర్ల నీరు ఒక వ్యక్తి ఉపవాస సమయంలో ఒక రోజంతా హైడ్రేట్గా ఉండటానికి సహాయపడుతుంది. సెహ్రీ భోజనం చివరిలో పెరుగు తినడం శాస్త్రీయంగా సరైనది. ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది కడుపుని శాంతపరచడానికి ఆమ్లతను నిరోధించడానికి సహాయపడుతుంది. చివరికి డీహైడ్రేషన్ రాకుండా చేస్తుంది.

హైడ్రేటెడ్‌గా ఉండటానికి, భోజనంలో మసాలా, ఉప్పు, చక్కెరను తక్కువగా ఉంచండి. దోసకాయ, టొమాటో సలాడ్ వంటి నీరు అధికంగా ఉండే ఆహారాలు, పుచ్చకాయ, నారింజ, కివీ వంటి జ్యుసి పండ్లను సెహ్రీ మీల్లో తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ముచ్చటగా మూడోసారి అధికారంలోకొస్తాం..

మునుగోడు, మార్చి 28 (మనం న్యూస్) : రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి గెలిచి అధికారంలోకి వస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని ఓ వెంచర్ లో మంగళవారం మునుగోడు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరం కలిసి ఒక్క కాడ మమేకమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి తిరిగి ప్రజలకు తెలియ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశామన్నారు. గత 75 ఎండ్ల క్రితం రాష్ట్రం లోని ప్రజలు ఎలా బ్రతికారో ఒక్కసారి గుర్తుకు చేసుకోవాలన్నారు. రైతులకు సరిపడ సరైన ఎరువులు లేక ఉన్న కొద్ది ఎరువులను పోలీస్ స్టేషన్లో పెట్టి అమ్మిన పరిస్థితి, కరెంటు లేక పండించే పంటలు దిగుబడి రాక ఆకలితో అలమటించిన రోజులు, తాగడానికి బిందెడు మంచినీళ్ల లేక ప్రజలు పడ్డ అవస్థలు వర్ణాతీతం, సమస్యల పరిష్కారం కై ఎమ్మెల్యేలను కనీసం ఊళ్ళలోకి కూడా తిరగనియ్యాని రోజులు. అలాంటి ఎన్నో సమస్యలను అధిగమించి నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించింది మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్. సొంత బిడ్డలెక్క రాష్ట్రాన్ని కాపాడుకుంటూ వస్తున్న గొప్ప వ్యక్తి అని ఆయనను కొనియాడారు. మొన్న కెసిఆర్ మహారాష్ట్ర కి వెళ్తే తెలంగాణ కంటే ఎక్కువ మంది ఆహ్వానం పలికారన్నారు. గుజరాత్‌లోని ప్రజలు తెలంగాణలోని సంక్షేమ పథకాలను కోరుకుంటున్నారని అమిత్యాన్ని మోడీని అక్కడి ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. అందుకే తట్టుకోలేక మోడీ ప్రభుత్వం తెలంగాణలో కరెంటు మీటర్లు పెట్టాలని చూస్తుందన్నారు. కెసిఆర్ కంఠంలో ప్రాణం ఉండగా తెలంగాణలో కరెంటు మీటర్లను పెట్టనివ్వడని కెసిఆర్ ప్రభుత్వం పై బిజెపి కుట్రలకు పాల్పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 30 వేల కోట్ల రూపాయలు మోడీ ఆపిందని విమర్శించారు. 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను 1200 రూపాయలు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిది. ఇట్లాంటి ప్రభుత్వాన్ని తెలంగాణలో రానీస్తే 75 ఏండ్ల క్రితం ఎలా బ్రతికామో మళ్లీ అదే అందకారం లోకి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. జాతీయస్థాయిలో 20 ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటిస్తే అందులో 19 పంచాయతీలు తెలంగాణ రాష్ట్రానికే చెందిన కావడం గర్వకారణం అన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రేపు రాములవారి కళ్యాణం



వీణవంక,మార్చి 28 (మనం న్యూస్): మండలంలోని మామిడా లపల్లి గ్రామంలో కొలువైన శ్రీ పద్మావతి-శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రేపు(గురువారం) శ్రీరామనవమి నిపురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించబడునని, తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులు, నరసింహాచార్యులు, ఘన్మక్ల శ్రీనివాస స్వామిలు తెలిపారు. అలాగే ఆలయంలో నిత్యం దూపదీప నైవేద్యం, ఆలయ నిర్వహణ కొరకు చిట్టిరెడ్డి మహేందర్‌రెడ్డి పద్మ దంపతులు ఐదువేల పదహార్లు రూపాయలు విరా ళంగా అందజేశారు. రాములవారి కళ్యాణంరోజుననిర్వహించే అన్నదాన కార్యక్రమానికి రామోజు చంద్రమౌళి సత్యవతి దంపతులు దాతలు వ్యవ హరిస్తున్నారని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కరు ణాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీవైస్ చైర్మన్ గాదె రమణారెడ్డితో పాటుపలువురు భక్తులుపాల్గొన్నారు.

## శ్రీ మహాశక్తి ఆలయంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు



కరీంనగర్,మార్చి 28 (మనం న్యూస్): పట్టణంలోని శ్రీ మహాశక్తి దేవాలయంలో ఈనెల 30న శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కల్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా రోజున దేవాలయంలో ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. కళ్యాణం అనతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాదము చేపడుతున్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా కేబి శర్మ చే సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. సమస్త భక్తజనులు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, ఆ దేవదేవుని కళ్యాణాన్ని తిలకించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తహసీల్దార్, పోలీస్ స్టేషన్ నూతన భవనాల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) : భవన నిర్మాణాల్లో వేగం పెంచి, ఏప్రిల్ నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్, పోలీస్ స్టేషన్ నూతన భవనాల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయ భవనంలో తహసీల్దార్ గది, సిబ్బంది గది, రికార్డు రూమ్ లను పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది టాయిలెట్స్ తో పాటు, పబ్లిక్ టాయిలెట్స్ ల నిర్మాణం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ భవనంలో వాష్ రూం, వెయిటింగ్ షెడ్లు, రిషిప్షన్, ఫెలిసిటేషన్ సెంటర్, పార్క్ కు ప్రణాళిక చేయాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ముందు ఖాళీ స్థలంలో మంచి మొక్కలు నాటుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా రఘునాథపాలెం మండల తహసీల్దార్ నర్సింహారావు, ఎంపిడిఓ రామకృష్ణ, పీఆర్ ఎఇ ఆదిత్య రాజు, అధికారులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కొండబాల



మధిర, మార్చి 28 (మనం న్యూస్): తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి జమలాపురం వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారికి ప్రభుత్వం తరపున అందించే పట్టు వస్త్రాలను ఆలయ అధికారులకు అందించినారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ స్థానిక సర్పంచ్ ముల్పూరి స్వప్న , స్థానిక ఎంపీటీసీ ముల్పూరి శైలజ , ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాస రావు , టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు , చింతకాని మండలం రైతు సమన్వయ సమితి కన్వీనర్ రమేష్ స్వప్పవరపు శ్రీనివాసరావు, స్వర్ణ నాగేశ్వరరావు , బీసీ నాయకులు కత్తి రవి , సత్యనారాయణ రెడ్డి , లక్కిరెడ్డి కృష్ణారెడ్డి , తదితర ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించినారు.

# ఆరోగ్య మహిళ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) : మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులు చేయడమే ఆరోగ్య మహిళ కేంద్రాల లక్ష్యమని అన్నారు. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహదపడతాయని ఆయన తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 6 ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని కలెక్టర్ అన్నారు. ఇట్టి కేంద్రాలు ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం, వైరా, బోనకల్, కామేపల్లి, కల్లూరు మండలం చెన్నూరు లలో ఏర్పాటుచేసామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణ పట్ల విస్తృత ప్రచారం నిర్వహించి, మహిళలందరికీ వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చిన మహిళలతో కలెక్టర్ ఇంట్రాక్ట్ అవుతూ, మహిళలకు ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రాథమిక డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్ లు, పి.ఐ.డి., పిసిఓఎస్., కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు అంశాలు ఆరోగ్య కేంద్రంలో పరీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళల్లో ఉన్న పోషకాహార లోపం నివారణ కోసం క్లినిక్ లో అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన అన్నారు. క్లినిక్ కు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్ లో పకడ్బందీగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. అవసరమైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశా కార్యకర్తల ద్వారా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, వైద్యాధికారి డా. సంధ్యారాణి, రఘునాథపాలెం ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ నర్సింహారావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న జనాభాకనుగుణంగా అభివృద్ధి చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ శశాంక**



మహబూబాబాద్, తొర్రూరు, మార్చి 28 (మనం ప్రతినిధి): మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా అభివృద్ధి చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.మంగళవారం తొర్రూరు మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ సమావేశం మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...11 కోట్ల 11 లక్షల నుండి మున్సిపల్ వార్షిక బడ్జెట్ 37 కోట్లకు చేరుకోవటం గర్వకారణంగా ఉందన్నారు పెరుగుతున్న జనాభా కనుగుణంగా అభివృద్ధి కూడా అదే రీతిలో చేపట్టాలన్నారు. వసతులు కల్పిస్తూ సేవలు మరింత పెంచుతూ పనుల వసూళ్లు చేపట్టాలన్నారు.తొర్రూరులో పట్టణం గుండా వెళ్లే జాతీయ రహదారి మాత్రమే విస్తరణకు నోచుకుందని మున్సిపల్ పరిధిలో ప్రత్యామ్నాయ రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ వరంగల్ కు సూర్యాపేటకు మధ్యలో ఉండటం త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు ఏర్పడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ప్రణాళికలు చేపట్టాలన్నారు.ప్రస్తుతం ఏడు కోట్ల ఖర్చుతో ఉన్న మున్సిపాలిటీ 15 నుంచి 16 కోట్ల వరకు ఖర్చు చేయగలిగితేనే భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. త్రాగునీరు ప్రధాన సమస్యగా ఉంటుందని గతంలో వేసిన పైపులైను మార్చవలసి ఉంటుందని అమృత టు లో నిధులు ఉన్నందున ట్యాంకు సామర్థ్యం పెంచుకుంటూ పైపులైన్లు నిర్మించుకోవాలన్నారు.పట్టణంలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభించడం జరిగిందని 50 షాపులకు పైగా ఉన్న మార్కెట్ కేవలం 10 షాపులకే పరిమితం కారదని వీలైనంతవరకు మార్కెట్ను ఎక్కువగా వినియోగించుకుని అధిక ఆదాయంకు కృషి చేయాలన్నారు. వైకుంఠధామాలన్నీ పూర్తి చేయడం జరిగిందని ధోబి ఘాటులు మంజూరు చేసుకున్నామని తెలియజేస్తూ మేకలు గొర్రెలు వంటి మాంసం విక్రయాల కొరకు వదశాలను పట్టణానికి దూరంగా షడ్స్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. వెలికట్ట గ్రామం తొర్రూరు మున్సిపాలిటీలో ఒక భాగంగాఉందని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలన్నారు.ఈ బడ్జెట్ సమావేశములో శిక్షణకలెక్టర్‌పింకేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్‌కుమార్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి రంజిత్ కుమార్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరిలో ముందు.. అభివృద్ధిలో ముందు...

**- నా బలం బలగం ప్రజలే**

**- నిరుపేదనైన నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది కేసీఆర్, కేటీఆర్, ప్రజలే**

**- నియోజకవర్గ ప్రజలకు ఋణపడి ఉంటా**

**- 13 వ డివిజన్‌లో 2 కోట్ల 96 లక్షల అభివద్ధి పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**















వరంగల్, మార్చి 28, మనం ప్రతినిధి : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 13 వ డివిజన్‌లో 2 కోట్ల 96 లక్షల రూపాయల అభివద్ధి పనులకు డివిజన్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ జెడ్పి చెర్మన్ సమ్మారావు,కార్పొరేటర్ సురేష్ జోషి కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో ఈ నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివద్ధి చేస్తున్నామని ఎటు చూసినా బ్రహ్మాండమైన రోడ్లు, విద్య వైద్యంతో పాటు అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నామన్నారు 1100 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని సోమవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగిందని ఇప్పటికి 10 అంతస్తులు పూర్తి అయ్యి డిసెంబర్ లోపు హాస్పిటల్ ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నిరుపేదలైన పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయంతో నియోజకవర్గంలో 7 గురుకులాలు,2 డిగ్రీ కలశాలలు తీసుకొచ్చి పేద బిడ్డల ఉన్నత విద్యకు తోడ్పాటునందిస్తున్నామన్నారు నియోజక వర్గంలోని ప్రధాన రహదారులను నాటి పాలకులు మరిచారని నేడు తాను ఎమ్మెల్యే అయ్యాక అన్నీ రోడ్లను గొప్పగా మార్చమన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 65 ఏండ్లు ఇతర పాలకులు పరిపాలించారని కేవలం 8 ఏండ్లు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధిలో ముందుంచారన్నారు ప్రతి డివిజన్ లో ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం నిధులను కేటాయించిందని అభివద్ధి చేసి అద్భుతంగా మారుస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ని అజంజాహి మిల్స్ గ్రౌండ్ లో సభ ఏర్పాటు చేసి అందులో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరామని కొన్ని సమస్యల వల్ల ఆలస్యమైనా అజంజాహి మిల్స్‌లో కలెక్టరేట్ సాధించామని అతి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. 75 కోట్లతో బస్ స్టేషన్, జిల్లా కేంద్రం, 5 కోట్లతో కార్మిక మహిళ భవనం, ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, మాంసహరనికి ప్రత్యేక మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నామని తాను ఎమ్మెల్యే అవ్వకముందు పరిస్థితి తాను ఎమ్మెల్యే అయ్యాక జరిగిన అభివద్ధిని ప్రజలే బేరీజు వేసుకోవాలని కోరారు. కరోనా ఆపత్కర పరిస్థితిల్లో 25 వేల మందికి రేషన్ అందించామని ఇప్పుడు కనిపించే కొందరు నాయకులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు ఎక్కడ పోయారని ఎమ్మెల్యే ప్రశ్నించారు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త బట్టలు వేసుకొని ప్రజలకు దర్శనమిస్తున్నారని ఎన్నికలవ్వగానే మళ్ళీ వారు కనిపించరని ఎమ్మెల్యే అన్నారు. కరోనా సమయంలో ఒక నాయకుడు కోళ్ల ఫారాల్లో పడుకుంటే మరొకరు ఫామ్ హౌస్ లో పడుకొని విలాసవంతగా గడిపి ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసారన్నారు అలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. 13 వ డివిజన్‌లో 2 కోట్ల 96 లక్షల నిధులతో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసామని కార్పొరేటర్ సురేష్ జోషి సారథ్యంలో డివిజన్ గొప్పగా అభివద్ధి చేసుకుందామని జోషి ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజల అవసరాలు తీర్చడంలో ముందుంటాడని ఎమ్మెల్యే అన్నారు.

**మాజీ జెడ్పి చేర్మెన్ సమ్మారావు మాట్లాడుతూ..........**

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అభివద్ధికి నిధులు తేవడంలో ఘనుడని ఎమ్మెల్యే నరేందర్ కేటీఆర్‌తో చర్చించి కలెక్టరేట్ సముదాయ ఏర్పాటుకు కషి చేసిన తీరును స్వయంగా తాను చూశానని సమ్మారావు తెలిపారు. ప్రజల మనిషి నరేందర్‌నుకాపాడుకోవాలనిమళ్ళీఅద్భుతమైన మెజారిటీతో గెలిపించాల్సింగా కోరారు. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎంఎస్పీ చట్టాన్ని ఎప్పుడు తీసుకొస్తారు?

**- అసలు చట్టం తెచ్చే ఉద్దేశం ఉందా? లేదా?**

**- ఆందోళన సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఎందుకు ఉప సంహరించుకోలేదు?**

**- ఎంఎస్పి పై కేంద్రమంత్రి ఇచ్చిన సమాధానంపై ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి,మండిపాటు**

ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) : వ్యవసాయ పంటలకు మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించేందుకు ఉద్దేశించిన చట్టాన్ని తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అసలు చట్టాన్ని ఎప్పుడు తీసుకొస్తారు? తీసుకువచ్చే ఉద్దేశం ఏమైనా కేంద్రానికి ఉందా? లేదా అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరావు కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. డిసెంబర్, 2021లో రైతులు రోడ్ల మీదకు వచ్చి చేసిన ఆందోళన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ఎంఎస్పీ చట్టానికి హామి ఇచ్చిందని, కానీ ఇంత వరకు చట్టాన్ని మాత్రం తీసుకురాలేదన్నారు. ఈ విషయమై తానడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ మంగళవారం ఇచ్చిన సమాధానం పట్ల నామ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని ఎప్పుడు తీసుకువస్తారని అడిగితే సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే పద్ధతిలో సమాధానం ఇవ్వడం పట్ల నామ తీవ్రంగా ఆపేక్షించారు. వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, డిపార్టుమెంట్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, వ్యవసాయ పంటలకు మద్దతు ధర నిర్ణయించడం జరుగుతుందని చెప్పారే కానీ ఎప్పుడు చట్టాన్ని తీసుకువస్తారో మాత్రం వెల్లడించలేదని నామ తెలిపారు. పైగా రైతుల ఆందోళన సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఉనంహరించుకోవాలని కోరినప్పటికీ ఆ విషయాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చూసుకుంటాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. అయితే ఆనాడు రైతులపై పెట్టిన పోలీస్ కేసుల సంగతి గురించి మాత్రం కేంద్ర మంత్రి చెప్పడం లేదన్నారు. రైతుల ఆదాయ భద్రతను నిర్ధారించడానికి ఎంఎస్పి చుట్టూ చట్టపరమైన ఫ్రేమ్ వర్క్ ను బలోపేతం చేసే విషయంలో కూడా కేంద్ర మంత్రి తప్పించుకునే ధోరణితో సమాధానం చెప్పారని నామ చెప్పారు. ఎంఎస్పీ కింద మరిన్ని ఉత్పత్తులను పెంచాలని యోచిస్తున్నారా? అన్న ప్రశ్నకూ సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. రైతులపై కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానం తేటతెల్లం చేస్తుందని నామ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన వ్యవసాయ పంటలకు కనీన మద్దతు ధర చట్టాన్ని తీసుకొచ్చి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నామ డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతుల ఆందోళన సందర్భంగా డిసెంబర్ 2021లో రైతులపై నమోదు చేసిన అన్ని రకాల పోలీసు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఎంఎస్పీ లక్ష్యాలను సాధించడానికి ఎఫ్ సీఐ, స్టేట్ ఏజెన్సీల ద్వారా గోధుమలకు మద్దతు ధర అందిస్తున్నట్లు కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఎంఎస్పీ ద్వారా దేశం వ్యాప్తంగా వరి,గోదుమలు రైతులు లబ్ధిపొందుతున్నారని అన్నారు. వరి విషయంలో 10098412 మంది రైతులు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. అలాగే గోధుములకు సంబంధించి 1,78,3,192 మంది రైతులు లబ్ధిపొందుతున్నారని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. అయితే తెలంగాణ విషయానికి వస్తే ఇక్కడ కూడా తీవ్ర వివక్షతే చూపించారు. గోధుములకు సంబంధించి ఏ ఒక్క రైతుకు లబ్ది చేకూరకపోవడం గమనార్హం. వరికి సంబంధించి కేవలం 989090 మంది రైతులు ప్రయోజనం పొందినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## పేపర్ లీక్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు**

**నెక్కొండలో సిపిఐ ప్రజాపోరు యాత్ర**



నెక్కొండ, మార్చి 28, మనం న్యూస్ : ఇటీవల టీఎస్ పిఎస్సీలో జరిగిన పేపర్ లీకేజీ ఘటనలో ప్రభుత్వం సీట్ తో కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు యాత్ర మంగళవారం నెక్కొండ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైల్వే, ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతూ ధరలను నియంత్రించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలకు పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు దేశవ్యాప్తంగా బిజెపి వైఫల్యాలను తెలియజేస్తూ పార్టీ విస్తత ప్రచారం చేస్తుందని చెప్పారు. వరంగల్ జిల్లాలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ చేస్తున్న బడ వ్యక్తుల గుప్పెట్లో ఉందని అట్టి భూమిని ప్రభుత్వ రక్షించాలన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే వారిపై అక్రమంగా కేసులు పెడుతున్నారని తెలిపారు. చెన్నారావుపేట మండల పరిధిలో 12 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేశామని ఆ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేదలకు ఆ భూమిని ఇవ్వాలని తీర్మానం చేసినట్లు చెప్పారు. భూ పోరాటం చేస్తున్న వారిపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, మహబూబాబాద్ జిల్లా సిపిఐ కార్యదర్శి విజయసారథి, వరంగల్ కార్యదర్శి మేకల రవి, హనుమకొండ కార్యదర్శి బిక్షపతి, రాజ్ కుమార్, మల్లికార్జునరావు, నెక్కొండ మండల సిపిఐ కార్యదర్శి కందిక చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా గ్రంథాలయం ఆదర్శంగా నిలుస్తోంది

**- ఏప్రిల్ 14 నాటికి లైబ్రరీ నిర్మాణ పనులు పూర్తికావాలి**

**- వారధి మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**- కరీంనగర్ కలెక్టర్ కర్ణన్**

కరీంనగర్ బ్యూరో, మార్చి 28 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా గ్రంధాలయాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర జిల్లాలు ఆ దిశగా కార్యక్రమాల రూపకల్పనకు శ్రీకారం చుడుతున్నాయని కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయ సంస్థ లైబ్రరీని పరిశీలించిన కలెక్టర్, వివిధ పోటీ పరీక్షల కొరకు స్థానిక, ఇతర జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో చేపడుతున్న షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు అందుబాటులో ఉన్నాయని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి రానున్న ఎప్రిల్ 14వ తేదీన ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని ఆదేశించారు. కాంపిటేటివ్ పరీక్షలకు సిద్దమయ్యే వారితో పాటు, ప్రైవేటు సెక్టార్ లలో ఉద్యోగాల కొరకు సిద్దమయ్యే వారి కొరకు స్థానికంగా రూపొందించి, కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన వారధి మొబైల్ యాప్‌ను అందరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వం విడుదల చేసే వివిధ ప్రవేశ పరీక్షల కొరకు ఉపయోగపడే మెటిరియల్ మొత్తం ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఎటువంటి బెరుకు లేకుండ పరీక్షలకు హాజరయ్యేలా అన్ లైన్ ద్వారా పరీక్షలను నిర్వహించి వాటి ఫలితాన్ని కూడా వెనువెంటనే అందించేలా యాప్ ను రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు. ప్రైవేటు ఉద్యోగాల కోసం సిద్దమయ్యే వారికి కూడా ఈ యాప్ చాల ఉపయోగపడుతుందని, ఈ యాప్ ను పూర్తి ఉచితంగా వినియోగించుకోవచ్చని సూచించారు. స్మార్ట్ సిటి లో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా లైబ్రరిలో వెంటనే వైఫై సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్న పేర్కొన్నారు. పరీక్షలకు సిద్దమయ్యే వారందరు ఒకే విధమైన పరీక్ష మాత్రమే లక్ష్యంగా కాకుండా ప్రతి పరీక్షకు సిద్దం కావాలని సూచించారు. లైబ్రరీకి వచ్చే వారి కొరకు మంచినీరు, భోజన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు, రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీరు, ఏసి, కూలర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టిఎస్పిపిఎస్సి కల్పించిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, టిఎస్పిఎస్సి పరీక్షలను అద్భుత అవకాశంగా స్వీకరించి పరీక్షలకు సిద్దం కావాలని తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో సకల సౌకర్యాలను కల్పించి అద్భుతంగా తీర్చిదిద్దినట్లు, విద్యార్థుల కొరకు ఉచిత భోజన సౌకర్యాన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. జిల్లాయంత్రాంగం అందిస్తున్న సహకారంతో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు అదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రటరి సరిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి చీకటి రోజు



గార్ల, మార్చి 28 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, ఎంపి రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్ ముల్కనూరు ఎంపిటీసి మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్ లాల్ లు అభివర్ణించారు. మంగళవారంనాడు కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వ రద్దుని నిరసిస్తూ స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయము ముందు నాయకులు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. తొలుత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావూరి వెంకటరామయ్య నాయకులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ ముల్కనూరు ఎంపిటీసి మలోత్ వెంకట్ లాల్ జాతీయ స్త్రీ శక్తి అవార్డ్ గ్రహీత షంషాద్ బేగంలు మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో మతాల మధ్య కులలా మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం పాలనలో దేశ సంపందను ప్రైవేట్ వ్యక్తులకు సంస్థలకు అమ్మిన బిజెపి ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం వారి నియంత పాలనకు నిదర్శనమని భవిష్యత్ లో బిజెపి నాయకులు చేసిన తప్పులకు ప్రజలే బుద్ధి చెప్తారని బిజెపి నాయకులు తీహార్ జైలుకు వెళ్ళటం ఖాయమని అన్నారు.130 సంవత్సరముల చరిత్ర కలిగిన దేశ స్వాతంత్ర్యం పోరాటంలో పాల్గొని ఎంతో మంది వీరులను కోల్పోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాంటి పార్టీ ఎంపి అయిన రాహుల్ గాంధీనీ అనర్హులుగా ప్రకటించి రాక్షస ఆనందం పొందుతున్న మోడీ సర్కారు మూల్యం చెల్లించుకొనే రోజు దగ్గరిలోనే ఉందని అన్నారు.గత పద్నాలుగు మంది ప్రధాన మంత్రులు 54 లక్షల కోట్లు అప్పు చేస్తే మోడీ ఒక్కడే 100 లక్షల కోట్ల అప్పులు చేసి అసమర్థ ప్రధానిగా చరిత్రలో మిగిలిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బిజెపిలా పరిపాలన చేస్తే ఈ రోజు బిజెపి అధికారంలో ఉండేవారే కాదని మోది ప్రభుత్వం నియంతగా వ్యవహరిస్తూ ప్రజా స్వామ్యంకి తూట్లు పొడుస్తున్నారని అన్నారు.బిజెపి చేసిన పనిని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఖండిస్తున్నారని అన్నారు. భారత దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం మీద కక్ష సాధిస్తున్నరని ఇది బిజెపి వినాశనానికి నాందని అన్నారు.బిజెపి పాలనలో పేద వాడు ఇంకా పెదవానిగా ఉన్నాడని కాని ధనవంతుడు మాత్రం అపర కుబేరులుగా మరినారని అన్నారు.బిజెపి ప్రభుత్వం చేసే పనిని దేశములోని మేధావులు, ప్రజాస్వామిక వాదులు,విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ద్వేషిస్తున్నారని అన్నారు. మోడీ ఇప్పటికైన ఆత్మ పరిశీలన చేసుకొని ప్రజా స్వామ్య బద్ధంగా పరిపాలన చేయాలని లేనియడల ప్రజలు తిరగ పడే రోజు వస్తుందని వారు హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.ఈ దీక్షకు మద్దతుగా ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జీ రవి , భద్రం, దారవత్ కృష్ణ, ఆనంద్, తిరుమల, గోపాల్‌లు సంఘీభావం ప్రకటించారు. అనంతరం దీక్షలో పాల్గొన్న నాయకులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకటరామయ్య డాక్టర్ జీ రవిలు నిమ్మరసం ఇచి దీక్షను విరమింపజేశారు. ఈ నిరసన కార్యక్రమం లో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ సుజాత రామారావు, జవహర్ లాల్ నెహ్రూ, ధీకొండ రాము, మాజి ఎంపీటీసీ జగన్నాథం, జనార్దన్ దొర, జెన్నయ్య, బీమా నాయక్, ఎద్దు రవి, భూక్యా హరి, పళ్ళ నర్సయ్య, హాకీమ్ సాబ్, పోలం పల్లి బిక్షపతి, ఎర్ర గడ్డ శ్రీనివాస్, గొసూ కోటేసు, ఆస్మత్, మహిళ నాయకులు మెరుగు వినోద, కమల, యూత్ కాంగ్రెస్ నాయకులు గౌస్ నాగేష్, సాయి కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కును అందించిన ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



పెద్దవంగర, మార్చి 28 (మనం న్యూస్): రాష్ట్రంలో ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లక్ష 116 రూపాయలు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, మంగళవారం రోజున మండలంలోని బావోజీ తండాలో స్థానిక సర్పంచ్ భానోత్ జమునతో కలిసి బానోత్ చంద్రకళకు ఒక లక్ష 116 రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కును అందించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు మేనమామ కేసీఆర్ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ లష్కర్, ఎంపీఓ సత్యనారాయణ, జూనియర్ పంచాయతీ కార్యదర్శి పరమేష్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## 13న దైవ సేవకుల సదస్సు

**● సిడబ్ల్యూసి పాస్టర్స్ కాన్ఫరెన్స్**




ఎన్జీఓస్ కాలనీ, మార్చి 28, మనం న్యూస్ : దైవజనులు డా జాన్‌వెస్లీ కి దేవుడనుగ్రహించిన దర్శనమును బట్టి 2023 ఏప్రియల్ 13, గురువారం ఉదయం 10 గంటలకు రాజమండ్రి క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌లో దైవసేవకుల సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. నేటి దినములలో బలమైన సంఘ ఉజ్జీవంగా కొనసాగుచున్న క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌తో కలిసి పనిచేయాలనుకొనే వారికి ఇదే మా ప్రేమ పూర్వక ఆహ్వానం రండి ! మనమంతా కలిసి ప్రార్థించి దేవుని సేవలో ముందుకు కొనసాగుదాం, యేసుక్రీస్తు సత్యసువార్త అనేక ప్రాంతాల్లో వ్యాప్తి చెందునట్లుగా ప్రార్థిద్దాం సమస్త మహిమ ఘనత ప్రభువైన యేసుక్రీస్తునకే చెల్లునని నిర్వాహకులు తెలిపారు.

## హసన్‌పర్తి తహసీల్దార్‌ను కలిసిన హసన్ పర్తి మీడియా పాయింట్ నూతన కమిటీ

హసన్‌పర్తి, మార్చి 28, మనం న్యూస్ : ఇటీవల నూతనంగా ఎన్నికైన హసన్ పర్తి మీడియా పాయింట్ కార్యవర్గం మంగళవారం హసన్ పర్తి తాసిల్దార్ బండి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బండి నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో అధ్యక్షులు సందెల కిషోర్, ప్రధాన కార్యదర్శి నదునూరి బాబు, కోశాధికారి గొల్లె రవీందర్, మాజీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళను చంపిన నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**● వివరాలు తెలిపిన ఏసిపి దేవేందర్ రెడ్డి**



జనగామ, ఫిబ్రవరి 28, మనం ప్రతినిధి: మహిళతో సహజీవనం చేస్తూ ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవ పడి మహిళను రోకలి బండతో కొట్టి చంపిన నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎసిపి దేవేందర్ రెడ్డి తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సిఐ ఎల్లబోయిన శ్రీనివాస్ మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి దేవేందర్ రెడ్డి ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మోహన్ రావు పార్సిగుట్ట సికింద్రాబాద్ లో కాంట్రాక్టు లేబర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో విజయ అనే మహిళతో పరిచయం ఏర్పడింది పరిచయం కాస్త సహ జీవనంగా మారింది. జనగామ జిల్లా నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామానికి చెందిన మాలోతు విజయ మాలోతు తిరుపతి వివాహం చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా జీవనం సాగించారు. తిరుపతి విజయల మధ్య చిన్న చిన్న గొడవలు ప్రారంభమై చిలికి చిలికి గాలి వానగా తయారై ఎవరి దారి వారు చూసుకున్నారు.

మాలోతు విజయ తమ ముగ్గరు కుమారులతో జనగామలోని గిర్నిగడ్డ ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేసుకుని హైదరాబాద్ ఫంక్షన్ హాల్లో కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మాలోతు మోహన్‌రావుకు పరిచయం ఏర్పడి వారిద్దరి పరిచయం సహజీవనంగా మారింది. వీరిద్దరి మధ్య లావాదేవీల విషయంలో గొడవపడి మాలోతు విజయం ఈనెల 25 రాత్రి జనగామ జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ ప్రాంతంలో ఇంట్లో నివసిస్తున్న క్రమంలో ఇంట్లోకి చొరబడి రోకలిబండతో కొట్టి చంపి పరారయ్యాడు. పోలీసులు నిందితుని కోసం గాలిస్తున్న సమయంలో మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో పోలీసుల కంటపడంతో అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సమావేశంలో జనగావు ఎస్ఐ సజన్ కుమార్ పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

- రోడ్ ప్రక్కఆగి ఉన్న మినీ గూడ్స్ వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు
- అక్కడికక్కడే వ్యక్తి మతి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలింపు కేసు నమోదు చేసిన పోలీసులు




రాయపర్తి, మార్చి 28, మనం న్యూస్ : మండలంలోని మైలారం గ్రామ శివారు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పై మంగళవారం తెల్లవారుజామున ఆగి ఉన్న మినీ గూడ్స్ వాహనాన్ని అతివేగంగా ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనగా వ్యక్తి అక్కడికక్కడే వ్యక్తీ మతి చెందగ పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారము తెల్లవారుజామున చోటుచేసుకుంది. మతుని భార్య ధారావత్ బుజ్జి కథనం ప్రకారం సూర్యాపేట జిల్లా చివ్వముల మండలం మొగ్గయ్య గూడెం రోల్ల బండ తండాకు చెందిన ధారావత్ శీను తనకు ఉన్న 20 గుంటల వ్యవసాయ క్షేత్రంలో మిర్చి పంటను పండించి ఇట్టి పంటను వరంగల్ లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు తరలించడానికి తోటి రైతు బానోత్ వెంకన్న తో కలిసి మినీ గూడ్స్ వాహనంలో మిర్చి లోడ్ నింపుకొని మార్కెట్‌కి వెళ్తున్న క్రమంలో రాయపర్తి మండలం మైలారం గ్రామం శివారుకు చేరుకునేసరికి మినీ గూడ్స్ వాహనం పంచర్ కావడంతో రోడ్డు పక్కన ఆపి చూస్తున్న క్రమంలో ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా బస్సును నడిపి ఏసీ మినీ గూడ్స్ వాహనాన్ని వెనక నుండి ఢీ కొట్టడంతో రైతు ధారావత్ శీను అక్కడికక్కడే మతి చెందగా అతని వెంట ఉన్న రైతులకు తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

బస్సును అతి వేగంగా నడిపి వ్యక్తి మతికి కారణమైన డ్రైవర్ పై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని మతుని శవ పంచనామా నిర్వహించి మతుని శవాన్ని అంత్యక్రియలు నిర్వహించడం కోసం తనకు అప్పగించాలని భార్య ధరావత్ బుజ్జి కోరుతున్నది. కాగా స్థానిక ఎస్ఐ బండారు రాజు కేసు నమోదు చేసి మతుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపిన వ్యక్తి మృతికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ పై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

### ఇందిరా ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద

## రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వ రద్దును నిరసిస్తూ నిరసన దీక్ష




స్టేషన్ఘన్పూర్, మార్చి 28, మనం న్యూస్ : రాహుల్ గాంధీపై అనార్హత వేటు వేశారో అప్పుడే మోడీ పతనం ప్రారంభమైంది, భారత జూడో యాత్ర ను చూసిన మోడీకి గుండెల్లో రైళ్లు పరిగెత్తాయని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా విమర్శించారు. మంగళవారం స్టేషన్ ఘన్పూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన దీక్షకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ ఇటీవల రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రను చూసిన ప్రధాని మోదీకి గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ఇంకా బిజెపి బతికి బట్ట కట్టలేదు ఆయన పాదయాత్రతో ప్రజల గుండెల్లో హత్తుకు పోయాడని ఆమె అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం చేసిన ఫిర్యాదును ఇప్పుడు పరిగణలోకి తీసుకొని పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం మోడీ మూర?త్వమని ఆమె తీవ్రంగా విమర్శించారు.

దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా దేశవ్యాప్తంగా ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని ఇది బిజెపి మెడలు వంచే విధంగా ఉండడం ఆ పార్టీలో వణుకు పడుతుందని అన్నారు ఇద్దరు కలిసి పార్టీని నడుపుతున్నారంటే ఎంత దిగజారుడు చేస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు గాంధీ కుటుంబం తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఈ దేశాన్ని పాలించారని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రజల్లోకి తీసుకువెళ్లిందని ఇక రానున్న రోజులలో కచ్చితంగా బిజెపిని గద్ద దింపేందుకు రైతులు సన్నద్ధమైతే ఇది తట్టుకోలేకనే రాహుల్ గాంధీ పైన అక్రమ జీవోలను ప్రవేశపెట్టి జైలుకు నెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజాతంత్ర వాదులు గమనించాలని వివిధ పార్టీల నాయకులు తమకు మద్దతు తెలుపుతున్నారని ఆమె అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్షలో పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దీక్షను ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జగదీష్ రెడ్డి కోరుకొప్పుల మహేందర్ చింత ఎల్లయ్య నాగన్న వెంకటయ్య దిలీప్ నరేందర్ వరలక్ష్మి. ఐదు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా సంఘం నాయకులు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కొత్త పాలకవర్గం ఎన్నిక



కేసముద్రం, మార్చి 28 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం సోమవారం ఎన్నికయింది చైర్మన్ గా నీలం సుహాసిని దుర్గేష్ వైస్ చైర్మన్ గా రాంపల్లి రవి ఎన్నికయ్యారు ఈ సమావేశానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర నేత బండ ప్రకాష్ సర్పంచులు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సమక్షంలో కొత్తగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే వ్యవసాయ మార్కెట్జూ కమిటీలో రిజర్వేషన్లు కల్పించినటువంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్కు ఎల్లవేళలా సహకరించాలని రానున్న ఎన్నికల్లో మరల బిఆర్ఎస్ కే ఓటు వేసి మూడోసారి ఆశీర్వదించి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు మార్కెట్ కమిటీల్లో ఎమ్మెల్యే అనుచర వర్గం ఉండేదని మార్కెట్ కమిటీల్లో కూడా రిజర్వేషన్లు కల్పించి సామాన్యులకు సైతం మార్కెట్ కమిటీల్లో అవకాశాలు కల్పిస్తున్నటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు దేశ రాజకీయాల్లో వెళ్లి దేశంలో ఉన్న రైతులకు మంచి చేయాలనే ఉద్దేశంతో 'అబ్ కీ బార్ కిసాన్ క సర్కార్'అనే నినాదంతో ముందుకెళ్తున్నారని ఇప్పటికే మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో బహిరంగ సమావేశాలు నిర్వహించి తెలంగాణలో రైతులకు పొందుతున్న లబ్ధి గురించి అక్కడి రైతన్నలకు తెలియజేశారు అన్నారు అనంతరం కొత్తగా ఎన్నికైన చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ కు ఎమ్మెల్యే శంకర్ నాయక్ మంత్రి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలియజేసి చైర్మన్ సీట్లు కూర్చోబెట్టి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో పాటు సత్యవతి రాథోడ్ బండ ప్రకాష్ ఎంపీటీసీలు జడ్పీటీసీలు బారాస ముఖ్య కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లలో అన్న ప్రసన్న అక్షరభ్యాసం

నర్మెట్ట, మార్చి 28, మనం న్యూస్ : మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో మంగళవారం అన్న ప్రసన్న అక్షరాభ్యాసం నాలుగో సెంటర్ చైర్మన్ పొన్నం బాలకష్ణ విఓ అధ్యక్షురాలు గీత చేతులమీదుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు రజిత, సుజనా, స్వరూప, విజయలక్ష్మి, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల అందజేత



మల్హార్, మార్చి 28, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని వల్లెంకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల అరుణ్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా ఎడ్ల అరుణ్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పదవ తరగతి పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, అశోక్ కుమార్, రాజు నాయక్, స్వర్ణకుమారి, మెహరిన్ రిబికా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్ల సమ్మయ్య నార రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా



## బాలల హక్కుల రక్షణకు వీసీపీసీలు కృషి చేయాలి

**● ఇంచార్జి డీసీపీఓ వెంకటస్వామి**

మల్హార్, మార్చి 28, మనం న్యూస్: బాలల హక్కుల రక్షణకు గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (వీసీపీసీ) లు కృషి చేయాలని ఇంచార్జి డీసీపీఓ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మల్లారం గ్రామంలో సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాస రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమీటీ సమావేశానికి డీసీపీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బాలల సమస్యలను గుర్తించి, పరిష్కరించడానికి సర్పంచ్ అధ్యక్షతన ప్రతి నెల గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ దత్తతలు వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు జరుగకుండా గ్రామ ప్రజలకు, పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయి కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. వీసీపీసీలు సమర్థవంతంగా పని చేసినప్పుడే బాలల సమస్యలు పరిష్కరించబడుతాయని డీసీపీఓ అన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, బాలల పరిరక్షణ కమిటీల పని తీరును తెలియజేసే పుస్తకాన్ని సర్పంచ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సరస్వతి, డీసీపీయూ సోషల్ వర్కర్ లింగారావు, చైల్ లైన్ సభ్యురాలు సుప్రియ, అంగన్వాడీ టీచర్లు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పోరు యాత్ర



మహబూబాబాద్ టౌన్, మార్చి 28, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా సిపిఐ కార్యాలయం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సోమవారం మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఆదివారం జరిగిన పోరుయాత్ర బహిరంగ సభ కొనసాగింపుగా ఈ ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నట్లు సిపిఐ ప్రతినిధి కౌన్సిలర్ విజయ సారధి అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జాతీయ నేత నారాయణ మాట్లాడుతూ బిజెపి తెలంగాణ రావడంలో ప్రధాన పాత్ర పోషించిన సాయుధ పోరాటాల అమరవీరులకు నివాళులర్పించి సెప్టెంబర్ 11 న వార్షికోత్సవాలు నిర్వహిస్తారని చెప్పిన అమిత్ షా అధికారంలోకి వచ్చినాక విభజన హామీలను తుంగలో తొక్కి ఆ ఊసే మరచిందన్నారు. ఇకపోతే రాహుల్ గాంధీ చెప్పినటువంటి దేశాన్ని మోసం చేసిన 29 మందిలో విజయ్ మాల్యా మినహా మిగతా 28 మంది గుజరాతి వారిని అందులో ఏడుగురు మోడీ ఇంటి పేరుతో ఉన్నవారిని అన్నమాట కు సుప్రీంకోర్టు ఇచ్చిన రెండేళ్ల జైలు శిక్షకు అనుసంధానంగా 24 గంటల్లోనే పార్లమెంట్ బహిష్కరణ చేయడం మోడీ దుశ్చర్యకు నిదర్శనీయమని, మరణ దండన విధించిన ఖైదీ కైనా సరే చివరి కోరిక ఏమిటి అని అడుగుతారని తనకు వ్యతిరేకంగా వస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా ప్రతిపక్షం లేకుండా చేయాలని భావించిన మోడీ రాహుల్ గాంధీ పై రేటు వేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని చెప్పుకొచ్చారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ



మహబూబాబాద్ టౌన్, మార్చి 28 (మనం న్యూస్): మహబూబాబాద్ టౌన్ మండల రెవెన్యూ ఆఫీస్ నందు మంగళవారం జరిగిన కళ్యాణ లక్ష్మి షాది--ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని మొత్తం 218 (మహబూబాబాద్ టౌన్ లో 113 రూరల్ 105 )చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్లకు మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి షాది--ముబారక్ ద్వారా లక్ష నుటపదహరు రూపాయలు అందజేయడం జరుగుతుందనీ పెళ్లికి వచ్చిన బంధువైన 5వేలు ఇస్తారో లేదో కానీ ప్రతీ ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు ఇవ్వడం అభినందనీయమనీ ఏ రాష్ట్రం లో కూడా ఇటువంటి పథకం లేదని కొనియాడారు. సకల జనుల సమ్మె ద్వారా సాధించుకున్న తెలంగాణలో బిజేపి అరాచకాలు చేస్తోందని గ్యాస్ సిలిండర్ ధరను 400 నుంచీ 1200 చేసిందని కుల మత రాజకీయాలు చేస్తు విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహబూబాబాద్ లో 450 డబుల్ బెడ్రూం లు అందుబాటులోకి వచ్చాయని త్వరలోనే వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగతుందన్నారు అలాగే జాగా వున్న వారికి 3 లక్షలు చొప్పున గృహ నిర్మానం కొరకు ఇవ్వబోతున్నారనీ తెలియ చేశారు అలాగే ఇంకా ఇళ్ల లేనివారు ఎవరైనా ఉంటే జి ఓ నం 58 ద్వారా అందజేస్తామని దానికోసం ఏప్రిల్ 1 నుంచీ మీసేవ ద్వారా అప్లయ్ చేసుకొవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో పాటు, చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ పరిద్, ఎం ఆర్ ఓ నాగ భవానీ, నునవత్ ప్రియాంక, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పంపిణీ

చెన్నారావుపేట, మార్చి 28, మనం న్యూస్ : లింగాపురం గ్రామానికి చెందిన కామగోని వంశీ – దీపిక దంపతుల పుత్రుడు విలోహిత్ జన్మదినం సందర్భంగా ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పలుకలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తప్పేట రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగ పడే పరీక్ష పాడ్స్, పలుకలు పంచడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లడే రవీందర్, రవి, గంగాధర్, బ్రాహ్మాచారి, కామగోని సూరయ్య,పండుగ నరేందర్, నిమ్మనబోయిన రాజు, తప్పేట అఖిల్, కంకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కంచలేని ట్రాన్స్ ఫార్మర్‌లు ఉండకూడదు








- మే 15 లోపు జిల్లాలోని 16 చెక్ డ్యాములు పూర్తి కావాలి
- మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ మార్చి 28, మనం ప్రతినిధి; గ్రామాల్లో కంచలేని ట్రాన్స్ ఫార్మర్ లను గుర్తించి కంచెల తో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం పల్లె ప్రగతి , విద్యుత్తు, మిషన్ భగీరథ, , మన ఊరు మన బడి, సిసి రోడ్లు , జాతియ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంపీపీలు, ఏపీవోలతో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ప్రమాదాలు నివారించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు, పశువుల గాని ప్రమాద ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచెలు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులు ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాల మూలంగా ప్రమాదాల పొంచి ఉంటాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని తుప్పు పట్టిన, వంగిన, లూజుగా ఉన్న స్తంభాలను గుర్తించేందుకు ప్రత్యేకమైన డ్రైవ్ నిర్వహించి వాటిని సరి చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యుత్ ప్రమాదాలతో ఏవైనా అనుకొని సంఘటనలు జరిగినప్పుడు అందుకు సంబంధిత అధికారుల బాధ్యత వంచవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెండు కిలోమీటర్ల మించకుండా రోడ్ల నిర్మాణం పారిశుద్ధ్య , ఇరిగేషన్ కాలువల పనులను తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చేపట్టే 16 చెక్కడా ఏమైనా పనులను మీ 15 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలకు దెబ్బతిన్న, పాడైపోయిన ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్ రోడ్ల మరమ్మత్తు పనులను చేపట్టాలని సంబంధ అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో జనాభా ప్రాతిపదికన మిషన్ భగీరథ నీటిని అందించాలని, రాణి గ్రామాలను గుర్తించి నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కాలనీకి సమానంగా నీరు వెళుతుందా లేదా అనేది కూడా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నల్లాకు ఫ్లో కంట్రోల్ వాల్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఎవరైనా తీసివేస్తే వారిపై చర్యలు తీసుకొని వారిపై అపరాధ రుసుము వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి పైపులకు ఏవైనా లీకేజీలు ఉంటే గ్రామపంచాయతీలు సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ ఎంపీడీవోలు ప్రత్యేకమైన బాధ్యత తీసుకొని ఏప్రిల్ మాసాంతం లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తికానట్లయితే చర్యలు పవన్ కలెక్టర్ హెచ్చరించారు. గ్రామాలలో ఆస్తి పన్నులను 100 శాతం వసంత్ వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ తరుణ్ కుమార్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, డీఈవో రేణుకాదేవి, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, ఎస్పిడిసిఎల్ ఎస్. ఇ దేవరాజు , అడిషనల్ డిఆర్డిఓ స్టీవెన్ నిల్ లు పాల్గొన్నారు.

# ఆత్మీయత కొరవడిన 'సమ్మేళనం

- బీఎస్ఆర్ పార్టీలో అసమ్మతి సెగలు, టెంట్లు కూల్చివేత
- ఇరువర్గాలు మధ్య వాగ్వివాదం తోపులాటలు
- పోలీసులు రంగ ప్రవేశంతో సద్దుమణిగిన గొడవ







వికారాబాద్, మార్చి 28, మనం ప్రతినిధి : ఆలు లేదు. సూలు లేదు. కొడుకు పేరు సోమలింగం అన్నట్లు ఎన్నికల నగర మోగక ముందే.. బి ఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగలు కక్కుతోంది. ఊర్లోకి పోయి ఓట్ల ప్రాబల్యం పెంచుకోకుండా చెట్ల కింద సిట్టింగ్ చేసి కొట్లాటలు పెంచుకుంటున్నారు. ఆత్మీయ సమ్మేళనం పేరుతో సిట్టింగ్ చేసి చర్చ పెడితే.. అసమ్మతి వర్గం సొంత పార్టీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పావులు కలుపు తుంది. జిల్లా బీ ఆర్ యస్ అధ్యక్షుడి గా ఉన్న ఎమ్మెల్యే ఆనంద్ కుమార్ పైనే అసమ్మతి వర్గం దాడి కి దిగింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగింది. వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అనుకూల వర్గం. అసమ్మతి వర్గం మధ్య మంగళవారం వికారాబాద్ పట్టణంలోని నాగేష్ గుప్త గార్డెన్ లో కొట్లాట జరిగింది ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యతిరేకవర్గం ఈ గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించింది. బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం అంత కూడా గట్టుకొని పార్టీ అంతర్గత సమస్యలు వచ్చే ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ గెలుపు విషయమై చర్చ చేశారు దాదాపు 100 మంది సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించే వరకు పార్టీలో ఉంటూ సేవ చేసిన ఉద్యమకారులను రాజకీయ నాయకులను వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దూరంగా ఉంచుతున్నారని అంశంపై ప్రధాన చర్చ జరిగింది వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యతిరేక వర్గంలో ఒకరికి టికెట్ ఇప్పించే విషయమై సమాలోచన చేశారు. ఈ విషయమై అప్పుడు ఇప్పుడు బహిరంగంగా మాట్లాడిన అందరు నాయకులంతా ఒకే వేదికపై చేరి చర్చ చేయడం ఇదే మొదటిసారి... దీంతో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వర్గం మండి పోయి ఎమ్మెల్యే వ్యతిరేక వర్గంతో వాద్వివాదానికి దిగారు. ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనం ప్రదేశానికి వెళ్లి పార్టీకి వ్యతిరేకంగా ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా సమ్మేళనం నిర్వహించడం ఏమిటని ఎమ్మెల్యే వర్గం వ్యతిరేక వర్గమును నిలదీయడంతో మాట మాట పెరిగి వాద్వి వాదానికి దిగారు. అంతటితో ఆగకుండా ఇరు వురు తోసుకున్నారు ఆత్మీయ సమ్మేళనం కోసం ఏర్పాటు చేసిన టెంట్ ను కూల్చి వేశారు ఇరువురి మధ్య రణరంగ వాతావరణం ఏర్పడడంతో పరిస్థితి ఉధృ తంగా మారింది ఈ విషయం తెలియగానే వికారాబాద్ డిఎస్పి ఆధ్వర్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేశారు ఆత్మీయ సమ్మేళనం చోట జరుగుతున్న కొట్లాటను అదుపు చేయడానికి వారు నానా తండాలు పడవలసి వచ్చింది. పోలీసుల ముందే బిఆర్ఎస్ తమ్ముళ్లు అన్నలు తన్నుకునే పరిస్థితి వరకు వచ్చింది. దీంతో వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ సీరియస్ గా తీసుకొని అనుమతి లేకుండా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యతిరేక వర్గం తీవ్రంగా మందలించారు. సభలు సమావేశాలు నిర్వహిస్తే పోలీసు అనుమతి తప్పనిసరని ఎవరి అనుమతి లేకుండా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కొట్లాటకు దారి తీసిన వారిపై చర్య తీసుకుంటామని హెచ్చరించడంతో అసమతి వర్గం వెనకడుగు వేశారు. అలాగే ఆత్మీయ సమ్మేళనం చోటకు ఎమ్మెల్యే అనుకూల వర్గం వచ్చి గొడవ చేయడంతో వారిని మందలించి పంపి వేశారు. కాగా బి ఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఆత్మీయ సమ్మేళనం పార్టీ అధిష్టానం వర్గానికి ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్యే అనుకూల వర్గం మీడియా తెలియ చేసింది అలాగే ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యతిరేకం వర్గం మీడియా సమావేశం నిర్వహించారు .ఎమ్మెల్యే ఆనంద్ పతనం మొదలయిందని వ్యాఖ్యానించారు. ప్రజా వ్యతిరేక విధానమే కాకుండా పార్టీ నాయకులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో వర్గాలను ఏర్పాటు చేసి పార్టీ నష్టపోయే విధంగా పూ నుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ కోసం పనచేయాలని కోరారు. బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి ,కృష్ణ, నందు రామేశ్వర్ రమేష్ హనుమంత రెడ్డి మల్లారెడ్డి లింగయ్య రామచంద్రారెడ్డి తో పాటు మరికొందరు ముఖ్య నాయకులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకు దరఖాస్తుల స్వీకరణ





వికారాబాద్/ధారూర్, మార్చి 28, మనం న్యూస్: ధారూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మనగరం, లక్ష్మీ నగర్ తాండ, లోని ఇండ్లులేని వారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్డ కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ భువనేశ్వర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు పాస్ ఫొటో తో మీ సేవలో లభించే దరఖాస్తు ఫారం నింపి తాహాసిల్దార్ కార్యాలయంలో ఈనెల 29 నుండి 4వ తేదీ వరకు తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. దరఖాస్తులు బుధవారం నుంచి వారం రోజులు స్వీకరిస్తామని తెలిపారు.

**– జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి.**

మండలంలో వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని పలువురు జర్నలిస్టులు తాహాసిల్దార్ కు వినతిపత్రం అందించారు.

**– మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇవ్వాలి.**

మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం 120 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడం జరిగింది.కేవలం ధారూర్ గ్రామ పంచాయతీకి మాత్రమే కేటాయించడనీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండలంలో పెద్ద గ్రామ పంచాయతీ నాగసమందర్ అని గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రుమ్మ వెంకటేశం అన్నారు.ధారూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ఆయన కోరారు.అన్ని గ్రామాలకు ఒక ఇల్లు అయిన కేటాయించాలని ప్రభుత్వాని కోరారు.

## తైబజార్ వేలంపాట నిర్వహణ



కోటపల్లి, మార్చి 28, (మనం న్యూస్): కోటపల్లి మండల కేంద్రానికి సంబంధించిన వారంతపు సంత 2023 -24 సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన వేలంపాటలో వాహీద్, షఫీ, అనంతయ్య పాల్గొనగా అత్యధికంగా వాహీద్ రెండు లక్షల ఇరవై వేయిల రూపాయలకు వేలంపాట పాడి వారంతపు సంతను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, ఉపసర్పంచ్ రియాజ్, పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మత్స్య శాఖ చైర్మన్ నక్కల బందయ్య తదితరులు పాల్గొన్నారు.

### యస్ సీ సబ్ ప్లాన్ కింద మహిళ సాధికారతకై

# మహిళ రైతులకు శిక్షణ కార్యక్రమం





వికారాబాద్, మార్చి 28, మనం ప్రతినిధి: కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయ పరిశోధన కేంద్రం మరియు రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ, వికారాబాద్ జిల్లా, యస్ సీ సబ్ ప్లాన్ కింద మహిళ సాధికారతకై దుంప పంటల విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీలో యస్ సీ మహిళ రైతులకు, వికారాబాద్ మండ లం ఎర్రవెల్లి గ్రామంలో మంగళ వారం ఔత్సాహిక చేమ దుంప, మోరంగడ్డ రైతులకు అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం మరియు దుంప విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది.రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ మరియు ఉద్యానవన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, రైతులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణలో చేమగడ్డ (కాలోకేసియా), మొరంగడ్డ ( స్వీట్ పొటాటో) పురోగమనంలో ఉన్నదని అన్నారు. తెలంగాణలో వికారాబాద్ నెలలు చేమగడ్డ సాగుకుఅనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. వికారాబాద్ పట్టణం పరిసర ప్రాంతం లోని అత్వెల్లీ, కొంపల్లి, మదనపల్లి, ఎర్రవల్లి మరియు పులమద్ది గ్రామాల్లోని భూములు వాతావరణం దుంప పంటలకు అనుకూలం. హైదరాబాద్‌కు సమీపాన ఉండడం వలన కూరగాయల సాగు చేపట్టవచ్చు అని చెప్పారు. కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయ పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డా: సురేష్ మాట్లాడుతూ చేమగడ్డ మరియు మొరం గడ్డ సాగు వాటి పద్ధతులు గురుంచి వివరించారు. ఇవి పిండి పదార్థము లను, ఖనిజాలను కలిగి, విటమిన్ ఎ మరియు బి ల ను కలిగి ఉంటుందని, మానవ పోషణ లో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని చెప్పారు.వరికి ప్రత్యామ్నాయంగా దుంప పంటల సాగు లాభదాయకంగా ఉంటుందని వేయడానికి రైతులు ముందుకు రావాలని ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను, పథకాలను అందిపుచ్చుకోవాలి అని రైతులను కోరారు. శాస్త్రవేత్త లావణ్య దుంప రైతులకు సాగులో సలహాలు, సూచనలు అందించినారు. మార్కెట్‌లో మంచి ధర లభించని యెడల దుంప పంట లను చిప్స్ మరియు పిండి పదార్థాలు తయారు చేసుకోవచ్చు అని వివ రించారు ఇలా తయారు చేసిన ఉత్పత్తులకు మంచి మార్కెట్ సదు పాయం కలదని చెప్పారు.మహిళా రైతులు కూడా మాట్లాడుతూ తమ అనుభవాలు మిగితా రైతులతో పంచుకున్నారు. ఇలా శిక్షణ పొందడం సంతోషంగా ఉందని చెప్పారు. తప్పకుండా వారు దుంప పంటల వీలు ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తామని చెప్పుకొచ్చారు.సదస్సు ముగింపులో శాస్త్రవేత్తలు తాము రూపొందించిన కొత్త రకం చేమాగడ్డ విత్తనాలను మరియు మోరం గడ్డ కటింగ్స్ ను యస్ సీ మహిళ రైతులకు ఉద్యాన అధికారులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, ఉద్యాన అధికారులు, కమల, వైజయంతి, అర్చన, హెచ్. ఈ.ఓ నర్సింహారెడ్డి, కూరగాయ పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ ఇతర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# డబ్బుల కోసం కన్నతండ్రిని కడతేర్చిన కుమారుడు

- బైక్‌పై తీసుకెళ్లి రాయితో తలపై కొట్టి



కోడంగల్, మార్చి 28, మనం న్యూస్: డబ్బుల కోసం కన్నతండ్రినే కడతేర్చిన సంఘటన కోడంగల్ నియోజకవర్గం లో చోటుచేసుకుంది. నియోజకవర్గంలోని బొంరాస్ పేట్ మండలం బీక్యానాయక్ తండాకు చెందిన రాథోడ్ ధన్ సింగ్ నాయక్ ఇన్సూరెన్స్ డబ్బులు విషయంలో తన కుమారుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ తన తండ్రి రాథోడ్ ధన్ సింగ్ నాయక్ ను ఇంటినుండి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి, కోడంగల్ పట్టణ సమీపంలోని ఉడిమేశ్వరం గ్రామ శివారులో తండ్రి తలపై రాయితో కొట్టిచంపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని శ్రీనివాస్ నాయక్ ను విచారించగా బైక్ యాక్సిడెంట్ జరిగినట్లు చిత్రీకరించాడనీ, పోలీసులు తెలిపారు.శ్రీనివాస్ నాయక్ సోదరుడు రాథోడ్ రవినాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవిగౌడ్ తెలిపారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

### విద్యతోపాటు క్రీడలు కళలు ఎంతో ముఖ్యం

- సబ్ ఇన్‌స్పెక్టర్ అరుణ్ కుమార్



ఎల్బీనగర్, మార్చి 28, (మనం న్యూస్): విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, కళలు ఎంతో ముఖ్యమని మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆర్కే పురం లోని ఆర్టిస్టి క్లిక్ ది ప్రీ స్కూల్లో నిర్వహించిన ఫోర్త్ అన్యువల్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను వారికి నచ్చిన రంగంలోనే ప్రోత్సహించాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడి లేని చదువును చదువుతేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందని అన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, తల్లిదండ్రులు, గురువుల యందు గౌరవ బాధ్యతలను నేర్పించాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. పాఠశాల ఫౌండర్, ప్రిన్సిపాల్ ఎం.నీలిమ, కో-ఫౌండర్ చక్రీజాక్సన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రయాన్‌తో యుహాత్మక భాగస్వామ్యం సంతోషించదగ్గ విషయం

- సీఈవో తూములూరి శశిధర్

ఎల్బీనగర్, మార్చి 28, (మనం న్యూస్): బ్యాంకింగ్ రంగ నెట్వర్క్ ద్వారా విప్లవాత్మక మార్పులకు దారితీస్తుందని సబ్- కె - ఇంపాక్ట్ సొల్యూషన్ లిమిటెడ్ ఎండి, సీఈవో తూములూరి శశిధర్ అన్నారు. మంగళవారము సరూర్నగర్ డివిజన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నైకి చెందిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్ బి ఎఫ్ సీ) మైక్రో రుణాలు ఇచ్చే ప్రయాన్ క్యాపిటల్ లో దాదాపు 25 శాతం వాటాను కొనుగోలు చేసినట్లు తెలిపారు. చిన్న మధ్యతరహా సంస్థలు ( ఎం ఎస్ ఎం ఈ) లు ప్రయాన్ కాపిటల్ తన టెక్నాలజీ ప్లాట్ ఫారం లో పెట్టుబడి పెట్టడానికి, చిన్న వ్యాపారాలు విస్తరించడానికి అదనపు మూలధనాన్ని ఉపయోగిస్తుందన్నారు. కొత్త టెక్నాలజీల ద్వారా తీసుకువచ్చిన డిజిటల్ కార్యక్రమాల కారణంగా ఎం ఎస్ ఎం ఈ రంగం గణనీయమైన పరివర్తనకు లోనవుతుందన్నారు. ప్రయాన్ తో ఈ యుహాత్మక భాగస్వామాన్ని ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రయాణి యొక్క బలమైన డొమైన్ నైపుణ్యం, సౌండ్ ఆపరేటింగ్ మోడల్ తో పాటు సబ్ కే యొక్క టెక్ లీడర్షిప్, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ఎం ఎస్ ఎం ల క్రెడిట్ అవసరాలు తీర్చడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు. సబ్ కే అనేది ఒక బలమైన, విస్తృతమైన రిటైల్ పంపిన నెట్వర్క్ అని చెప్పారు.

### డాక్టర్ అనితా రెడ్డికి జాతీయ స్థాయి ఉగాది మగువ లెజెండ్ పురస్కారం




పరకాల, మార్చి 28, మనం న్యూస్ : క్రాంతి జ్యోతి ఉమెన్ ఎంపవర్ మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఉగాది మగువ లెజెండ్ పురస్కారాలు-2023 ప్రదానోత్సవ కార్యక్రమం పరకాల లోని ఎంవి రావు ఫంక్షన్ హాలులో నిర్వహించారు ఇందులో భాగంగా ప్రతి జిల్లా నుండి వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన మహిళలకు అవార్డు తో అతిధుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు ఇందులో బాగంగా మహిళలకు, అందులకు, వద్దులకు, అనాధలకు, దివ్యాంగులకు, సమాజ హితం కోసం గత 30 సంవత్సరములుగా ఎన్నో రకాల సేవలు అందిస్తున్నందుకు గాను ముఖ్యంగా అనాధ విద్యార్థులను చదివిస్తూ, మహిళా సాధికారత కోసం వారికి జీవనోపాధి కల్పించే దిశగా వారికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్నం దుకుగాను డాక్టర్ అనితా రెడ్డి కి జాతీయ స్థాయి ఉగాది మగువ లెజెండ్ పురస్కారాన్ని సంఘం బాధ్యులు, అతిధులు డాక్టర్ అనితా రెడ్డి ని అవార్డు తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి అవార్డు ఆనందముతో పాటు మరింత బాధ్యత పెంచుతాయని ఇక ముందుకుడా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు అవసరార్డులకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వహకురాలు రజిని, రుద్రమ, మంజుల, కవిత, సునీల్, జగదీశ్వర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఇంటర్ పరీక్ష ప్రశాంతం

- ఇంటర్ పరీక్షకు 5252మంది విద్యార్థులు హాజరు
- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, మార్చి 28, (మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ పరీక్ష మంగళవారం ప్రశాంతంగా జరిగిందని, ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-1 పరీక్ష జరుగతా 5252 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, (291) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనరల్, వొకేషనల్ కలిపి (5543)మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు (4741)మందికి గాను (4522)మంది హాజరు కాగా, (219) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, వొకేషనల్ (802)మందికి గాను (730)మంది హాజరు కాగా (72) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో 94.75శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.

# నల్గొండ
## సూర్యాపేట-యాదాద్రి

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం

హుజూర్‌నగర్,మార్చి28,మనంన్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని 2వవార్డు మల్లన్ననగర్‌లో మంగళవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామపంచాయితీల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంటివెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమగు వారికి శస్త్రచికిత్సలు, కళ్ళఅద్దాలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్స్ జక్కుల శంభయ్య, గుండా ఫణికుమారి, , వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పాలకీడు,మార్చి28,మనంన్యూస్‌: మండల పరిధిలోని జాన్‌పహడ్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పూర్వవిద్యార్థి కొత్తూరి శ్రీనివాసచారి సహకారంతో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్లు అందజేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్‌రెడ్డి, స్కూల్‌చైర్మన్లు రమా, షేక్. బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ విలువల ఆహారం

మఠంపల్లి,మార్చి28,మనంన్యూస్‌: అంగన్‌వాడి కేంద్రాల్లో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోరబాలికలకు పోషణ విలువలతో కూడిన ఆహారం అందించాలని ఎంపీపీ పార్వతికొండనాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మఠంపల్లి సెక్టర్-4 ఐసీడీఎస్ ఆద్వర్యంలో మంగళవారం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార పంపిణీ అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి అవకాశాన్ని గర్భిణీలు, కిషోరబాలికలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో ఎస్ఐ, ఎంపీటీసీలు, మండల ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడి టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

సూర్యాపేట టౌన్ మార్చి 28 మనం న్యూస్‌: లక్ష్మణ సమేత శ్రీ సీతరాముల ఉత్సవ విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్చరణతో, శాస్త్రోక్తంగా మేళతాళాలతో, మంగళవాయిద్యాలతో పట్టణంలోని 45వ వార్డు విద్యనగర్ గుండా ఊరేగింపుగా బేబిమూన్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ మండపం వద్దకు ఆ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణలు మంగళవారం తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఈ నెల 30న విద్యానగర్ బేబి మూన్ స్కూల్ సమీపంలో నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టణ ప్రజలు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజనల్ చైర్మన్ చిలుముల శ్రీనివాస్, నూకల వెంకట రెడ్డి, గుండా శ్రీధర్, రమేష్, శ్రీనివాస్, శివకుమార్, సతీష్, రామాచారి, అనుధాధ, ఫణి, శిరీష, తదితరులు పాల్గోన్నారు.

## అందత్వ నివారణే ధ్యేయం

తిరుమలగిరి మార్చి 28 మనం న్యూస్‌: రాష్ట్రంలో అందత్వ నివారణే ధ్యేయంగా సిఎం కేసిఆర్ కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి నెమరు గొమ్ముల స్నేహలత, జడ్పీటిసి దూపాటి అంజలిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడుత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటివెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, సిహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, డాక్టర్ సమతరాణి, సూపర్ వైజర్ స్వరూపాకూమారి, లలిత, పంచాయితీ కార్యదర్శి ధరావత్ బీంజా, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కుమారస్వామి

తుంగతుర్తి మార్చి28 మనం న్యూస్‌: తుంగతుర్తి బార్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం మండల సివిల్ కోర్టు నందు ఏకగ్రీవంగా జిల్లా కుమారస్వామిని ఎన్నుకోవడం జరిగింది. జనరల్ సెక్రటరీగా తాళ్లపల్లి సత్యనారయణ, వైస్ ప్రెసిడెంట్ రామావత్ పూల్‌సింగ్, జాయింట్ సెక్రటరీగా గుగులోతు రాజారాం, ట్రెజరర్ బాణోతు సతీష్, లైబ్రరీ సెక్రటరీ బాణోతు ప్రతాప్, సభ్యులు బాలకృష్ణలను ఎనుకున్నారు. అనంతరం రిపోర్టును బార్ కౌన్సిల్‌కు అందజేశారు. కుమారస్వామి మాట్లాడుతూ..తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. సంఘం అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

సూర్యాపేట టౌన్ మార్చి 28 మనం న్యూస్‌: పట్టణంలోని 25వ వార్డులలోని ముత్యాలమ్మ దేవాలయ సమీపంలో పురపాలక సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కౌన్సిలర్ ఆకుల కవితలవకుశతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రానున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రజలకు దాహాన్ని తీర్చుటకు ఎనిమిది చౌరస్తాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వినియోగించుకుని దాహాన్ని తీర్చుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషన ర్ రామాంజుల రెడ్డి, సిబ్బంది సారగండ్ల శ్రీనివాస్, రమేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు కాలం చెల్లింది

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి
- ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్,మార్చి28,మనంన్యూస్‌: కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో కాలం చెల్లిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని కొండిన్య ఫంక్షన్ హాల్‌లో మంగళవారం హుజూర్‌నగర్ మండల బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి, జిల్లా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్‌లు ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఊరూరా ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఇంఛార్జ్‌లు

ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను కలుపుకుని సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది మళ్ళీ బీఆర్‌ఎస్ పార్టీనేనని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సిద్దంగా ఉండాలన్నారు. కొంత మంది నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో అసంతృ ప్తులను ప్రోత్సహిస్తున్నారని పార్టీకి నష్టం కలిగించే వారు ఎంతటి వారైన సహించేది లేదన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మూడున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 35వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశానని ఉత్తమ్‌కు మార్‌రెడ్డిని ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యబీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



బీబీనగర్, మార్చి 28 (మనం న్యూస్): కొండమడుగు గ్రామానికి చెందిన అల్లాదుర్గం బాలమణి రూ. 60వేలు, అల్లాదుర్గం చైతన్య రూ. 60వేలు, గుండ్ల కరుణాకర్ రూ. 44 వేలు చొప్పున సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యం భారిన పడి ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్,మంద నాగేంద్ర బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అయిలయ్య, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ కనకబోయిన రాజమల్లేశ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మొల్గంరం పాండు, పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు పెంటబోయిన వేణు, మాజీ వార్డుసభ్యుడు కడెం జంగయ్య, నాయకులు పెంటబోయిన వెంకటేష్, కనకబోయిన శ్రీరాములు, కాడిగల్ల బాబు, కుర్మిండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తనపై ఉన్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకే ఆత్మీయ సమావేశాలు

సూర్యాపేట టౌన్ మార్చి 28 మనం న్యూస్‌: మంత్రి జగదీష్‌రెడ్డి తన పై ఉన్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే ఆత్మీయ సమావేశాలు, కుల సంఘాల మీటింగ్‌లు, అసోసియేషన్ సమావేశాలను నిర్వహిస్తున్నారని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 3, 4, 6, 26, 27, 44 వార్డులలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ క్యాంపులను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకంటే మంత్రిపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతే ఎక్కువని పేర్కొన్నారు. డబ్బులతో పత్రికలను, మీడియాను మేనేజ్ చేసి తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని, దీనిని బిజేపి నాయకులు, కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరంలేదని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటేనని ఎద్దేవా చేశారు. గ్రామాలలోని సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు తమ రాజకీయ భవిష్యత్ కొరకు బిజెపిలోకి చేరుతున్నారని తెలిపారు. మంత్రి అభద్రత భావానికి లోనై బిజేపి నాయకులపై అక్రమ కేసులు పెట్టబోతున్నారని అక్రమ కేసులను ఎదుర్కోనటానికి సిద్దంగా ఉండాలని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. నిరుద్యోగుల పక్షాన బిజెపి ఎప్పటికి పోరాడుతుందని పేర్కోనారు. అదేవిధంగా రైతులకు ఆకాల వర్షం కారణంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న నష్ట పరిహారం రూ. 10వేలలో రూ. 7500లు కేంద్రప్రభుత్వం ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్,



పట్టణ అధ్యక్షుడు ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, కౌన్సిలర్ కార్తిక్, నాయకులు తుక్కాని మన్మదరెడ్డి, పల్స మల్సూర్, మీర్ అక్బర్, పోలగాని ధనుంజయ్‌గౌడ్, బూర లక్ష్మణ్, మూడవత్ నాగమణి, శిరిషా, రాములు తదితరులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలి



పెన్ పహడ్ మార్చి 28 మనం న్యూస్‌: మళ్లీ ఇందిర మ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర స్ఫూర్తితో సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన హాత్‌సేహాత్ జోడో పాదయాత్ర మండల పరిధిలోని ఎల్లప్పకంట తండా, న్యూ బంజారాహిల్స్ తండా, సీతమ్మ తండాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తాను బిఆర్ఎస్ పార్టీ అంతానికే పాదయాత్ర చేస్తున్నట్లు పేర్కోన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఎల్లప్పకుంట తండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ బాబు, వార్డు మెంబర్లు శారద, సైదులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వర్రావు, శ్రీరాములు, వెంకటరెడ్డి, లింగయ్య, మట్టయ్య, ఫరూక్, నామా ప్రవీణ్, స్వామినాయుడు, సురేందర్, ధరావత్ శ్రీను, గొవింద్, జగన్, సైదులు, తదితరులు పాల్గోన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి




తిరుమలగిరి మార్చి 28 మనం న్యూస్‌: పదవ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంతో పకడ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి, సిఎస్‌డీఓ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతులను కల్పించాలని, పరీక్ష సమయంలో విద్యార్థులు ఎవరుకూడా మాస్ కాపీంగ్‌కు పాల్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మాస్ కాపీంగ్‌కు ఎవరైన పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కోన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, ఎంపిఓ మారయ్య, ఎస్సై శివకూమార్, సిహెచ్ఓ బిచ్చు నాయక్, మండల విద్యాధికారి శాంతయ్య, డీఓలు, సిఎస్‌లు తదితరులు పాల్గోన్నారు

# మార్కెట్‌కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మకు ఘనసన్మానం



హుజూర్‌నగర్,మార్చి28,మనంన్యూస్‌: హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమితులై భారీ జన సమీకరణ, జన సందోహం ద్వారా ప్రమాణ స్వీకారం చేసిన దొంతగాని లక్ష్మమ్మకు తన తల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అవుటకు అహర్నిశలు కష్టపడి ప్రజల మన్నాలు పొందిన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో కౌన్సిలర్స్ ఘన సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ... బీసీ వర్గం గౌడ కుటుంబంలో పుట్టి చిన్నప్పటి నుండి నిబద్ధత నిజాయితీతో పరిగి 2014లో హుజూర్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటితో కౌన్సిలర్‌గా ఎన్నికై ఏకకాలంలోనే కౌన్సిలర్, వైస్‌చైర్మన్, చైర్మన్‌గా పదవులు అలంకరించి, మున్సిపల్ చైర్మన్‌గా తన నాయకత్వంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డులకు సమానమైన నిధులను కేటాయిస్తూ అన్ని వార్డుల కౌన్సిలర్లను గౌరవిస్తూ సమస్య రహితమైన పట్టణంగా తీర్చిదిద్ది ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా దొంతగాని శ్రీనివాస్‌కు దక్కుతుందని కౌన్సిలర్లు తెలిపారు. అలాగే 2020 ఎన్నికల్లో దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ భార్య పద్మను కౌన్సిలర్‌గా, తన తల్లి దొంతగాని లక్ష్మమ్మ ఎన్నో ఏండ్ల చిరకాల కోరికైన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హుజూర్‌నగర్ పట్టణంలోనే ఒకే ఇంట్లో అన్ని పదవులు అనుభవించిన గౌడ సామాజిక వర్గానికి చెందిన దొంతగాని శ్రీనివాస్ నాయకత్వంలో బలపడుతూ ముందుముందు అవకాశం వస్తే దొంతగాని శ్రీనివాస్ నాయకత్వంలో మరల ప్రజాప్రతినిధులై పనిచేస్తామని, దొంతగాని శ్రీనివాస్ ఇలాంటి పదవులు ఎన్నో అలంకరణ చేయాలని కౌన్సిలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తేజవత్ రవినాయక్, జడ శ్రీనివాస్, ఎర్రంశెట్టి పిచ్చయ్య, మీసాల కిరణ్, పుల్లయ్య, పిల్లి శ్రీను, నందిగామ శంభయ్య, కాల్వపల్లి బ్రహ్మారెడ్డి, వల్లపుదాసు కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా పోష్టికాహారం తీసుకోవాలి

తిరుమలగిరి మార్చి 28 మనం న్యూస్‌: ప్రజలంతా ఆరోగ్యంగా జీవించాలంటే పోష్టికాహారం తీసుకోవాలని ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత సూచించారు. మంగళవారం మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామంలో పోషణ్ మహోత్సవాలలో భాగంగా పోషణ్ పక్వడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పోష్టికాహారం తీసుకోవాలని, ముఖ్యంగా మహిళలు రక్తహీనత రాకుండా పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దూపాటి అంజలి, వైస్ ఎంపిపి సుజాత, గ్రామ సర్పంచ్ కొమ్ము వెంకన్న, ఎపిఎం సైదయ్య, పంచాయితీ కార్యదర్శి రాధిక, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విఓఏలు, ఆశకార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## అభ్యర్థులందరికి నష్టపరిహారం అందజేయాలి

సూర్యాపేట టౌన్ మార్చి 28 మనం న్యూస్‌: టిఎస్‌పిఎస్‌సి పరీక్ష పత్రం లీకేజీ కావడంతో గ్రూప్ పరీక్షల కొరకు సిటీకి వెళ్లి అప్పుటు చేసి మరి శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు తక్షణం ప్రభుత్వం రూ. 50వేలను నష్ట పరిహారంగా చెల్లించాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ..... ప్రశ్న పత్రాలను అమ్ముకుని సొమ్ముచేసుకుని, ఎంతో పకడ్బందీగా నిర్వహించాల్సిన పరీక్షలను కాసుల కక్కుర్తితో ఒక వ్యాపారంలా చేశారని, ఇది ముమ్మాటికి పాలకుల తప్పిదమేనని అన్నారు. ఎంతోమంది నిరుపేదల నోట్లో మన్ను కొట్టారని అన్నారు. ప్రశ్న పత్రాల వ్యాపార నేరానికి ఇద్దరు ఉద్యోగులే బాధ్యులని తీర్పు ఇచ్చిన ప్రభుత్వం, ఈ కుంభకోణం వెనుక ఉన్న పెద్దలను రక్షించేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాండ్ర మల్లయ్య, యాకూబ్‌రెడ్డి, దేవాత్ సతీష్, మల్సూర్‌నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్ మార్చి 28 మనం న్యూస్‌: ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఐఐటీ, అధనపు క్లాసులంటు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్లోక పాఠశాలపై తక్షణ ం చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ మంగళవారం ఏడీ శైలజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ నెల 15 నుండి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒక్కపూట బడి నిర్వహించాల్సి ఉండగా దీనికి విరుద్ధంగా శ్లోక పాఠశాల నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తు ధనార్జనే ధ్యేయంగా విద్యను వ్యాపారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. 12 గంటలు పాఠశాలను నిర్వహిస్తు విద్యార్థులను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి చేస్తుందన్నారు. పాఠశాలపై చర్యలకు పూనుకొని విద్యార్థులకు ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ తదితరులు పాల్గోన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



ఆత్మకూర్ (ఎం), మార్చి 28 (మనం న్యూస్): ఆలేరు అభివృద్ధి ప్రధాత, ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారంరోజు ఆత్మకూర్ ఎం మండల పరిధిలోని ఆత్మకూరు ఎం గ్రామానికి చెందిన లబ్ధిదారులు తవిటి నీలమ్మ 55,000 వేల రూపాయలు, బి నర్సమ్మ 50,000, ఏ రవికుమార్ 25,000 వేల రూపాయలు, కూరెళ్ళ గ్రామానికి చెందిన ఎండి అఫ్రీన్ సుల్తానా 57,500 వేల రూపాయలు, ఎన్ యాదయ్య 60,000 వేల రూపాయలు, రాఘవపురం గ్రామానికి చెందిన ఎండి గౌసియా బి 55,000 వేల రూపాయలు, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ లక్ష్మమ్మకు 7,000 వేల రూపాయలు, ఎన్ పాండారమ్మకు 25,000 రూపాయల విలువ గల చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, కోరే బిక్షపతి, భాష బోయిన ఉప్పలయ్య, యాస ఇంద్రారెడ్డి, యాస కవిత ఆయా గ్రామాల సర్పంచులు ఘనగాని మాధవి మల్లేశం గౌడ్, సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, తవిటి లక్ష్మి వెంకటేశ్వర్లు, గొడ్డేటి శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, వెంకటరెడ్డి, పాశం ప్రభాకర్ రెడ్డి,మజ్జిగ రాంబాబు,గట్టు అశోక్, వెంకన్న, నరసింహ, మణికుమార్, జక్క మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన ఫోటోగ్రాఫర్ కుటుంబాలకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేత

కోదాడ, మార్చి 28 (మనం న్యూస్): కోదాడకు చెందిన నారపరాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య ఎన్నారై ఈరోజు రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు గతంలో చనిపోయిన కొప్పుల కృష్ణారెడ్డి వెల్దినేని ప్రకాష్ కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున కోదాడకు చెందిన ఫోటోగ్రాఫర్ల చేతుల మీదుగా భవాని నగర్ లో గల పింగళి అమూల్య వీధిలో అందించడం జరిగినది కోదాడలో ఫోటోగ్రాఫర్ గ వృత్తిలో పనిచేసి అమెరికాలో స్థిరపడిన నరపురాజు లక్ష్మీనారాయణ అప్పట్లో తన తోటి ఫోటోగ్రాఫర్లు గా పనిచేసి చనిపోయిన కుటుంబాలకు 20వేల రూపాయలు అందజేసి వారి కుటుంబాలకు చేయూత నిచ్చారు ప్రతి సంవత్సరం ఇదేవిధంగా కొంతమందికి ఆర్థిక సాయం అందజేస్తూ ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టేవారు.తల్లిదండ్రులను కొడుకులు బిడ్డలు చూడలేని ఈ రోజులలో మా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన లక్ష్మీనారాయణ పింగళి అమూల్య కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరు బసవయ్య,దారాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు కంపాక్స్ బాక్స్‌లు పంపిణీ

హాలియా, మార్చి 28 (మనం న్యూస్): హాలియా మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా కేసి యూత్ ఆధ్వర్యంలో ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు డీఈఈ గారు కంపాస్ బాక్స్, లాంగ్ స్కేల్, పెన్స్ అందించటం జరిగింది.ఆం జనేయులు డీఈఈ గారు మాట్లాడుతూ, విద్యార్థులందరూ మంచిగా చదివి పరీక్షలు రాయాలి,అలాగే చదువుతోనే అన్ని సాధించ గల్గుతామని తెలిపారు.నల్గొండ సుధాకర్ గారు (సోదరుడు)కేసియూత్ సభ్యులు శివ, మణికంఠ, సాయి, పవన్, రాజేష్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ కుట్టుటకు దరఖాస్తులు స్వీకరణ

వీణవంక, మార్చి 28, (మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని మోడల్‌స్కూల్ లో చదువుతున్న 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికిరెండు జతల స్కూల్ యూనిఫామ్ కుట్టుటకు దరఖాస్తులు స్వీకరించబడుచున్నవని ఇందుకు మహిళాస్వయంశక్తి సంఘాలు, మేరు కుల వృత్తి సంఘాల వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత ఇవ్వబడునని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ డా।। ఎ. వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి తరలిరండి

వీణవంక, మార్చి 28, (మనం న్యూస్): మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 30న శ్రీరామనవమిపండుగను పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం శ్రీరామనవమి రోజున గ్రామంలో స్వామివారికళ్యాణం నిర్వహిస్తున్నామని గ్రామస్థులతో పాటు వివిధ ప్రాంతాల్లో సిర్థపడ్డ గ్రామవాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కోల్ బంకర్ ను ప్రారంభించిన జిఎం నారాయణ



గోదావరిఖని, మార్చి 28, (మనం న్యూస్): జిడికే 1 అండ్ 3 ఇంక్లైన్ వద్ద 45 టన్నుల సామర్థ్యం గల కోల్ బంకర్‌ను ఆర్జీ వన్ జీఎం కె.నారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనులలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును సాధ్యమైనంత త్వరగా రవాణా చేసినప్పుడే కంపెనీకి లాభాలు వస్తాయని అన్నారు.గనిలో ఉత్పత్తి అయిన బొగ్గును తరలించుటకు ఈ 45 టన్నుల సామర్థ్యం గల కోల్ బంకర్ ను ప్రారంభించామని తెలిపారు. 1 అండ్ 3 ఇంక్లైన్ నుండి వచ్చు రౌండ్ కోల్‌ను లారీల ద్వారా సిఎస్ పికి తరలించటం జరుగుతుందని తెలిపారు. ఈ బంకర్ నిర్మాణం వలన బొగ్గు తరలింపు సులభం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఏఐ ప్రసిడెంట్ పోనోగోటి శ్రీనివాస్, ఎస్ఓటు జీఎం ఎం.రామ్ మోహన్, 1 గ్రూప్ ఏజెంట్ బానోతు సైదులు,మేనేజర్ రమేశ్ బాబు, ఏజీఎం ఫైనాన్స్ రామ కృష్ణ, ఏజీఎం ఐఈడి ఆంజనేయులు, డీజీఎం సివిల్ నవిన్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ మధన్ మోహన్, సర్వే అధికారి ప్రభాకర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, సీనియర్ పిఓ బంగారు సారంగ పాణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



కొత్తపల్లి, మార్చి 28, (మనం న్యూస్): కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రెడ్డవేణి మధు ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం బావుపేట గ్రామములో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు . ఈ శిబిరంలో మండల పశు వైద్యాధికారి రామకృష్ణ బృందం పశువులకు పరీక్షలు చేసి వ్యాధి నివారణకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు చేసిన మందులను పశువుల పెంపకం దారులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పశువులకు సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు మాట్లాడుతూ రైతులు పశు వైద్యులు సూచించిన విషయాలతో తమ పశువులకు కలిగే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తతతో ఉండడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంఎంపి పిల్లి శ్రీలత మహేష్, జడ్పీటీసీ పిట్టల కరుణ రవీందర్, గ్రామ సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎంపీటీసీ దావ కమలా మనోహర్, చింతకుంట ఎంపీటీసీ తిరుపతి నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు షరీఫ్, బోనాల జనార్దన్,గంగాధర లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పెంచాల శ్రీలత తిరుపతి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెరుక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పెంచాల అంజనేయులు వార్డ్ సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



సిరిసిల్లటౌన్, మార్చి 28, (మనం న్యూస్): మున్సిపల్ కార్మికులకు రావలసిన 8 నెలల పెరిగిన పిఆర్సి బకాయిలను వెంటనే అందించాలని , విలీన గ్రామాలకు సంబంధించిన కార్మికుల మూడు సంవత్సరాలకు సంబంధించిన పిఎఫ్ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మున్సిపల్ సానిటేషన్ , కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పిల్లల భవితవ్యం కోసమే మన ఊరు.. మన బడి..

- రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్



గోదావరిఖని, మార్చి 28 (మనం న్యూస్): రాష్ట్రంలో పేద పిల్లల బంగారు భవిష్యత్తు కోసమే ముఖ్యమంత్రి కెసిఆర్ మన బడి మన ఊరు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం అంతర్గాం మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు గదులను ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదింటి పిల్లల బంగారు భవితవ్యం కోసం కార్పొరేట్ పాఠశాలలో నెలకొన్న వాతావరణాన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

కార్పొరేట్ పాఠశాల లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రణాళికను రూపొందిస్తున్నారని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సుమారుగా 7లక్షల రూపాయల వ్యయంతో ఈ పాఠశాలలో అనేకమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ గొప్ప సంకల్పంతో రాష్ట్రంలో 300లకు పైగా గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు ఆముల నారాయణ, ఎంఈఓ లక్ష్మి, ఎంపిపి దుర్గం విజయ, వైస్ ఎంపిపి మట్ట లక్ష్మి, సర్పంచ్ కుర్ర వెంకటమ్మ, మండల అధ్యక్షులు తిరుపతి నాయక్, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు మాదాసు, అరవింద్, ఈదునూరి శ్రీకాంత్, కోల సంతోష్, దొమ్మిటి వాసు తదితరులు పాల్గొన్నారు.

# బంధం, అనుబంధాల 'బలగం'

- మానవసంబంధాలను సహజంగా ఆవిష్కరించిన గొప్పసినిమా ''బలగం''
- తెలంగాణపల్లెల్లో ప్రతీ గడపల్లో ఉండే నిజమైన సంఘటనలను మన కళ్ళకు కట్టేలా చూపించిన సినిమా
- బ్రతికున్నప్పుడు మనకు బంధం అనుబంధాల విలువ తెలియదు





చిగురుమామిడి, మార్చి 28, (మనం న్యూస్): మనుష్యులు బ్రతికున్నప్పుడు బంధం అనుబంధాల విలువ తెలియదు... ముస లోళ్లయ్యాక కనీసం గంజి నీళ్లు పొయ్యరు కానీ ప్రాణం పోయాక కాకికి మాత్రం గొప్పగా ఆహారం పెడుతారు. ఇష్టమైనవని రొట్టెలు, పూరీలు వంటి పిండివంటలు,స్వీట్లు,చికెన్, చేపలువండి,విలువైన మద్యం ,మటన్ వంటివి మహాగొప్పగా పెడుతారు. కానీ మనిషికి తృప్తి ,ఆనందం లభించేది ఇవి పెట్టడం వల్ల కాదు మానవసంబంధాలే అని, పెట్టిన తరువాత కాకి ముట్టకుండా వాళ్ల కొడుకులు బిడ్డలు కలిసాకే'' కాకి'' ముట్టిన ''కొమురయ్య''కథ . నేడు ప్రతీ పల్లెలో దాదాపు ప్రతీ ఇంట్లో ప్రతి పెద్దోళ్లగాధ ...

''తోడబుట్టిన బంధం'' ఎన్ని జన్మలెత్తిన దొరకదు.ఒక తల్లికి పుట్టి పిల్లలుగా ఉన్నప్పుడు కలిసి మెలసి ప్రణంగా బ్రతికినా అన్న దమ్ములు, అక్కచెల్లెల్లు, అక్కతమ్ముళ్లు, అన్నచెల్లెల్లు ... వారు పెద్దవాళ్లు అయి పెళ్లిల్లు అవగానే ప్రతి చిన్న చిన్న విషయాలకు నేను,నాది,నాకు,నీకు, నావాళ్లు,నీవాళ్లు అంటూ డబ్బు పంపకాలు, సంవత్సరాలకు సంవత్సరాలు కోపతాపాలు పెంచుకొని స్వంత అన్నదమ్ములు, అక్కచెల్లెల్లు అక్కతమ్ముళ్లు అన్నచెల్లెల్లు, హద్దులు గీసుకొని మరీ పంతంగా బ్రతుకుతున్నారు. నేడు''బలగం''సినిమాలో మూలుగు బొక్క వల్ల వచ్చిన పంచాయతీ 20ఏళ్లు లచ్చవ్వను తన తల్లిగారింటికి దూరం చేసింది. తన చెల్లిపై ప్రేమ ఉన్నా బావపై ఉన్న కోపంతో ప్రేమను అణచివేసుకొని మనసులో దుఖించిన ''ఐలయ్యలు ఎందరో.. ఈ సినిమాలో ఒక్కో పాత్ర ఒక్కో అద్భుతం. మానవ సంబంధాలు, అనుబంధాల విలువలు కోల్పోయిన జీవితం దర్శకుడు చూపించిన విధానం అద్భుతం.భార్యకు భయపడే మొగుడిగా, ఇటు అన్నబంధం వీడలేక సతమతమవుతూ అలాగే ''దయగల పెద్ద కొడుకా ఐలన్న'' అంటూ సినిమా చివర్లో కన్నీళ్లు పెట్టించిన బుడుగజంగాల కళాకారులు. ఊరు పల్లెటూరు అంటూ బలరామనర్సయో అంటూ చావు ఊరేగింపును కూడా పండగలా చేసి చూపించిన మంచి సినిమా.ఇలాంటి మానవసంబంధాలు, అనుబంధాల విలువలు పెంపొందించే సినిమాలు మళ్ళీ మళ్లీ రావల్సిందేనని ప్రజలు కోరుకుంటున్నారు. కఠినాత్ములకు కూడా కన్నీళ్లు తెప్పించిన సినిమా ''బలగం'' సిరిసిల్ల ''వెల్దండి వేణు'' దర్శకత్వంలో వచ్చిన మానవసంబంధాలు అర్థం చెప్పిన సినిమా బలగం. ఈ సినిమా చూసి కొంత మంది అయినా మారి వారి కుటుంబ బంధాలకు విలువను ఇచ్చి సుఖసంతోషాలతోగడపాలని, ఎటువంటి బేషజాలు లేకుండా అందరూ కలిసిమెలసి ఉండి వారికి జన్మనిచ్చిన తల్లిదండ్రుల యోగక్షేమాలను చూస్తూ ఉన్నంతలో తృప్తిగా జీవించాలని కోరుకుంటున్నారు.

## ఒకే కాన్పులో నలుగురు శిశువులు జననం

- పీపుల్స్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స



రాజన్న సిరిసిల్ల, మార్చి 28, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పీపుల్స్ హాస్పిటల్ వైద్యులు మంగళవారం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ కు చెందిన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించగా ఒకే కాన్పులో నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. సముద్రలింగాపూర్‌కు చెందిన గొట్టిముక్కుల లావణ్య అనే మహిళ రెండవ కాన్పు కోసం ముస్తాబాద్ మండల కేంద్రంలోని పీపుల్స్ హాస్పిటల్ లో చేరింది. ప్రముఖ వైద్యులు డాక్టర్ చింతోజు శంకర్ ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం శస్త్ర చికిత్స చేయగా, ముగ్గురు మగ శిశువులు, ఒక ఆడ శిశువు జన్మించారు. నలుగురు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనంతరం వారిని చికిత్స నిమిత్తం సిద్దిపేట పిల్లల ఆసుపత్రికి పంపించినట్లు డాక్టర్ శంకర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లావణ్య తొమ్మిది సంవత్సరాల క్రితం బాబు జన్మించాడని అనంతరం ఈ మధ్యకాలంలో దూరపు కాన్పు వారికి కలిగిందని, ఇట్టి కాన్పులో నలుగురు శిశువులు జన్మించడం అరుదైన విషయమన్నారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ తేజస్విన్, డాక్టర్ అఖిల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె స్వరూపకు జాతీయస్థాయి ఉగాది మగువ అవార్డు



శంకరపట్నం, మార్చి 28, (మనం న్యూస్): హనుమకొండ జిల్లా పరకాలలో క్రాంతి జ్యోతి మహిళ సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఉగాది పురస్కారాల్లో శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన, కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప కు, జాతీయస్థాయి ఉగాది మగువ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పల్లె స్వరూప మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆమె సేవలను గుర్తించి అవార్డు రావడంతో తమకు మరింత బాధ్యత పెరిగిందని ఇకముందు మహిళ సాధికారతకు మరింత కృషి చేస్తానని తమకు అవార్డు అందజేసిన క్రాంతి జ్యోతి మహిళ సాధికారత స్వచ్ఛంద సేవ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ.. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బహిరంగ సభ



జమ్మికుంట, మార్చి 28 (మనం న్యూస్): రైల్వే కార్మికులకు ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సింహ గర్జన పేరుతో జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రాంగణం లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ సి హెచ్ శంకర్ రావు యూనియన్ అధ్యక్షులు కాలువ శ్రీనివాస్ ఇతర జోనల్ నాయకులు సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి పిల్లలమర్రి రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్‌లోని అన్ని విభాగాలకు శాఖలకు చెందిన రైల్వే కార్మికులు ఆయనకు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిహెచ్.శంకర్ రావు మాట్లాడుతూ రైల్వేలో ప్రైవేటీకరణ నిలిపి వేయాలని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ఖాళీలను వెంటనే భర్తీ చేసి పనిభారాన్ని తగ్గించాలని, కార్మికులకు మౌలిక సదుపాయాల కల్పన లో నిర్లక్ష్య ధోరణి విడనాడాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటలు చేస్తామని హెచ్చరించారు. హక్కుల సాధన కోసం కార్మికులంతా సంగటితం కావలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి పిల్లలమర్రి రవీందర్, సికింద్రాబాద్ డివిజనల్ పరిధిలోని జోనల్ కార్యదర్శి, డివిజనల్ కార్యదర్శులతోపాటు జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ వి. రాజయ్య, కార్యదర్శి బి శ్రీనివాస్, క్రాంతి కుమార్, సాంబరాజు, జె మహేష్, జి స్వప్న, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులను అందించిన సర్పంచ్ శ్రీలత



ఇల్లందకుంట, మార్చి 28 (మనం న్యూస్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి మంగళవారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు సాగాలని. తల్లి తండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, వేణు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పెద్దపల్లి



## పత్తి మార్కెట్‌ను సందర్శించిన జడ్పీ సీఈవో

జమ్మికుంట, మార్చి 28, (మనం న్యూస్): జమ్మికుంట పత్తి మార్కెట్ ను కరీంనగర్ జడ్పీ సీఈవో ప్రియాంక మంగళవారం సందర్శించారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పద్మావతితో కలిసి పత్తి మార్కెట్ యార్డులో సందర్శించి పత్తి వేలం పాటను పరిశీలించారు. అనంతరం యార్డులోని రైతులతో మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని నేరుగా మార్కెట్ యార్డ్ కు తీసుకుని వచ్చి మంచి ధరలను పొందాలని సూచించారు. మార్కెట్లో జరిగే క్రయ విక్రయాలగురించి మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి నాయక్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మంచి ధరను పొందాలని రైతులకు సూచించారు. తెలంగాణలోని అతిపెద్ద వ్యవసాయ పత్తి మార్కెట్ జమ్మికుంటకు మంచి పేరు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, పత్తి వ్యాపారస్తులు, అడ్తి వ్యాపారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పోషక ఆహారంపై అవగాహన



పెద్దపల్లి, మార్చి 28, (మనం ప్రతినిధి): పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామంలోఅంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం పిల్లల పెరుగుదలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ,పోషణ పక్షోత్సవాలలో భాగంగా షోషకాహారం మరియు చిరుధాన్యాలపై, వాటి ప్రాముఖ్యతపై తల్లులకు కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య, పెద్దపల్లి ప్రాజెక్టు సీ.డి.పీ.వో కవిత, సూపర్‌వైజర్ ప్రేమలత, అంగన్‌వాడి టీచర్లు కనకలక్ష్మి, స్వరూప, స్వప్న, స్వరూప, సుమలత, అంజలి, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ కుమార్, ఆశావర్కర్ , అంగన్‌వాడి ఆయాలు, తల్లులు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా పోటీలలో గాయత్రి విద్యార్థి ప్రథమ స్థానం

- విద్యార్థిని అభినందించిన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్




పెద్దపల్లి, మార్చి 28, (మనం ప్రతినిధి): సీనియర్ జాతీయస్థాయి క్రీడా పోటీలలో పెద్దపల్లి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థి బాలసాని శ్రీకాంత్ గతనెల 11,12వ తేదీలలో గోవాలోని మాడ్‌గోన్ ప్రాంతంలో జరిగిన ఆలిండియా స్పోర్ట్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ (లాంగ్‌జంప్) పోటీలలో శ్రీకాంత్ ప్రథమ స్థానం సాధించాడు. తమ కళాశాల నుండి జాతీయ స్థాయిలో క్రీడా పోటీలలో ప్రథమ స్థానం సాధించినందుకు యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఈపోటీలలో ప్రథమ స్థానం సాధించిన శ్రీకాంత్‌ను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవిందర్, ఆధ్యాపకులు అభినందించారు.

## పౌర హక్కుల దినోత్సవాన్ని జీవో ప్రకారం నిర్వహించాలి

- జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు



తిమ్మాపూర్, మార్చి 28 (మనం న్యూస్): ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిర్వహిస్తూ, అధికారులు, ప్రజాప్రతినిధులంతా తప్పనిసరిగా హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు మాట్లాడుతూ జీవోను పకడ్బందీగా అమలు చేయకుండా సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా జరుపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, పాలక వర్గ సభ్యులు, దేవాదాయ శాఖ, సంక్షేమ శాఖ అధికారులు గ్రామంలోని సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు, ఉపాధ్యాయులు ఇతర ప్రభావశీలులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని కోరారు. దినోత్సవ నిర్వహణ సందర్భంగా తహసీల్దార్‌లు ఎవరికి సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల కార్యక్రమం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు మేడి మహేష్, మాల మహా నాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ,తాళ్ల వెంకటేష్ జిల్లా కన్వీనర్ కాడే శంకర్, కో కన్వీనర్ దామెర సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

## కౌన్సిలర్లు అధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

వనపర్తి ప్రతినిధి మార్చ్ 28 (మనం న్యూస్): వనపర్తి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కౌన్సిలర్లు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం తరుణి బంక్విట్ హాల్లో వనపర్తి మున్సిపాలిటీ 202324 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ను రూపొందించేందుకు ప్రత్యేక సమావేశం మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అధ్యక్షతన నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2023-24ఆర్థిక సంవత్సరనికి వనపర్తి మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్ అధికారులు 2023-24సంవత్సరనికి బడ్జెట్ అంచనా ఆదాయం, వ్యయం పై రూపుందించిన నివేదికను సభ్యులకు చదివి వినిపించారు ఈ




సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ బడ్జెట్ ద్వారా పట్టణం మరింత అభివృద్ధి చెందాలని కోరారు . ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులను అభినందించారు. వారానికోమారు మున్సిపాలిటీ అభివృద్ధిపై రివ్యూ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తేది: 01-04-2022 నాటి ప్రారంభ నిల్వ324.28 2022-23 సం.లో సవరణ అంచనా సాధారణ ఆదాయము మొత్తం 2022-23 సం.లో సవరణ అంచనా సాధారణ ఖర్చు రూ.1480.81 లక్షలు రూ.1805.09 లక్షలు, 1551.78 31.03.2013 నాటికి ఉండబడు అంచనా నిల్వ మొత్తం రూ.253.31 లక్షలు. 01.04.2023 నాటికి అంచనా ప్రారంభ నిల్వ 253.31 లో అంచనా సాధారణ ఆదాయము 16.50లక్షలు రూ.1839.81 లక్షలు, 2023-24 సం.లో అంచనా సాధారణ వ్యయము (-) రూ.8.86 లక్షలు 31.03.2024 నాటికీ ఉండబడు అంచనా మిగులు బడ్జెట్ రూ.3.95 లక్షలు, మరియు 2024 సం.లో అంచనా క్యాపిటల్ ఆదాయ వ్యయములు : రూ.773.47 లక్షలు, డిపాజిట్లు మరియు అప్పులు రూ.26.00 లక్షలు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కమిషనర్ విక్రమ్సింహారెడ్డి, కౌన్సిలర్లు జిల్లా పౌరా సంబంధాల అధికారి రషీద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలు సీజ్



ములకలపల్లి, మార్చి 28 (మనం న్యూస్) : మండల పరిధిలోని గుర్రాలకుంట సమీపంలోని మొర్రేడు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 11 వాహనాలను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..సోమవారం రాత్రి మొర్రేడు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 10 ట్రాక్టర్లు, ఒక లారీని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.అనంతరం కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు తెలిపారు.

## వాలీబాల్ కిట్ అందించిన పరికపల్లి



కొణిజర్ల, మార్చి 28 (మనం న్యూస్): కొణిజర్ల మండలం,పెద్దమనగాల గ్రామానికి చెందిన మదర్ తెరిసా యూత్ సభ్యులకు మంగళవారం పొంగులేటి సైన్యం నాయకులు, సర్పంచ్ పరికిపల్లి శ్రీనివాసరావు వాలీబాల్ కిట్ ను ఉచితంగా అందించినారు.ఈ సందర్భంగా సర్పంచ్ పరికపల్లి మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలని ఆటలతో మానసిక ఉల్లాసంతోపాటు మంచి ఆరోగ్యాన్ని సొంత చేసుకోవచ్చని చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని యువత రాజకీయాల్లోకి రావాలని కొరినారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు తలారి చందు, తలారి గోపయ్య,డేగల కిరణ్, బైరం అశోక్,పాల్గొన్నారు.

## జన చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలి: డివైఎఫ్ఐ



మధిర,మార్చి 28 (మనం న్యూస్):మధిర మండలం దెందుకూరు గ్రామంలో వివిధ ప్రజాసంఘాల సమావేశౌ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వూట్ల శంకర్ రావు అధ్యక్షతన జరగింది.ఈ సమావేశంలో మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బృందాలుగా ఈనెల 17 నుండి కొనసాగుతున్న జన చైతన్య యాత్ర 29న హైదరాబాద్ లో ఇందిరాపార్క్ లో భారీ బహిరంగ సభ తో ముగుస్తుందని, ఈ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ ప్రకాష్ కరత్ హాజరవుతున్నారని అన్నారు.దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, దేశ వినాశకార ప్రమాదకర మతోన్మాద విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సాగిన ఈ జన చైతన్య యాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, పోరాటాల పురిటిగడ్డ తెలంగాణలో మతోన్మాద రాజకీయాలకు చోటు లేదని వివిధ పోరాట, లౌకిక పార్టీలు వివిధ ప్రజా సంఘాలు సంఘీభావంతో మద్దతు తెలిపాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అల్లూరి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు మధు, గోపి లక్ష్మణ్ ఉదయ్ కిరణ్, ఆనంద్ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో అధిక ఉష్ణోగ్రతలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి): మండువేసవిలో అధిక ఉష్ణోగ్రతలకు ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అధికా రులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు .మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో వేసవిలో అధిక ఉష్ణోగ్రతల పట్ల తీసుకుని చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని కల్పిస్తూ త్రాగునీరు సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి అయినా ఆశాలతో ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని పరీక్షింప చేయాలన్నారు.రైతులు తమ పంట చేలల్లో చెత్తను తగలబెట్టకుండా ఈ వ్యవసాయ అధికారులు అవగాహన పరచాలన్నారు హరితహారం లో మొక్కలు కాలిపోతే నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుందన్నారు.మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో మార్కెట్లలో తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు అధికారులు గానీ ఉద్యోగులు గాని వేసవిలో క్షేత్రస్థాయిలో పర్యటించరాదని సూచిస్తూ ఉదయమే వెళ్లాలన్నారు పశువులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు పారిశుద్ధ్య కార్మికులు కూడా మండుటెండలో పని చేయించరాదని పని వేళలు మార్పు చేయాలని అధికారులకు సూచించారు డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని 60 సంవత్సరముల దాటిన వారికి త్వరితగతిన వైద్యం



అందించి పంపాలన్నారు వసతి గృహాలలో వేసవి ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను ఆరుబయట తిరగనీయరాదన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు వేసవిలో కాలువలను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.వేసవిలో ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఫైర్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని ఫోన్ కాల్స్ కు స్పందించాలన్నారు.త్రాగునీటి కొరత రానీయరాదని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ జెడ్పి సీఈవో రమాదేవి పిడి డిఆర్డిఏ సన్యాసయ్య ఆర్డీవోలు కొమరయ్య రమేష్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## విద్యార్థులకు డిజిటల్ సేవలపై అవగాహన



డోర్నకల్, మార్చి 28 (మనం న్యూస్) : ప్రపంచ దేశాలు డిజిటల్ రంగం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు డిజిటల్ సేవలు విద్యార్థులను ఆదర్శవంతులుగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ అకాడమీ కిసాన్ పరివార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో డిజిటల్ అకాడమీ కిసాన్ పరివార్ సంస్థ ఎండి భూపాల్ నాయక్, సోమవారం డోర్నకల్ మండల మున్సిపల్ కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో ఏర్పాటు చేసుకున్న సమావేశం లో కిసాన్ పరివార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భూపాల్ నాయక్ మాట్లాడుతూ డిజిటల్ అకాడమీ ద్వారా ప్రతి పాఠశాల నుంచి గ్రామ, మండల,జిల్లా,నగర స్థాయి వరకు విద్యార్థులను డిజిటల్ అవగాహన కల్పిస్తామన్నారు. మహబూబాబాద్ జిల్లా,డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని డౌన్ టౌన్ లో ఉన్న బ్రిలియంట్ స్కూల్ పాఠశాల ఆవరణంలో ఇన్స్టిట్యూడ్ ఎండి భూపాల్ నాయక్ సోమవారం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో విద్యార్థులు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్ పై అవగాహన కల్పించి ఉన్నత చదువులు చదివేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, మంచి విద్య, పోషకాహారం, పోషకాహారలోపాల గురించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గాను కిసాన్ పరివార సంస్థ స్కాలర్షిప్ ప్రధానం చేస్తున్నట్లు కిసాన్ పరివార ఆర్గనైజర్ జిల్లా వ్యాప్తంగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఎండి భూపాల్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఓ. అచ్యుత రావు, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర్ బేగం, స్వామీజీ రాజు,ఇస్తా సొసైటీమేనేజర్ తనుశ్రీ, కిసాన్ పరివార సంస్థ మేనేజర్లు కిరణ్ ,రాజ్ కుమార్, అగ్రికల్చర్ ట్రైనిస్ లు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు: కలెక్టర్



మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి):జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ విషయంలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్లు 9849761012 కు గాని 7995087625 కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఎంత ఉన్నతమైనదని గ్రహించాలన్నారు.పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విధంగా డ్యూయల్ డెస్కు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.తెలుగు హిందీ మ్యాథ్స్ సోషల్ సబ్జెక్టులకు 30 నిమిషముల ముందుగా ఆబ్జెక్టివ్ ఇవ్వబడుతుందని, ఇంగ్లీష్ పేపర్ కు మాత్రం పేపర్ తోనే ఆబ్జెక్ట్ ఇవ్వబడుతుందని, ఫిజికల్ సైన్స్ బయాలజికల్ సైన్స్ పేపర్లకు ఆబ్జెక్టివ్ల 15 నిమిషంలో ముందుగా ఇవ్వబడుతుందని ఇట్టి మార్పులు విద్యార్థులు అందరూ గమనించాలని కలెక్టర్ కోరారు. అలాగే విద్యార్థులు కూడా గతంలో 11 పేపర్లతో 11 రోజులు పరీక్షలు జరిగేవని ప్రస్తుతం 6 పేపర్లతోటే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తూ పరీక్షల పట్ల అవగాహన పొందాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు అనుమతించబడవని తెలియజేశారు.

# వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలి

## జిల్లా సర్వసభ్య సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లాపరిషత్ చైర్మన్

ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) : మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు అధ్యక్షతన సాదారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్రావు అకాల వర్షాల వల్ల పంటనష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ఒక్కో ఎకరానికి 10 వేల రూపాయలను పునరావసం క్రింద అందించేందుకు ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో అంశాన్ని ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాలకు జిల్లా స్థాయి అదికారులందరూ హాజరు కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు తెలిపారు. పలు మండలాల్లో ప్రజాప్రతినిధులు త్రాగీనీటి సమస్య ఉందని సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాదానమిస్తూ వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఆయా మండలాల అధికారులు, ప్రజా ప్రతినిదులు సమన్వయంతో సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కంటి వెలుగు కార్యక్రమం, ఆరోగ్య మహిళా కేంద్రాల్లో అందించే వైద్యసేవలపై నివేదికను వివరించారు. జిల్లాలో ఒక కరోనా కేసు నమోదు అవ్వడం



జరిగిందని, దీనిపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కరోనా పేషెంట్కు ప్రత్యేక వార్డులో చికిత్స అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇంకా సబ్ సెంటర్లు ఎక్కడ అవసరమున్నది గౌరవ సభ్యులు ప్రతిపాదించినచో ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుంన్నారు. పంక్షేమ శాఖ అధికారి మహిళాభివృద్ధి, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని ఏడు ఐ.సి.డి.యస్ ప్రాజెక్టులలో 1605 మెయిన్ మరియు (235) మిని మొత్తం 1840 అంగన్వాడీ కేంద్రములు నిర్వహించబడుతున్నాయని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం బాలామృతం కోడి గ్రుడ్లు, మధ్యాహ్నం సంపూర్ణ భోజనం అంగన్వాడి కేంద్రంలో అందించడం జరుగుతున్నదని మహిళా సంక్షేమ అధికారి నివేదిక వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామాణ ఉపాధి హామీ పథకము క్రింద 2022-23 ఆర్థిక సంవత్సరమునకు 81.16 లక్షల పనిదినములతో రూ.347.37 కోట్లతో లేబర్ బడ్జెట్ను శ్రీయుత కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ వారు లక్ష్యముగా ఇవ్వడం జరిగిందని 3,03,797 కుటుంబాలలోని 6,44,673 మందికి జాబ్కార్డులు జారీచేయడం జరిగిందన్నారు.

దీనికి గాను రూ.115.13 కోట్లు ఖర్చుచేయడం జరిగింద న్నారు. ఒక కుటుంబానికి సరాసరి 39 రోజులు పనులు కల్పించడం జరిగిందని వివరించారు. అర్హత కలిగిన వారికి ఆసరా పింక్షన్లపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాదానమిస్తూ సుమారు 6 వందల దరఖాస్తుల్లో ఈ.కె.వై.సి సమస్య ఉన్నట్లు ఆధార్ అప్డేట్, ఐరిస్ రెండు సరిచేయాల్సి ఉందన్నారు. త్వరితగతిన సరిచేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.ఆప్పారావు, విద్యుత్, వైద్య ఆరోగ్య, సంక్షేమ, మిషన్ భగీరథ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల జిల్లా అధికారులు, జడ్పీటిసీలు, ఎం.పి.పిలు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ గద్వాల-కల్వకుర్తి

## అదనపు కలెక్టర్‌ను సన్మానించిన సాహితి కళావేదిక



వనపర్తి ప్రతినిధి మార్చ్28 (మనం న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో ని అదనపు కలెక్టర్ కార్యాలయం లో సోమవారం ప్రపంచ రంగస్థలం దినోత్సవం సందర్భంగా సాహితి కళా వేదిక ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనపర్తి సాహితి కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ కళాకారుల కుటుంబం నేపథ్యం వున్నా అదనపు కలెక్టర్ వద్యా సంగీత కళాకారుడిగా దేశ విదేశాలలో ఎన్నో సంగీత కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.ప్రజా ప్రతినిధులు,సుప్రసిద్ధ కళాకారులూ అయన ప్రతిభను ప్రశంసిస్తూ సన్మానం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని ఒక పదవికి అందులో ఉన్నంత కాలం గుర్తింపు ఉంటుందని కానీ కళాకారుడికి జీవితమంతా సమున్నతమైన గౌరవం, గుర్తింపు ఉంటుందని చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రతిభ గల కళాకారులూ వున్నారని వారు కృషి తో తమ తమ కళలలో రానించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కందురు నారాయణ రెడ్డి, జానజ్వల,బైరోజు చంద్ర శేఖర్, డాక్టర్ శ్యామ్ సుందర్,పోల్కంపల్లి సుజాత,బండారు శ్రీనివాసులు, గుడిసె శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వల్లనే సంపూర్ణ ఆరోగ్యం

### అడిషన్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ మిల్లెట్స్ పై అవగాహన కార్యక్రమం



పెద్దవంగర, మార్చి 28 (మనం న్యూస్) : మానవులకు చిరుధా న్యాల వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వ రి అన్నారు, మంగళవా రం రోజున మండలం లోని చిట్యాల రైతు వేదికలో సొసైటీ ఫర్ లక్ష్యం సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వ ర్యంలో నాబార్డ్ వారి సహకారంతో వాల్యూ ఎడిషన్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ మిల్లెట్స్ పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ప్రతి ఒక్కరు ఆహారంగా తీసుకోవాలని, మానవ జీవితానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని, ఆరోగ్యకరమైన మానవ జీవితాన్ని గడపాలంటే ఈ చిరుధాన్యాలను కచ్చితంగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, ఏపిఎం నరేంద్ర కుమార్, లక్ష్యం సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ శేఖర్, సీఈవో లత, సైంటిస్ట్ స్వరూప, సీసీ సుధాకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ

### ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్త కుటుంబానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం

వరంగల్ మడికొండ, మార్చి 28, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 45 వ డివిజన్ తరా లపల్లి గ్రామానికి చెందిన రాముల రవి ప్రమాదవ శాత్తు మరణించారు. బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వీరికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్య క్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి బా ధిత కుటుంబ సభ్యులైన రాముల రేణుక కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా క్రియాశీల సభ్యత్వం ద్వారా 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్ కి, ముఖ్యమంత్రి కేసీఆర్ కి బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పేరాల విశ్వనాథ్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 20 వేల రూపాయల విలువగల చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరే టర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాముతండా గ్రామంలో మహిళా శిశు మహోత్సవాలు

### సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ పోషణ పక్షం కార్యక్రమం



డోర్నకల్, మార్చి 28 (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసుకున్న పోషణ పక్షం కార్యక్రమం ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండు ఉండగా అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవంలో భాగంగా డోర్నకల్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్ కందిరాజు నీరజ రాణి అధ్యక్షతన ఉయ్యాలవాడ సెక్టార్ రాము తండా జీ. బి. డోర్నకల్ మండల కేంద్రంలోని రాము తండా గ్రామపంచాయతీ( జీ.బి) లో నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్ హాజరై నేటి సమాజంలో ప్రతి ఒకరికి ఆహారంలో చిరుధాన్యాలు తినడం ఎంతో ముఖ్యమైనదని అన్ని రకాల చిరుధాన్యాలను సమపాలలో కలిపి ఉదయం సాయంత్రం కొన్ని చిరుధాన్యాలను మొలకెత్తించి గింజలుగా తినడం వలన శరీరానికి అన్ని రకాల విటమిన్సులు, ప్రోటీన్లు సమపాలలో కలిసి ఉంటారని అన్నారు. అనంతరం నవజాత శిశువుకు అన్న ప్రసన్న వేడుక ఘనంగా నిర్వహించారు నునావత్ అనిల్ వైఫ్ ఆఫ్ సుమ, నునావత్ శిరీష వైఫ్ ఆఫ్ శంకర్ ,లూనావత్ అఖిల వైఫ్ ఆఫ్ శంకర్, శిశువులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కందిరాజు నీరజారాణి, రాము తండా గ్రామ సర్పంచ్ బద్రు నాయక్, గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్ , ఉపసర్పంచ్ సోమల నాయక్, రాయల ఉషారాణి గుగులో తండా అంగన్వాడి ఉపాధ్యాయురాలు, తడారి పుష్పలత బట్టు తండా అంగన్వాడి ఉపాధ్యాయురాలు, అజ్మీర శ్రీదేవి రాము తండా అంగన్వాడి ఉపాధ్యాయురాలు, అన్నెపతి సత్యవతి లకవ తండా ఉపాధ్యాయురాలు, రాము తండా ఏ.ఎన్.ఎం. మొదర బోయిన రమాదేవి, ఆశవర్కర్ బట్టు జ్యోతి, లావుడియా సోనీ ఆయా కమలి ఆయా మక్కి ఆయా భూక్య బిఖ్య సిబ్బంది మహిళలు పిల్లలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఇల్లందు జగదాంబ సెంటర్‌లో సంకల్ప సత్యాగ్రహ దీక్ష

- త్వరలో బిజెపిని బొంద పెట్టే రోజులు దగ్గరపడ్డాయి
- పిసిసి జనరల్ సెక్రెటరీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి.
- మండల అధ్యక్షులకు నిమ్మరసం ఇచ్చి ధీక్ష విరమింపచేసిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి



ఇల్లందు, మార్చి 28 (మనం న్యూస్): ఇల్లందు జగదాంబ సెంటర్ లో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ , తెలంగాణ రాష్ట కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు,వయనాడ్ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై పార్లమెంట్ సభ్యత్వం అనర్హత వేటుకు నిరసనగా ఇల్లందు నియోజకవర్గ కేంద్రం జగదాంబ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సంకల్ప సత్యగ్రహ ధీక్ష లో తెలంగాణ రాష్ట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి . రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మార్గదర్శక నిలిచి,దేశం కోసం ప్రాణ త్యాగం చేసినటువంటి నెహ్రూ. గాంధీ, ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ 140కోట్ల ప్రజా గోంతుటక అయినటువంటి రాహుల్ గాంధీ పై వేసిన పార్లమెంట్ సభ్యత్వ అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యాని కి గొడ్డలి పెట్టుగా భావిస్తున్నామని, భారతదేశం ఈరోజు అగ్రదేశాలతో పోటి పడుతుంది అంటే కారణం ఈ దేశానికి దాదాపు 60వ సంవత్సరాల పాటు పాలించి కనీసం గుండు పిను కుడా ఉత్పత్తి చేసే సామర్థ్యం లేని ఈ భారతదేశం నేడు ఏన్నో ఉత్పత్తి రంగ సంస్థలు,ఎనైటిలు, లాంటిసంస్థలు,విద్య,వృత్తి,వ్యవసాయం,ఉద్యోగాలు వంటి వాటిని నెలకొల్పి దేశాన్ని సుసంపన్న దేశంగా తీర్చి దిద్దిన ఘనంగా నెహ్రూగాంధి,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ కు కాంగ్రెస్ పార్టి కే దక్కుతుంది. అని,వారి వారుసుడైన రాహుల్ గాంధీ. పై ప్రజాస్వామ్యం అపహస్యం చేస్తు,అనర్హత వేయడం కాకుండా జైలు శిక్ష విధించారు అని రాహుల్ గాంధీ. కోసం ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు కుడా రాహుల్ గాంధీ కోసం జైలుకు వెళ్ళడానికి సిద్ధం అని, వెంటనే రాహుల్ గాంధీ . పై అనర్హత వేటును వెనిక్కి తిసుకోనేంత పోరాడదాం అని పిలుపు నిచ్చారు.ఈ సత్యగ్రహ దీక్షలో ఇల్లందునియోజకవర్గ ఏ. బి. బ్లాక్ అధ్యక్షులు జలిల్,తాడెం సామ్రాట్, మండల,టౌన్ అధ్యక్షులు పులి సైదులు,దొడ్డా డానియల్,బేతం పుడి సొసైటి చెర్మెన్ లక్కినేని సురేందర్,దళ్ సింగ్,అడ్వకేట్ అరెంపాపారావు,కామేపల్లి,గార్ల,బయ్యారం,టేకులపల్లి మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,ధనియాకుల రామారావు,కంబాల ముసలయ్య,భుక్యా దేవా నాయక్,బయ్యారం మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ,ఇల్లందు మండల,టౌన్ వర్కింగ్ ఎట్టి హరిక్రిష్ణ,సుదర్శన్ కోరి,. ఐ ఎన్ టి యు సి. నాయకులు.లింగాలజగన్నాధం,మహబూబ్,పట్టణ,మండల ప్రధాన కార్యదర్శులు జాఫర్,పూనెం శ్రీరాములు,పట్టణఖిఇ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్,మసూద్,తిలక్ నగర్,జగత్రావు పేట సర్పంచ్ లు ధనసరి స్రవంతిరాజు,కారం భాస్కర్,తాళ్ళగూడెం,బధ్ధు తండా,సీతంపేట ఎంపిటిసి లు నల్లమోతు లక్ష్మయ్య,ఊకే రామక్రిష్ణ,గుండెబోయిన నాగమణి,గార్ల మండల మహిళ అధ్యక్షురాలు గంగ,జిల్లా నాయకులు పుజారి వెంకట్, .ఎన్ ఎస్ యు ఐ. మండల అధ్యక్షుడు చింతల కోటేష్,జర్పుల ప్రుధ్వీ నాయక్,ఇల్లందు మండల ఎస్ టి సెల్ అధ్యక్షుడు అజ్మిరా రవి,ఇస్లావత్ సతీష్,ఇల్లందు, కామేపల్లి ఉపాధ్యక్షులు వల్లాల రాజన్న,దమ్మాలపాటి సత్యనారయణ,కోడెం క్రిష్ణ ప్రసాద్,పూనెం మధు,రాసమల్ల నర్సయ్య,బావుసింగ్,ప్రేమ్ నాయక్, విశ్వనాధం,ముక్తి సాంబశివరావు,మహిళ నాయకులు ఇల్లందు మండల మాజీ ఎంపిపి మోకాళ్ళ వెంకటమ్మ,రమాదేవి,స్వరూపాఅలెం రవి,కాయం రమేష్,గడ్డి శ్రీను,క్రిష్ణ,గంగావత్ రవి నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## ఖమ్మం
### కొత్తగూడెం

## బ్రహ్మోత్సవాల ఫ్లెక్సీ ఆవిష్కరణ



కారేపల్లి, మార్చి 28 (మనం న్యూస్): కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ దేవస్థానం బ్రహోత్సవాల ప్రచార ఫ్లెక్సీలు మంగళవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గుండు రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఆలయం 60సంవత్సరాలు పూర్తికావడంతొ ఏప్రిల్ 13వతేదీ నుండి షష్ట్యబ్ది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 13వతేదీన సాయంత్రం 5గంటలకు దేవాలయంలో మామిడి తోరణంతో ఆహ్వానం, 14వతేదీ ఉదయం 8గంటల నుండి గణపతిపూజా, పుణ్యాహావాచనము, పంచగవ్యప్రాశన, దీక్షాధారణ, మండప ఆరాధాన, గోపూజ జపాలు, ధ్వజా ఆవరోహణ, గోపురాలకు, కలశాలకు, విగ్రహాలకు, అభిషేకాలు, వస్త్రాలంకరణ, కుంకుమపూజ, నివేదన నీరాజన మహమంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగము, 15వతేదీ ఉదయం మంగళధ్వని, సుప్రభాతం, మండప పూజలు, విశేషహోమాలు, పూర్ణాహుతి, సన్మానం, ఆశీర్వచము, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6గంటలకు గ్రామోత్సవం, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలొ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలొ సురేందర్ మనియర్, చిన్ని శ్రీనివాస్‌రావు, ఎర్రా నరసింహారావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, భీమవరపు సూర్యప్రకాశ్, అరకాల బాలకృష్ణ తదితరలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

కారేపల్లి, మార్చి 28 (మనం న్యూస్): బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలొ ఏప్రిల్ 3వతేదీన మండల పరిధిలోని మాణిక్యారంలొ జరగబోయే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలొ వారు మాట్లాడుతూ పార్టీ అధినాయకత్వం ఆదేశాలతొ వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ నాయకత్వంలొ మండల పరిధలోని మాణిక్యారం, ఎర్రబోడు, మొట్లగూడెం, కోమట్లగూడెం, కొమ్ముగూడెం, సీతారాంపురం, చిన్నమడెంపల్లి, వెంకటియాతండా, గాదెపాడు, గిద్దవారి గూడె గ్రామాలకు సంబంధించిన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఆయా గ్రామపంచాయతీలకు చెందిన నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనాళతొ భవిష్యత్తు దిశనిర్దేశం జరుగుతుందని, కార్యకర్తలకు, నాయకులకు మధ్య ఉన్న సమన్వయ లోపం పోతుందన్నారు. క్షేత్రస్థాయిలొ పార్టీ బలపడేందుకు స్థానిక నాయకులు ఈ సమ్మేళనాన్ని వినియోగించుకోని భారీ ఎత్తున హాజరు కావాలన్నారు.

## పిచ్చి కుక్క స్వైర విహారం

కల్లూరు, మార్చి 28 (మనం న్యూస్): పట్టణానికి చెందిన ఆరేళ్ల చిన్నారి కారుణ్య పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన సమయంలో పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. శీలం నాగరాజు, అంజలి దంపతుల కుమార్తె ఆరేళ్ల చిన్నారి కారుణ్య తమ ఇంటి సమీపంలోని విజ్ఞాన్ స్కూల్ కి వెళ్లి, మధ్యాహ్నం స్కూలు అయిపోయిన తర్వాత తన ఇంటికి చేరుకొని నీళ్ల తొట్టి వద్ద కాళ్లు కడుక్కుంటుండగా, అప్పటివరకు పాడి గేదె మీద దాడి చేస్తున్న పిచ్చికుక్క ఒక్కసారిగా చిన్నారి పైబడి క్రింది పెదవి ఊడి పడేలాగా కరిచింది, కాళ్లు చేతుల మీద కూడా పెద్ద పెద్ద గాయాలు చేసింది. అప్పుడే పని నుంచి ఇంటికి వచ్చిన చిన్నారి తల్లి అంజలి ఈ పరిస్థితి గమనించి పెద్ద పెద్దగా కేకలు వేయటంతో ఆ పిచ్చి కుక్క చిన్నారిని విడిచిపెట్టి పారిపోయింది. తమ ఇరుగు,పొరుగు వారితో కలిసి ఆ చిన్నారిని పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రధమ చికిత్స చేయించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సత్వరమే పంట నష్టం సర్వే పూర్తి చేయాలి

కొణిజర్ల, మార్చి 28 (మనం న్యూస్ ): రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సత్వరమే పంట నష్టం సర్వే పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం కొణిజర్ల మండలం , మంగాపురం,లక్ష్మీపురం, పెద్ద రాంపురం గ్రామాలలో మంగళవారం పంటల పరిస్థితిని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది, ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సర్వే కి ఇంతవరకు వెళ్ళలేదన్నారు, మొక్కజొన్న మార్చి 16 నా అకాల వర్షాల కారణంగా క్రింద పడి దెబ్బతిన్ని పదిహేను రోజుల అవుతున్నా అధికారులు సర్వే కి రాకపోవడంతో అర కోరగా పండిన మొక్కజొన్న కంకులు ఏమి చేయాలో రైతులకు అర్థం కావడంలేదని స్థానిక వ్యవసాయ అధికారులు దృష్టి కి రైతులు తీసుకుపోతే ప్రభుత్వ గైడులైన్స్ రాలేదని సమాధానం వినిపిస్తోంది అని అన్నారు సర్వే జరిపిన వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని కొలుతలు వేస్తూ రైతులను ఆవేదనకు గురి చేయడం సరికాదని అన్నారు, క్రింద పడిన మొక్కజొన్న పంట కంకులు విరవడానికి పదివేలు రూపాయలు కూలీలు ఖర్చు అవుతుండడంతో , ప్రభుత్వ అధికారులు నిబంధనలు పేరుతో పంట నష్టం తక్కువ నమోదు చేయటం కు ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు,గట్టు ప్రక్కన అక్కడ అక్కడ నిలువు పైన ఉన్న కొన్ని మొక్కజొన్న కర్రలు చూపి పూర్తి స్థాయిలో పంట నష్టం నమోదు చేయకుడా రైతులకు అన్యాయం చేయడం జరుగుతుందని అన్నారు.

## ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి ఐలయ్య ఎంపిక

ఖమ్మం, మార్చి 28 (మనం న్యూస్): తెలుగు వెలుగు సాహితీ వేదిక ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి రూరల్ మండలం మంగళ గూడెం హైస్కూల్ ఉపాధ్యాయుడు ,కవి రచయిత పంజాల ఐలయ్య ను ఎంపిక చేసినట్లు ఆ వేదిక ఛైర్మన్ పోలోజు రాజకుమార్ తెలిపారు. విద్య ,సాహితీ సేవా రంగంలో సేవలు అందించినందుకు పురస్కారానికి ఎంపికైనారని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో ఏప్రిల్ 2 న మహానంది జాతీయ పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, దాశరథి సాహిత్య స్మారక పురస్కారం, సినారె పురస్కారం,వివేకానంద ఎక్సెలెన్స్ జాతీయ పురస్కారం తదితర పలు పురస్కారాలను అందుకున్నారు. మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన ఐలయ్య ను జడ్పీటిసి యండపల్లి వరప్రసాద్, ఎంపిపి బెల్లం ఉమ,సర్పంచ్ యండపల్లి రాధిక ,విద్యా కమిటీ ఛైర్మన్ వేముల దేవేంద్రమ్మ ,పలువురు ఖమ్మం సాహితీ వేత్త లు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు అభివృద్ధి చెందటం మా లక్ష్యం

తల్లాడ, మార్చి 28 (మనం న్యూస్): అన్నారుగూడెం జిల్లా పరిషత్ ని ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ద్వారా పరీక్షా సామాగ్రి ,పెన్నులు, జామెట్రీ బాక్స్ లు అందించటం అభినందనీయమని తల్లాడ మండల విద్యాశాఖ అధికారి నెమ్మకంటి దామోదర్ ప్రసాద్ అన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ఎటువంటి భయాందోళనకు , ఒత్తిడికి గురికాకుండా , సమయపాలన పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అన్నారు. ట్రస్ట్ స్థాపించిన రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారు గూడెం విద్యార్థినీ,విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించిడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రమేష్ అన్నారు. తన భార్య పేరున ట్రస్ట్ స్థాపించి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య ఆదర్శనీయులు అని వక్తలు అన్నారు.ఈ కార్యక్రమంలోట్రస్టు సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి ,గోండ్యాల మురళీకృష్ణ, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు ,పులి వెంకటేశ్వర్లు, ఎంఎం రాజకుమారి , శారదాదేవి , సునీత, సుచరిత ,తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బస్సు పాసులు పంపిణీ

దమ్మపేట, మార్చి 28 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట పంచాయతీ ఆఫీసులో టిఎస్ఆర్టిసి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు బస్సు పాసులను జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజంగా ఇది చాలా మంచి కార్యక్రమాన్ని వికలాంగులకు బస్సు పాసులను పంపిణీ చేసిన టిఎస్ఆర్టిసి వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు పంచాయతీ కార్యదర్శి పసుపులేటి కృష్ణ వైస్ సర్పంచ్ యుగంధర్ ఆర్టీసీ కండక్టర్ కంభంపాటి విశ్వేశ్వరరావు టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు పుల్లారావు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు?

## వంగా ముత్యాలబంజర్ ఉన్నత పాఠశాలలో ఫేర్‌వెల్



సత్తుపల్లి టౌన్, మార్చి 28 (మనం న్యూస్): వంగాముత్యాల బంజర్ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ప్రధానోపాధ్యాయులు బి. నరసింహా రావు అధ్యక్షతన జరిగిన సమావేశంనకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సీహెచ్ వెంకటేశ్వరరావు, విశిష్ట అతిధులు గా స్థానిక ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్, ఎస్ ఎం సీ చైర్మన్ జి.కృష్ణ, సభ్యులు వంగా చంద్ర శేఖర్, బి ఆర్ ఎస్ పెనుబల్లి మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, టి. రాములమ్మ,జే. పుల్లయ్య, వంగా నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేశ్వరరావు పరీక్షలు బాగా రాసి, అందరూ ఉత్తీర్ణత సాధించాలని, భవిష్యత్తు గొప్పగా మలుసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు,క్రమ శిక్షణ,సమాజం పట్ల బాధ్యత అలవరసడం చేస్తున్నామని వివరించారు.మన ఊరు-మన బడి ద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని,వీటిని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. లింగ గూడెం ప్ర. దానోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, సోమ్లా నాయక్,రాజు, ఉమారా ణి, పద్మ లత తదితరులు సందేశము ఇచ్చారు. అనంతరం విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది.

## రైతు సేవలో కొత్తగూడెం సహకార సంఘం



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 28 (మనం ప్రతినిధి): కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వర రావు సహకారంతో కొత్తగూడెం సహకార సంఘం అభివృద్ధి చెందుతూ, రైతులకు నిత్యం సేవ చేయటం జరుగుతుందని, సహకారం సంఘం ఛైర్మన్ మండే వీర హనుమంతరావు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం సహకార సంఘ కార్యలయంలో సంఘ ఛైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశం అనంతరం మహజన సభ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో మండె వీరహనుమంత రావు మాట్లాడతూ, సంఘ యొక్క ఆర్ధిక అభివృద్ధి కి సహాయ సహకారలు అందిస్తూన్న కార్యవర్గ సభ్యలకు మరియు రైతులకు ధన్యవాదాలు తేలియజేసారు, ప్రస్తుత సంవత్సరం లో కొత్తగూడెం సహకార సంఘం ద్వారా ఎం ఆర్ పి ధరలకు సుమారు 1 కొటి 14 లక్షల రూపాయల విలువగల ఎరువులను రైతులకు అందించామని, 33 లక్షల రూపాయల రుపాయల విలువగల విత్తనాలను సబ్సిడిపై రైతులకు ఇవ్వటం జరిగిందని, గత వానకాలం పంట సీజన్ లో 1075 మంది రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించి ప్రభుత్వం కేటాయించిన మిల్లులకు పంపిచామని, అట్టి 1075 మంది రైతుల ఖాతలో 14 కోట్ల 11 లక్షల రూపాయల నగదును జమ చేయటం జరిగినది అని తెలియజేసారు. అలాగే ప్రభుత్వం నుండి రుణ మాఫీ అయిన 283 మంది రైతులకు సుమారు 1 కొటి రూపాయలను రైతులకు తిరిగి పంట రుణాలను ఇవ్వటం జరిగిందని తెలియజేసారు. ఈ ఆర్ధిక సంవత్సరం లో 84 మంది రైతులకు నూతన పంటరుణాలను 16 లక్షల రూపాయలను ఇవ్వటం జరిగిందని, కొత్తగూడెం సహకార సంఘంలో పంట రుణం తీసుకొన్న రైతులు ఈ నెల 31 నాటికి తేదివరకు పంట రుణం వడ్డిను చెల్లించాలని, అలా చెల్లించని రైతుల రుణాలు వాయిదామీరి ప్రభుత్వం కల్పించే వడ్డీ రాయితీ పధకానికి అర్హులు కారని, అలాగే 13% అపరాధ వడ్డి కట్టవలసి వస్తుందని కావున వెంటనే పంట రుణాలకు సంబందించిన వడ్డీని చెల్లించాలని కొరారు.ఈ సమావేశంలో త్వరలో సొసైటికి నూతన భవణ నిర్మాణము కొరకు, సంఘ మాహజన సభ నందు తీర్మానము చేయటం జరిగిందని, ప్రభుత్వం ప్రకటించిన రూ 90 వేల రూపాయలు రుణ మాఫీ పధకాన్ని కొత్తగూడెం సంఘానికి వర్తింప చేయాలని తీర్మానం చేయటం జరిగిందని, మరియు కొత్త గూడెం సంఘంలో గతంలో రుణం తీసుకొని ప్రస్తుతం భూమిలేని రైతులను మినహాయిం చాలని సంఘ కార్యవర్గసభ్యులు తీర్మానం చేసారు.ఈ సమావేశంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి సిఈఓ పండ్ల సారయ్య, కార్యవర్గ సభ్యులు వేల్పుల మల్లేష్, బండి అమృత రావు, గుగులోతు చందర్, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాస్ రావు, గుగులోతు విజయ, కంటెం సత్యానారాయణ రైతులు లక్ష్మీపతి, రవింధర్, శ్రీను, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులను పదో తరగతి పరీక్షలకు సిద్ధం చేయాలి



భద్రాచలం, మార్చి 28 (మనం న్యూస్): గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమపాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారం సమయానుకూలంగా అందించి, వచ్చే నెల మూడో తేదీ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు సిద్ధంగా ఉండేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు డిప్యూటీ వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, డిప్యూటీ వార్డెన్లోతో పదవ తరగతి నిర్వహణలపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమపాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు అందరూ పదో తరగతిలో 100% ఉత్తీర్ణత తో పాటు 10/10 గ్రేడ్ రావాలని అందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు ,వార్డెన్లు ,డిప్యూటీ వార్డెన్లు ,అడాప్ట్ టీచర్లు అందరూ స్థానికంగా ఉండి పిల్లలు యొక్క ఆరోగ్య పరిస్థితులు గమనిస్తూ పరీక్షలు బాగా రాసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షా కేంద్రాలకు సకాలంలో వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణం మార్పు, ఎండలు ముదురుతున్నందున ప్రతి పాఠశాలలో మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ,పిల్లలకి మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారంతో పాటు ,మజ్జిగ ప్యాకెట్లు ,ఓఆర్ఎస్ పాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, పరీక్షలు కాగానే తిరిగి వారిని ఆయా పాఠశాలల్లో సురక్షితంగా చేరవేసి వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనించి ఎవరైనా పిల్లలు అస్వస్థతగా ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ముఖ్యంగా సబ్జెక్ట్ టీచర్లు పిల్లలందరూ మీ యొక్క సబ్జెక్టు పట్ల ఏ విధంగా ఉన్నది తెలుసుకొని వారికి పరీక్షలు ఏ విధంగా రాయాలో తరిఫీదు ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయుడు ,వార్డెన్ తప్పనిసరిగా పిల్లల యొక్క చదువు గమనించి వారు పదవ తరగతి పరీక్షలు ధైర్యంగా రాసే విధంగా సలహాలు ,సూచనలు ఇవ్వాలని అన్నారు. పదో తరగతి పరీక్షలు కాగానే ఆ విద్యార్థిని ,విద్యార్థుల దగ్గర్నుండి పదవ తరగతి పుస్తకాలు తీసుకొని ప్రతి ఆశ్రమపాఠశాలలో బుక్ బ్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఏసీఎంఓ రమణ య్య, భద్రాచలం ఏ టి డి వో నర్సింగరావు, దమ్మపే ట ఏ టి డి వో చంద్రమోహన్, ఇల్లందు ఏ టి డి ఓ రూపాదేవి, అసిస్టెంట్ ఏసీఎంఓ భావ సింగ్ మరియు 40 పాఠశాలల హెచ్ఎంలు ,వార్డెన్లు ,డిప్యూటీ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత అధికారులపై అలెం కోటి నిందలు వేయడం సరైంది కాదు

- వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం అవివేకం
- మాదిగ ఐక్యవేదిక నియోజకవర్గ కమిటీ




మణుగూరు, మార్చి 28 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బహుజన సమాజ్ వాది పార్టీ నియోజకవర్గ నాయకుడు అలెం కోటి వాస్తవాలు తెలియకుండా రెవెన్యూ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్ష పేరుతో టెంట్ వేసి దళిత రెవిన్యూ అధికారి పై నిందలు వేయడం మంచి పద్ధతి కాదని.. మాదిగ ఐక్యవేదిక నియోజక కమిటీ అభిప్రాయ పడింది.ఈ ప్రాంతంలో గిరిజనులకు శాసనసభ్యులు రేగా కాంతరావు అనుచరులు అన్యాయం చేశారని మాట్లాడుతున్న అలెం కోటి బాధితులను ఎమ్మెల్యే దగ్గరకు తీసుకువెళ్లి జరిగిన అన్యాయాన్ని ఎందుకు వివరించలేదని ప్రశ్నించారు.దళితులు అమాయకులు వారిని ఏమన్నా మాట్లాడే వారు ఉండరు అని అనుకుంటే కుదరదు అన్నారు.మంగళవారం మాదిగ ఐక్యవేదిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.బహుజన సమాజ్ పార్టీ అంటే మాకు గౌరవం ఉందని.ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు కు బాటలు వేసిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే బహుజనులకు ఎనలేని గౌరవమని, అటువంటి పార్టీలో నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తూ.ఒక దళిత అధికారి పట్ల వివక్ష చూపుతూ.. అలెం కోటి నిజాలు తెలుసుకోకుండా మాట్లాడటం అతని అవివేకం అని అన్నారు.ఈ ఏజెన్సీ ప్రాంతంలో దళితులు కూడా వందలాది ఏళ్లుగా గిరిజనులతో కలిసి జీవన కొనసాగిస్తున్నారని.గిరిజనులు అంటే మాకు గౌరవం ఉందని.కావాలని ఒక దళిత రెవెన్యూ అధికారి పై అలెం కోటి టార్గెట్ చేసి అమ్ముడుపోయాడని, మాట్లాడటం సరిఅయిన పద్ధతి కాదని, తను మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని కమిటీ వారు అన్నారు. అధికారి అమ్ముడుపోయినట్టు ఆధారాలు ఉంటే , చేతనైతే పై అధికారులకు పిర్యాది చెయ్యాలి తప్ప నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు.భాదితులకు అన్యాయం జరిగితే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి కానీ మనసులో ఏదో పెట్టుకొని దళిత అధికారిని నా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతా అంటే చూస్తూ ఊరుకొము అని అన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి రావులపల్లి రామమూర్తి, గద్దల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు పొడుతూరి ప్రసాద్ ,పొడుతూరి విక్రమ్,ఉపాధ్యక్షుడు గంగరపు రమేష్,యువజన అధ్యక్షుడు బంధు నరేష్ పాల్గొన్నారు.

## మహిళలు రక్తహీనత సమస్యను జయించాలి: కలెక్టర్ కర్ణన్



కరీంనగర్ బ్యూరో, మార్చి 28 (మనం న్యూస్): మహిళల్లో ఏకాగ్రతను దెబ్బతీస్తూ నీరసం, ఇతర అనారోగ్య సమస్యలకు కారణమయ్యే రక్తహీనత సమస్యను ప్రతి మహిళా అధిగామించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బుట్టిరాజారాం కాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితి గురించి, ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రైవేటు ఆసుపత్రికి వెళితే 10 వేలకు పైగానే ఖర్చయ్యే ఎనిమిది రకాల ఆరోగ్య సమస్యల వైద్య పరీక్షలు పూర్తి ఉచితంగా ఇక్కడ అందించడం జరుగుతుందని, ప్రతి మహి ళా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహి ళల్లో తలెత్తే అనారోగ్యాన్ని చిన్న సమస్యలుగా నిర్లక్ష్యం చేస్తే, రానురాను పెద్ద సమస్యగా మారి కుంటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రతి అనారోగ్య సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే అరోగ్యవంతులుగా వెలుగొందుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రక్తహీనత పరీక్షలు నిర్వహించుకొవాలని, తీవ్రతను బట్టి మందులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీలతా రెడ్డి, పిడి మెప్మా రవీందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి భద్రతపై జాగ్రత్తగా వ్యవహరించాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) : ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ వెనుక భాగాన ఏర్పాటుచేసిన ఇవిఎం గోడౌన్ ను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. ఇసిఐఎల్ నుండి 2,197 వివి ప్యాడ్స్ జిల్లాకు చేరినట్లు, వాటిని భద్రపరచుటకు గోడౌన్ తెరచినట్లు ఆయన అన్నారు. వివి ప్యాడ్ లను స్కాన్ చేసి భద్రపరచాలన్నారు. గోడౌన్ లోపల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కమర్తపు మురళి, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సీపీఐ పార్టీ ప్రతినిధి జి. లక్ష్మీనారాయణ, సిపిఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్సిపార్టీ ప్రతినిధి ఎస్కె. తాజొద్దీన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మర్రి శ్రీనివాస్, అధికారులు వున్నారు.

## నందికొండ మున్సిపాలిటీ పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



నాగార్జునసాగర్, మార్చి 28 (మనం న్యూస్) : నందికొండ మున్సి పాలిటీ పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి పనులు వాటిని అమలు పరచడ ంలో మున్సిపాలిటీ అధికారుల యొక్క బాధ్యతలను, పనులపై జాప్యం గురించి అడిగి తెలుసుకున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి. నందికొండ మున్సిపాలిటీ హీల్ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి సిసి రోడ్లు మరియు బస్టాండ్ ఆడిటోరియం డిజిటల్ లైబ్రరీ పైలాన్ కాలనీలో జరగబోతున్న సీసీ రోడ్లు మరియు బస్టాండ్ ఆధునీకరణ, పార్కుల విషయంలో మరియు వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ పనులలో పురోగతి లెక పోవడం గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి వారానికి ఒకసారి పనులపై సమీక్ష నిర్వహిస్తామనీ వచ్చే వారానికి పనులు విషయంలో పురోగతి కనపడాలని తెలియజేశారు.నందికొండ మున్సిపాలిటీ లో మంగళవారం రోజున మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కర్ణ అనూష రెడ్డి అధ్యక్షత జరిగిన బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ఆర్థిక సంవత్సరం 2023– 24 గాను.5.75 లక్షలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టినారు. 2022 23 ఆర్థిక సంవత్సరానికి గాను సవరణ చేసిన అంచనా సాధారణ ఆదాయము76.30 లక్షలు కాగా గత సంవత్సరపు ప్రారంభ విలువ19.24 లక్షలు మొత్తము95.54 లక్షలు మరియు 2022 23 సంవత్సరానికి గాను సవరణ చేసిన సాధారణ అంచనా వ్యయం 76.30 అంచనా వేయడం జరిగింది మొత్తము 95.5 4 లక్షలు అంచనా. 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రారంభ విలువ 12.07 లక్షలు 2023 24 ఆర్థిక సంవత్సరం అంచనా ఆదాయం 5.75 లక్షలు మొత్తం ఆదాయము 17. 82 లక్షలు. ఆర్థిక సంవత్సరమునకు అంచనా కాపిటల్ ఆదాయ వ్యయం 3.77 లక్షలు బడ్జెట్ను ప్రవేశపెట్టినారు నందికొండ పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అనగా టి యు ఎఫ్ ఐ డి సి మరియు మొత్తము ఎస్ డి ఎఫ్ నిధులతో మొత్తము 25 కోట్లతో జరుగుతున్న పనులపై కలెక్టర్ కార్యాలయంలో కూలంకషంగా సమీక్ష నిర్వహించినారు ఇట్టి కార్యక్రమములో .జిల్లా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కుష్బూ గుప్తా మరియు చైర్పర్సన్ శ్రీమతి కర్ణ అనూష రెడ్డి మరియు గౌరవ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు, దాతల సేవలు అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



భువనగిరి, మార్చి 28 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలు, దాతల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అన్నారు. మంగళవారం నాడు యువ అన్ స్టాపబుల్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రాయగిరి ప్రభుత్వ పాఠశాలలో 11 లక్షల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలో ఇంకా బాల బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్స్, డైనింగ్ షెడ్, వాష్ ఏరియా నల్లాల ఏర్పాటు, లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువ అన్ స్టాపబుల్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థలు జిల్లాలో 86 లక్షల రూపాయల నిధులతో 6 ప్రభుత్వ పాఠశాలలు రాయగిరి, చౌల్లేరు, ముత్తిరెడ్డిగూడెం అనంతారం, హన్మాపురి, భువనగిరి పాఠశాలు, 2 ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నందుకు యువ, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, యువ అన్ స్టాపబుల్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్లు ఆశిష్ పటేల్, సచిన్ యాదవ్, మహమ్మాద్ హస్సేన్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ తమ్మినేని అమర్నాథ్, రాయగిరి ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రంగయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బతుకులు ఛిద్రం చేస్తున్న చిట్టీల వ్యాపారులు

**- విస్తరాకుల్లా విస్తరిస్తున్న బ్రాంచీలు..**

**కోట్లకు పడగలెత్తుతున్న వ్యాపారులు**

**- అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా జోరుగా వ్యాపారం**

**-లభో..దిభో...మంటున్న భాధితులు..పట్టించుకోని ప్రభుత్వం**






తాండూర్, మార్చి 27 (మనం న్యూస్): దేశంలో కొందరూ కేటుగాళ్లు సంస్థల పేరుతో అమాయకులను టార్గెట్ చేస్తూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతూ మూడుపువ్వులు ఆరుకాయలుగా విరజిల్లుతూ పబ్బం గడుపుతున్నారు. ఈ మధ్యన హైటెక్ మోసాలతో కొత్త కొత్త స్కీంల పేరుతో పాటు ఆన్లైన్ మోసాలు చేస్తూ ప్రజలను నిలువునా దోపిడీకి పాల్పడుతున్నారు కొందరూ ఘరానా మోసగాళ్లు. ఇటువంటి మోసగాళ్లను పసి గట్టలేని పేద, మధ్యతరగతి ప్రజలు వారి మాయమాటలకు, ప్రలోభాలకు లొంగి బతుకులు ఛిద్రం చేసుకుంటున్నారు. పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందనే ఆశతో రోజు కష్టపడి రూపాయి,రూపాయి కూడబె ట్టుకున్న అమాయక ప్రజల వద్దకు చిట్టీవ్యాపారులు పంతగద్దల వాలి వారు చెప్పే తీయటి మాయ మాటలను నమ్మించి డబ్బులతో ఉడాయిస్తున్న చిట్టీ వ్యాపారుల భాగోతం దేశంలో రోజు ఎదో ఓ మూలాన లేదా వార్తల్లో వింటునే ఉన్నాం. అగ్రిగోల్డ్, సహారా, శారదా, ఆస్కార్ చిట్ఫండ్ కంపెనీలు వందలమంది ఖాతాదారులను మోసగించిన విషయం విధితమే.



వికారాబాద్ జిల్లాలో కూడా ఇటువంటి మోసగాళ్ల బెడద ఎక్కువగానే ఉంది. జిల్లాలోని తాండూర్, కోడంగల్, వికారాబాద్, పరిగి అసెంబ్లీ సెగ్మెంట్లలో అనుమతులు లేకుండానే పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన చిట్టీల వ్యాపారం విచ్చల విడిగా జోరుగా కొనసాగుతుంది. వీటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే మార్కెట్లో వివిధ బ్రాంచిల పేరుతో వాడ వాడలో విస్తరాకుల్లా విస్తరింపచేసి ప్రజలను మోసం చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. పైసా..పైసా కూడబెట్టిన డబ్బులతో బురిడీ కొట్టించి వ్యాపారులు ఉడాయించడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కానీ పరిస్థితి వారిలో నెలకొంటుంది. ఇలా ప్రతి యేడాది వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కేటుగాళ్ల మాయలో ప్రజలు మోసపోతునే ఉన్నారు. మోసం చేస్తున్న సంస్థలు, వ్యక్తుల నుంచి డబ్బులు వాపస్ ఇప్పించాలంటూ లేదా అరెస్టులు చేయాలంటూ పోలీసుల వద్ద లబోదిబోమంటూ విన్నవించిన లాభం లేకుండా పోతుందని బాధితులను పట్టించుకునే వారే కరవయ్యారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు వీరి ఆగడాలను ఆటకట్టించకపోతే చిట్టీల వ్యాపారులు ఇంకా చెలరేగిపోతారని అనధికారికంగా నిర్వహిస్తున్న చిట్టీల వ్యాపారులపై చర్యలు చేపట్టాలని ప్రజలు వాపోతున్నారు.

# వైద్య కళాశాలల నిర్మాణ పనులపై దృష్టి సారించాలి..

**- జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుమంత్రి, మంత్రి సత్యవతి రాథోడ్**

**-వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరీ రిజ్వీలతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్**





వికారాబాద్, మార్చి 28, మనం ప్రతినిధి: ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రస్తుత సంవత్సరంలో మంజూరైన తొమ్మిది నూతన వైద్య కళాశాల నిర్మాణపు పనులపై జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు.రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న 09 వైద్య కళాశాల పనుల పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరీ రిజ్వి లతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా మంజూరైన వైద్య కళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులను నిర్వహించుకునే విధంగా జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ఈ సంవత్సరం జూలై మాసం నుండి ప్రారంభమయ్యే తరగతులకు అనుగుణంగా నిర్మాణపు పనులకు అందరూ సమిష్టిగా కృషి చేసి ప్రారంభించుకున్నట్లయితే జిల్లాకు మంచి పేరు, ప్రతిష్ట వస్తుందన్నారు. ప్రతిరోజు నిర్వహించే పనుల పరిశీలనకు ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసుకొవాలని, అలాగే ప్రతి వారం జిల్లా కలెక్టర్లు కూడా చేపట్టిన పనులను పరిశీలిస్తూ ఉండాలనిమంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మించే తొమ్మిది వైద్య కళాశాల పనులను జాతీయ వైద్య కమిషన్ పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తుందని మంత్రి అన్నారు. వైద్య కళాశాలలో అవసరమైన స్టాఫ్ నియామక ప్రక్రియ నెలన్నర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి ఏప్రిల్ మాసం చాలా కీలకమని, ప్రతిరోజు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆయన సూచించారు. జూలై నుంచి మొదటి విడత అడ్మిషన్స్ ప్రారంభం అయ్యే నేపథ్యంలో, వైద్య కళాశాలలను సన్నద్ధం చేసి ఎన్ఎంసి నుంచి అనుమతి సాధించాలని మంత్రి పేర్కొన్నారు. వైద్య కళాశాలలో చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా 60 మంది మహిళలు, 40 మంది పురుషులకు సరిపడే విధంగా అన్ని సౌకర్యాలతో హాస్టల్ భవనాలను సమకూర్చాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రిస్కిప్షన్ అద్దాలను అందరికీ అందజేయాలని సూచించారు. ప్రతి జిల్లా కేంద్రంలో గర్భిణీల కోసం టిఫా స్కానింగ్ యంత్రం అందుబాటులో ఉంచడం జరిగిందని, గర్భిణీ స్త్రీలు పరీక్షల నిర్వహణకు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో స్కానింగ్ చేయించుకునేలా చూడాలన్నారు. ఆకస్మిక గుండె పోటు నివారణకు చేపట్టిన సిపిఆర్ శిక్షణ వివిద వర్గాల ప్రజలకు పకడ్బందీగా అందించాలని అన్నారు. సాధారణ ప్రసవాలు చేపట్టాలని, న్యూట్రీషియన్ కిట్స్ అన్ని జిల్లాలలో అందించడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, తరగతి గదుల పనులు పురోగతిలో ఉన్నాయని, ఏప్రిల్ 15 వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులలో భాగంగా మొదటి రెండవ అంతస్తులలో ప్లాస్టరింగ్ ఫ్లోరింగ్ పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. వికారాబాద్ శాసనసభ్యులు మెతుకు ఆనంద్ మాట్లాడుతూ నిర్మాణపు పనులను అలాగే వసతి గృహానికి అవసరమైన భవనాలను పరిశీలించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సహకారంతోసకాలంలో పనులుపూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పాల్వాన్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి, టీఎస్ఎంఎస్ఐడీసీ ఇఇ శ్రీనివాసులు, డీఈలు రవీందర్, లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు....

**- కలెక్టర్ శశాంక**





మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి):పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.మంగళవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకై209 పాఠశాలలకు సంబంధించిన 4160 విద్యార్థులు 4301 విద్యార్థినిలు మొత్తంగా 8461 మంది పదవ తరగతి పరీక్షలు రాసేందుకు 50 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఉదయం 9 :30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందన్నారు .అందుకు తగినట్లుగా ఆయా సమయాలలో ఆర్టీసీ బస్సులు నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించడం జరుగుతుందన్నారు.విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడా లన్నారు ప్రతి పరీక్ష కేంద్రంలో ఫాన్సు ట్యూబ్ లైట్లు తప్పనిసరిగా ఉండాలని అధికారులకు సూచించారు. ఇనుగుర్తి మండల కేంద్రం సీకేటగిరి లో ఉన్నందున పోలీస్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు జిల్లా లోని గార్ల మండలానికి ఆర్టీసీ సౌకర్యం లేనందున ఖమ్మం నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆదనపు కలెక్టర్ డేవిడ్ జెడ్పి సీఈవో రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య విద్యాశాఖ అధికారి రామారావు విద్యుత్ శాఖ అధికారి నరేష్ వైద్యశాఖ అధికారి హరీష్ రాజు పంచాయతీ అధికారిధన్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు కుమార్ డోర్నకల్ శ్రీనివాస్ మహబూబాబాద్డి ఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య మహిళ పేషెంట్ వివరాలు నమోదు చేసి శాంపుల్స్, రిఫరల్ డ్రా చేయడం పెంచండి**

ఆరోగ్య మహిళతో స్త్రీల అనారోగ్య సమస్యలు పరిష్కరించడంలో వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, శాంపుల్స్, రిఫరెల్స్ పెంచాలని జిల్లా కలెక్టర్ కె శశాంక అన్నారు. మంగళవారం ఉదయం తొర్రూర్ పి.హెచ్.సి లో ఆరోగ్య మహిళ ప్రత్యేక శిబిరాన్ని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి దర్శించారు.పి హెచ్ సి ఆవరణలో ఏర్పాటు చేసిన, వివరాల నమోదు, ఆన్లైన్ నమోదు, ఆయుష్, స్త్రీ పురుషుల ప్రత్యేక ఓపీ గదులను పరిశీలించారు. అన్ని విధాలుగా రోగులకు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు విధిగా నిర్వహించాలని, శాంపిల్స్ స్వీకరొంచి, రోగులను గుర్తించాలని తగ్గట్టుగా రిఫర్ చేయాలని, మెడికల్ ఆఫీసర్లు వారంలోగా సంబంధిత వైద్యాధికారులకు రిఫర్ చేయాలని, రోగులు వెళ్లేట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పూర్తి డేటాను ప్రింటు విధంగా ఆన్లైన్ సైట్లో నమోదు చేయాలని, రిఫరల్, శాంపుల్స్ చేయడం పెరిగేటట్లు చూడాలని పలు అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచన సలహాలు ఇచ్చారు అనంతరం ఆరోగ్య మహిళా రికార్డు పుస్తకాన్ని పరిశీలించారు. ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 సమస్యలకు వైద్యం అందించడం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉదయం9 గంటల నుండి 1గంట వరకు ఓపి చూడాలని, వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం పై మరింత అవగాహన కల్పించాలని, తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికాహారం పై మహిళలకు అవగాహన కల్పిస్తూ, రాష్ట్రస్థాయిలోనే తోరూర్ పి హెచ్ సి ఉండేట్లు వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి, డిప్యూటీ డిఎం హెచ్ ఓ జి. మురళీధర్, ఆర్డీఓ ఎల్ రమేష్, మెడికల్ ఆఫీసర్ నీరజ్, ఆయుష్ సీనియర్ మెడికల్ నిరంజని, మున్సిపల్ కమిషనర్ కుమార్, తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు, నర్సులు ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రానికి చిత్తశుద్ధి లేదు

**- డబ్ల్యూఈఈ పథకం పై కేంద్ర మంత్రి సమాధానం పట్ల నామ అసంతృప్తి**

**- కేంద్రాన్ని మహిళా పథకం వివరాలు అడిగిన నామ నాగేశ్వరరావు**

**- ప్రశ్న ఒకటైతే సమాధానం ఇంకొకటా?**

ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) : ఎకనామిక్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ అండ్ సార్టప్ బై ఉమెన్ ( డబ్ల్యూఈఈ ) పథకానికి సంబంధించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఇచ్చిన సమాధానంపై బీ ఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశ్న ఒకటైతే సమాధానం మరొకటి ఇచ్చారన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా దాటవేయడమేమిటని ప్రశ్నిం చారు. డబ్ల్యూఈఈ పథకం కింద దేశంలోని మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఏమేమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ఎంపీ నామ లోక్సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఇంక్యుబేషన్ , యాక్సిలరేషన్స సపోర్ట్ ప్రోగ్రామ్ సహా ఈ కార్యక్రమం కింద లబ్ధిపొందుతున్న మహిళల సంఖ్య,గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల కోసం ప్రత్యేకించి దీర్ఘకాలిక , స్వల్పకాలిక కోర్సులు, కార్యక్రమాలకు ఏమైన ప్రణాళిక ఉందా ? అని ప్రశ్నించారు. అయితే ఈ విషయమై కేంద్ర నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వ్యవస్థాపకతమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఇచ్చిన సమాధానం సక్రమంగా లేదన్నారు. మహిళల కోసం దీర్ఘకాలిక, స్వల్పకాలిక కోర్సులు, నిధులు, ఇతర కార్యక్రమాలు గురించి అడిగితే వివరాలు ఇవ్వకుండా ఏదేదో చెప్పుకొచ్చారని నామ తెలిపారు. కొత్త కార్యక్రమాలకు ఏమైన ప్లాన్ చేస్తున్నారా? అని అడిగితే దానికి కూడా సమాధానం లేదన్నారు. డబ్ల్యూఈఈ పథకం కింద చేపడుతున్న కార్యక్రమాలకు జర్మన్ సంస్థ జిఐజి మద్దతు ఇచ్చి సహకరిస్తుందన్నారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ భాగస్వామ్యంతో దేశంలోని మహిళల నేతృత్వంలోని సంస్థల కోసం ప్రేమ్ వర్క్ పరిస్థితులను మెరుగుపర్చడంకోసం2018లో డబ్ల్యూఈఈ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందన్నారు. పారిశ్రా మిక వేత్తల కోసం వేగవంతమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, రాజస్థాన్, తదితర ఎనిమిది రాష్ట్రాల్లో మహిళా వ్యాపార సంస్థలను పెంచడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 908 మంది మహిళా పారిశ్రామిక వేత్తలకు డబ్ల్యూఈఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉందన్నారు. తెలంగాణలోని 26 జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

## ప్రతి విద్యార్థికి మార్కులతో పాటు మార్పు అవసరం

**- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




మహబూబాబాద్, తొర్రూరు మార్చి 28 (మనం ప్రతినిధి): ప్రతి విద్యార్థికి మార్కులతోపాటు మార్పు అవసరమని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లపై ప్రత్యేక ప్రేమానురాగాలు చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ప్రత్యేక అధ్యయన శిబిరం ముగింపు, పాదపూజ కార్యక్రమానికి జిల్లా పాలన అధికారులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ చదువు జీవితాల్లో వెలుగులు నింపే జ్ఞాన నేత్రమని, తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, లక్ష్యం పట్టుదల భావనతో ఎదుగుదలకు తగు ప్రోత్సాహం అందించాలని అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అన్ని సకల సౌకర్యాలు మౌలిక వసతులతో మన ఊరు - మనబడి కింద 7 వేల కోట్లుతో దఫాలవారీగా ప్రభుత్వ పాఠశాలలను అప్గ్రేడ్ చేస్తున్నామని, కమిటీలో నెంబర్ గా ఉన్నందుకు గర్వపడుతున్నానని, పాఠశాలకు వెళ్ళి వచ్చిన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రేమ మమకారాలతో చెప్పిన పాఠ్యాంశాలను అడగాలని, నేడు చెప్పిన పాఠాలను తల్లిదండ్రులు అడుగుతారనే భావన, మా కోసమే మా తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో ఉన్నారనేది పిల్లల్లో కల్పించాలని, సెల్ఫోన్ , టీవీ మాధ్యమాలకు పిల్లలను దూరంగా ఉంచాలన్నారు. వ్యక్తిగత మేధస్సును పెంపొందించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రైవేటుకు దీటుగా విద్యాభ్యాసం జరుగుతుందని 50 రోజులు నిర్వహించిన, వందేమాతరం ఫౌండేషన్ 18 సంవత్సరాల ఆకాంక్షను విద్యార్థులు 10/10 మార్కులు సాధించి పేరు ప్రతిష్టలను, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి బహుమతిగా అందించాలని మంత్రి అన్నారు. 2 తెలుగు రాష్ట్రాల్లో, దేశ విదేశాల్లో వందేమాతరం ఫౌండేషన్ సేవలు విద్యారంగంలో ఖ్యాతిని సంతరించుకున్నాయని, 18 సంవత్సరాలకు పైగా ఇలాంటి ప్రత్యేక శిక్షణ శిబిరాలతో ఎంతోమంది జీవితాల్లో రవీందర్ రావు వెలుగులు నింపారని, జీవితం విద్యార్థులకు అంకితమిచ్చిన వ్యక్తి అని, భాగస్వామిని అవుదామని వచ్చానని మంత్రి వందేమాతరం విద్యారంగంలో అందించే సేవలను కొనియాడారు.ప్రతి విద్యార్థి జీవితంలో మార్కులు కొలమానం కాదని, మార్పు అవసరమని, పిల్లలు ఎప్పుడూ చెడ్డవాళ్ళు కారని పరిస్థితులు, వారిపై ప్రభావం చూపుతాయని 400 మంది ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 50 రోజులపాటు విలువలతో కలిగిన విద్యను అందించడంతోపాటు కార్పోరేట్ స్థాయి విద్యార్థులకు దీటుగా శిబిరం ద్వారా మేల్కువలు నేర్పించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఒక్క శిబిరానికి 25 నుండి 30 లక్షల ఖర్చు వస్తుందని తెలుపనైనదని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని, నితిన్ భవనంలో ప్రత్యేకంగా బాలికలకు 10 లక్షల రూపాయలతో డార్మెంటరీ ఏర్పాటు చేయనైనదని, పూర్తి నిర్మాణ పనులకు 20 లక్షలు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో 10/10 జిపి మార్కుల దిశగా, ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాయాలని, మానవ విలువలతో జీవితం కొనసాగించుటకు చదువు ఉపయోగపడాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో మార్గదర్శనం చేసే స్థాయికి ఎదగాలని, వందేమాతరం ఫౌండేషన్ 18 సంవత్సరాల కృషిని మీ ఫలితాల్లో చూపించాలని, సుమారు 6500 జిల్లాల్లో 10వ తరగతి విద్యార్థులు చదువుతున్నట్లు, పేరెంట్స్ కు పిల్లలపై ప్రధాన నమ్మకం ఉండాలని కలెక్టర్ శశాంక అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవలేషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్, డి ఈ ఓ రామారావు, ఆర్డిఓ ఎల్ రమేష్, తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్

## ఆకునూరులో పౌరహక్కుల దినోత్సవం ఏర్పాటు చేయాలి




చేర్యాల, మార్చి 28, మనం న్యూస్ః చేర్యాల మండలంలో మేజర్ గ్రామపంచతీగా ఉన్న ఆకునూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని బిజేఆర్ యూత్ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం రోజున స్థానిక డిప్యూటీ ఎంఆర్ఓ వేణుగోపాల్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మేజర్ గ్రామపంచాయతీ అయిన ఆకునూరు గ్రామంలో దాదాపు 200 పైచిలుకు ఎస్‌టి కులాలకు చెందిన గ్రామస్తులు నివసిస్తున్నారని కాగా సామాజిక వర్గానికి చెందిన వారికి వారి హక్కుల కోసం అవగాహన కల్పించి సమాజంలో జరిగే పలు అక్రమాలు, అణిచివేత లపై వారిని చైతన్యం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమ ంలో బిజేఆర్ యువజన కమిటీ నాయకులు పుల్లని వేణు, తిమ్మాయపల్లి శశిధర్, భూమిని శ్రవణ్, మీనుగు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ



నంగునూరు, మార్చి 28, మనం న్యూస్ః మండల పరిధిలోని రాజ్‌గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రాజు గౌడ్ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు గౌడ్ మాట్లాడుతూ మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలుపరుస్తూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పూనుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నంగునూరు, మార్చి 28, మనం న్యూస్ః విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తె చ్చుకోవాలని రాజగోపాల్‌పేట ఎస్ఐ రాజు గౌడ్ అన్నారు. మంగళవారం నంగునూరు మండల పరిధిలోని అక్కనపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు అని, కావున విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మంచి జీవన విధానాన్ని అలవరుచుకొని చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రవిందర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రియేటివ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



కొండపాక, మార్చి 28, మనం న్యూస్ః సిద్దిపేట క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో తొడుపునూరి సంతోష్ సహకారంతో కొండపాక, సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులతో పాసై పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదని, సమాజంలో దాతలు చాలా మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చింత ప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, క్లబ్ నేతలు అర్వపల్లి హరికిరణ్, చకిలం రవి, శంకర్, కవిత, తాళ్ల శ్రీనివాస్, ఎస్ఎంసి ఛైర్మన్ కనకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా సమావేశాలకు తరలిన సీపీఐ నేతలు

చేర్యాల, మార్చి 28, మనం న్యూస్ః సంగారెడ్డి పట్టణంలోని టిఎన్‌జిఓ భవన్‌లో జరిగే ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ బాడీ సమావేశాలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం చేర్యాల నుండి తొమ్మిది మంది ప్రతినిధులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పార్టీ నిర్మాణం, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే ఉద్యమకారాయచరణ రూపొందించి పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశాల్లో చర్చించి భవిష్యత్ పోరాటాలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నర్సింహా, ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు మంద పవన్, సయ్యద్ జలాలుద్దీన్, కాలేక్, రాష్ట్ర నాయకులు వీర్ల ప్రకాష్‌రావు, గడిపె మల్లేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. తరలివెళ్లిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు కుడిక్యాల బాల్‌మోహన్, బాల్‌రాజులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయ నిధి..



నిజామాబాద్ రూరల్ మార్చి 28 (మనం న్యూస్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ంలోని పలువురు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న సందర్భాన్ని తెలుసుకున్న తరువాత వారికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఇందల్వాయి మోపాల్ మండలాల్లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ , జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఇద్దరి చేతుల మీదగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

1) మోపాల్ మండలం చిన్న పూర్ గ్రామానికి చెందిన బి. గంగా దాస్ కి రూ. 99,000/ వెయ్యిల రూపాయల చెక్కు పంపిణీ చేశారు.

2) ఇందల్వాయి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బి. రాజన్న కి రూ. 14,000/ వెయ్యిల రూపాయల చెక్కు పంపిణీ చేశారు. 3) ఇందల్వాయి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఎం. భూమిక కి రూ. 12,000/ వెయ్యిల రూపాయల చెక్కు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని అన్నారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుంచి అందే సాయం ఆపద్బంధువులా ఆదుకుంటుందని అన్నారు.సీఎం అందజేస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.సీఎం ఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడే ందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని తెలిపా రు.లబ్ధిదారులకు ఆర్థికసాయం మంజూరు అ య్యేలా కృషిచేసిన సీఎం కేసిఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇందల్వాయి మండల సర్పంచ్ల పోరం అ ధ్యక్షులు సత్యనారాయణ , మండల సీనియర్ నాయకులు ఉపసర్పంచ్, బిఆర్ఎస్ కా ర్యకర్త లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### అదానీ, అంబానీల దోపిడీకి

# వంత పాడుతున్న బీజేపీ ప్రభుత్వం



బోధన్ మార్చ్ 28, (మనం న్యూస్): బిజెపి ని రంకుశ పాలనకు చరమగీతం పాడాల్సిన సమ యం ఆసన్నమైందని టీపీసీసీ కోశాధికారి, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు దేశ సంపదను బిజెపి ప్రభుత్వం కేవలం ఆదాని అంబానీల వంటి కొంతమంది అస్మదీయులకు మాత్రమే దోచిపెడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని అన్నారు. మరోవైపు దేశ ప్రజలను మాయమాటలతో బురిడీ కొట్టించి ఎల్లకాలం ప్రభుత్వాన్ని కొనసాగించలేరని విమర్శించారు. ఈ దోపిడీని ప్రశ్నించే వారిపై ఈడి, సిబిఐ లను ఉసిగొలుపుతూ కేంద్రం ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఘనత గాంధీ కుటుంబా నిదని, అటువంటి గాంధీ కుటుంబాన్ని బీజేపీ చేసే తాటాకు చప్పుళ్ళు ఏమాత్రం భయపెట్టలేవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రియతమ నేత రాహుల్ గాంధీ పట్ల కక్షపూరితంగా వ్యవహరించి అనర్హత వేటు వేయడం భారత దేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుంది అని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి బిజెపి ప్రభుత్వ ఒంటెత్తు పోకడను నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు దేశ ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందనను చూసి బిజెపి కోటలు బీటలు వారుతున్నాయని అన్నారు. బిజెపి అగ్ర నాయ కులలో వణుకు స్పష్టంగా కనబడుతున్నదని అ న్నారు. ఆ భయాన్ని కప్పిపుచ్చుకోవడానికే కుట్ర పూరిత చర్యలకు తెరలేపుతుందని అన్నారు. ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకొని రాబోయే ఎన్నికలలో విచక్షణతో ఓటు వేసి ప్రజా సంక్షేమం కోరే కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీ తో అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాదర్, పీసీసీ ప్రతినిధి గంగాశంకర్, బోధన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాషా మొయిన ుద్దీన్, రెంజల్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, నవీపేట్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, గైని పోచయ్య వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నంగునూరు, మార్చి 28, మనం న్యూస్ః మండల కేంద్రమైన నంగునూరులోని నల్ల పోచమ్మ దేవాలయ ఆవరణలో నేడు నిర్వహించనున్న తెరాస పార్టీ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిద్దన్నపేటలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రైతుబాంధవుడిగా కృషి చేస్తున్నారన్నారు. నేడు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల తెరాస నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హరీష్‌రావు హాజరవుతారని, ప్రతి గ్రామం నుండి తప్పనిసరిగా 200 నుండి 300 మంది వరకు ప్రజలు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకట్‌రెడ్డి, సంగు సురేందర్, పిఏసిఎస్ ఛైర్మన్ ఎల్లంకి మైపాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలఅ ధ్యక్షులు కృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ ఛైర్మన్ నాగేంద్రం, ఎంపిటిసిలు బెదురు తిరుపతి, బాబు, నాయకులు కారెడ్ల లక్ష్మారెడ్డి, మల్లేశం, వేణు చక్రవర్తి, మల్లేశం, రాజుగౌడ్, సర్పంచ్‌లు బిక్షపతి నాయక్, రాజేందర్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## పాఠశాల విద్యార్థులకు దోమతెరల పంపిణీ



బోధన్ మార్చ్ 28, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు చిన్న పిల్లల ఆరోగ్య జాగ్రత్త పట్ల దృష్టిసారించాలని కెప్టెన్ కరుణాకర్ రెడ్డి మంగళవారం కెప్టెన్ కరుణాకర్ ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గంలో దోమతెరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బోధన్ మండలంలోని కల్దుర్కి జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు రాంపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ దోమతెరలు పంపిణీ చేయడం జరిగినది. చిన్నపిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లలకు దోమకాటు వలన సంక్రమించే వ్యాధులు డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా దోమతెరలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి భాస్కర్ రాజు,మాజీ కౌన్సిలర్ ఫయాజుద్దీన్, లొల్లి పర్వయ్య ,రాజగుప్తా,రాజశేఖర్, సాయి రెడ్డి,కల్దుర్కి సహకార సంఘం వైస్ ఛైర్మన్ సురేష్,పిట్ట అబ్బయ్య, రిత్విక్,తదితరులు పాల్గొన్నారు.

## నా తండ్రి ప్రాణానికి పోలీసు రక్షణ కావాలి




నిజామాబాద్ ప్రతినిధి మార్చ్ 28 (మనంన్యూస్):--నా తండ్రి అయిన ధర్మపురి శ్రీనివాస్ ప్రాణానికి హాని జరుగుతుందని , ఈ హాని జరగడానికి కారకులు ఎవరో కాదు నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అరవిందే ననీ తక్షణమే పోలీసు రక్షణ కావాలని ధర్మపురి సంజయ్ రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. నాకన్నా ముందు డిఎస్ కు భద్రత కల్పించాలనీ కాంగ్రెస్ పార్టీ స్వయంగా డీజీపీ కి ఫిర్యాదు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ధర్మపురి సంజయ్ అన్నారు.ముఖ్యంగా రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ధర్మపురి అరవింద్ నా నాన్న పైహెల్త్ బులెటిన్ లేటర్లో పార్టీ లకు దూరంగా ఉండాలని రాయడం హాస్యాస్పదం ఉందని ఆయన అన్నారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ అనే నాయకుడికి ఎం మాట్లాడాలో అర్థం కావడం లేదనీ ఆయన అన్నారు. ప్రసిడెంట్ ఆఫ్ అమెరికా అయిన సరే ఆఫీస్ కి వెళ్లి పని చేయాల్సిందేనని పార్టీ లో ఎవరు చేరిక సామాన్య కార్యకర్త లాంటి వాడే అని అయన అన్నారు. నేను సోమవారం రోజు మా తండ్రి డీఎస్ కు ఫోన్లో మాట్లాడుతుంటే ప్రస్తుతం ఇంట్లో నన్ను వేధిస్తున్నారనీ అని ఫోన్లో స్పష్టంగా చెప్పడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేను అధిష్టానం ఆదేశిస్తే అరవింద్ పై పోటీకి చేయడానికి సిద్ధంగా ఉన్నాననీ ఆయన అన్నారు. ధర్మపురి అరవింద్ కు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదనీ ఆయన ఆరోపించారు. డీఎస్ కాంగ్రెస్ లో జాయిన్ అవడం వల్లే సంతోషంగా ఉన్నారని ధర్మపురి సంజయ్ తెలియజేశారు.

## ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

కొండపాక, మార్చి 28, మనం న్యూస్ః రెడ్డిలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని బందారం గ్రామంలో ఏప్రిల్ 11న ముస్తాబాద్ చౌరస్తా సిద్దిపేట లో జరిగే నిరసన దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ సీఎం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పొ రేషన్ ఏర్పాటు చేసి రెడ్డిలలో నిరుపేదలకు న్యాయం చేకూర్చాలన్నారు. రెడి ్డలలో కడు పేదరికంలో ఉన్న వారు చాలా మంది ఉన్నారని, వారికి న్యాయ ం చేసేలా వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.మాజీ సర్పంచ్ ని మ్మ దుర్గారెడ్డి, నిమ్మ మల్లారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు నర్ర మల్లారెడ్డి, ప్రజప్రతినిధులు కామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రామ్‌రెడ్డి, కర్నాకర్‌రెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత అవినీతిపరుడు నరేంద్ర మోడీ

- కార్పొరేట్ దోస్తుల 12 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిండు
- ఎల్ఐసి ల ఉన్నయి పేదల పైసలు.. అదానికి దోచిపెట్టినవ్.
- పెట్రోల్,డీజిల్,గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి పేదోల్ల పొట్ట గొడుతున్నవ్
- దేశంలో అసలు దొంగ ప్రధాని మోడీనే
- మోడీ అహంకారీ.. ఎమర్జన్సీ రోజుల కంటే హేయమైన చర్యలు.
- ఆయన పరిస్థితి ఏ తండ్రికి కూడా రావొద్దు

మోర్తాడ్ మార్చి 28 (మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల క్లస్టర్ 2 గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు, పార్టీ జిల్లా ఇంఛార్జి మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నాపెద్ద తేడా లేకుండా కుటుంబ సమేతంగా అందరు ఆత్మీయ సమ్మేళనానికి రావడం పట్ల మంత్రి వేముల సంతోషం వ్యక్తం చేశారు. సమావేశ ప్రాంగణంలో కలియ తిరుగుతూ..సమ్మేళనానికి వచ్చిన వారు మంచి చెడులు అడుగుతూ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. మంత్రితో పలువురు కుటుంబ సభ్యులు ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు. మంత్రి ఓపిగ్గా సుమారు 200 మంది కుటుంబాలతో ఫోటోలు దిగి వారిలో నూతనోత్తేజాన్ని నింపారు. కలుపుగోలుతనంతో సమ్మేళన ప్రాంగణమంతా పండుగ వాతావరణంలో కోలాహలంగా కన్పించింది. పలువురు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తమ నాయకుడు వేముల ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గంలో, మోర్తాడ్ ప్రాంతంలోని గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ఈ సమ్మేళనం వేదికగా వివరించారు. తమకు అన్ని విధాల అండగా నిలిచే ఇట్లాంటి నాయకున్ని వదులుకునే ప్రసక్తే లేదని వారి మాటల్లో స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఇంఛార్జి మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్.. అధినేత కేసీఆర్ పంపిన సందేశాన్ని బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి. ప్రసంగించారు.రేవంత్ రెడ్డి అనే వ్యక్తి మంత్రి కేటీఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడు. ప్రతి దానిపై అబద్దాలు ఆడుతూ బురద జల్లుతున్నారు. బండి సంజయ్, అరవింద్ ఎమ్మెల్సీ కవిత పై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారు. కవితకు సంబంధం లేని కేసులో ఇరికించి ఆమెను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. దేశంలో అసలు దొంగ ప్రధాని నరేంద్ర మోడీ. దేశంలో బడా కంపెనీలు లోన్లు తీసుకుంటాయి. అలా తీదుకున్న వారి రూ. 12 లక్షల కోట్లు మాఫీ చేశాడు మోడీ. కేసీఆర్ ఎందుకు మాఫీ చేశావని అడిగితే కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మోర్తాడ్ మండల కేంద్రంలో జరిగిన బి ఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అన్నారు .మంత్రి ప్రశాంత్ రెడ్డి. మోడీ ఫ్రెండ్ ఆదాని, ఒకప్పుడు అతని ఆస్తి 50 వేల కోట్లు. ఇప్పుడు 12 లక్షల కోట్లు. ఎల్ ఐ సి కి 60 వేల కోట్లు నష్టం వచ్చిొంది. ఈ డబ్బులు మోడీ అదాని కంపెనీలో పెట్టాడు. ఎల్ ఐ సి, బ్యాంకు నష్టపోతే ప్రజలు నష్టపోయినట్లే.... ఇది అన్యాయాన్ని కేసీఆర్ అడిగితే కవితపై కేసుల్లో ఇరికిస్తున్నారు. లక్షా 50 వేల కోట్లు కాజేసిన అదానిపై చర్యలు తీసుకోరేందుకు అని ప్రశ్నించారు మంత్రి ప్రశాంత్ రెడ్డి. పేపర్ లీక్ విషయంలో అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు మంత్రి వేముల. నరేంద్ర మోడీ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఎమర్జెన్సీ రోజుల కంటే హేయమైన చర్యలు చేపడుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో రూపాయి విలువ పతనమైంది. సిలిండర్ ధర రూ. 400 నుంచి రూ.1200 పెరిగింది. పప్పు, అప్పుల ధరలు పెరిగిపోయాయి. డీజిల్ ధర రూ. 40 నుంచి రూ. 100 అయ్యింది. దీంతో ట్రాన్స్ పోర్ట్ ధర పెరిగి నిత్యావసర సరుకుల మీద ప్రభావం చూపుతోంది. వాళ్ళ అవినీతి గురించి మాట్లాడితే.... కేసులు పెడుతున్నారు. రాహుల్ గాంధీ మీద అనవసరంగా... కేసులు పెట్టారు. లలిత్ మోడీ, నీరవ్ మోడీ ఇలా 6 గురు మోడీలు డబ్బులు కాజేసి విదేశాల్లో తలదాచుకున్నారు. రాహుల్ గాంధీ అన్న మాట ఏంటంటే మోడీ పేరుతో ఉన్న గుజరాత్ కు చెందిన 6 గురు అని అంటేనే ఆయన్ను ఎంపీ గా డిస్ క్వాలిఫై చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఇలాంటి సంఘటన జరగలేదు. ఎమర్జెన్సీ కంటే చాలా అన్యాయం జరుగుతోంది.దొన్పాల్ అనే గ్రామంలో 300 ఇల్లు ఉంటే 316 మందికి పెన్షన్లు, రైతు బంధు కింద 375 మందికి రైతు బంధు ఇలా ఏ చిన్న గ్రామాన్ని వదలకుండా కేసీఆర్ సంక్షేమ పథకాలు జరుగుతున్నాయి. ప్రజలు అండగా ఉండాలని అడిగే హక్కు కేసీఆర్ కు ఒక్కడికే ఉంది. పెద్దాయన డి.ఎస్ పరిస్థితి ఏ తండ్రికి రావొద్దు.. అభివృద్ధి చూసి ఓర్వలేక ఎంపీ అరవింద్ లేనిపోని మాటలు మాట్లాడుతున్నాడు. నీ ఇంట్లోనే రెండు పార్టీలు ఉన్నాయి. పెద్ద కొడుకు, చిన్న కొడుకు రాజకీయాలు అనారోగ్యంగా ఉన్న తండ్రిని ఇబ్బంది పెడుతున్నారు. డీఎస్ కాంగ్రెస్ లో చేరలేదని భార్య ఒక వైపు లేఖ రాసింది. కాంగ్రెస్ లో చేరాడని పెద్ద కొడుకు, చేరలేదని చిన్న కొడుకు. 5 రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బాండు పేపర్ రాసిచ్చి 5 ఏళ్ల వుతున్నా.... పసుపు బోర్డు లేదు. బాండు పేపర్ విలువను కూడా తగ్గించాడు అరవింద్. ఎంపీగా అరవింద్ జిల్లాకు ఏం చేశాడు అని అడిగితే.... సమాధానం చెప్పకుండా బూతులు తిడుతున్నాడు. ఎంపీ అరవింద్ వల్ల ఇంట్లో తల్లి దండ్రులకు మనశ్శాంతి లేదు. పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి లేదని అన్నారు.కచ్చితంగా పసుపు రైతుల ఉసురు తగిలిందన్నారు మంత్రి వేముల. ఆత్మీయ సమ్మేళనంలో మహిళల ఆనందం. మంత్రి వేముల పాల్గొన్న మహిళా సమ్మేళనంలో మోర్తాడ్ మండలంలోని 10 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కొందరు మహిళలు మాట్లాడుతూ తమ గ్రామంలో జరిగిన అభివృద్ధి బాగుందని తమకు సంక్షేమ పథకాలు సంతోషాన్నిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# తొలినాళ్లలో విరాట్‌ను అహంకారిగా భావించా

### అతని ఆట చూశాక నా అభిప్రాయం మారింది
### ఏబీ డివిలియర్స్

న్యూఢిల్లీ: టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కెరీర్ ఆరంభంలో ఇప్పటి కన్నా దూకుడుగా ఉండేవాడు. అంతర్జాతీయ మ్యాచ్ అయినా.. దేశీయ లీగ్‌లోనైనా ఇలాగే ఉండేవాడు. అప్పట్లో విరాట్ కోహ్లీకి అహంకారం ఎక్కువనే విమర్శలూ వచ్చాయి. తాను కూడా ఇలానే విరాట్ గురించి అనుకున్నానని ఐపీఎల్‌లో ఒకప్పటి సహచరుడు ఏబీ డివిలియర్స్ గుర్తు చేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్ మరో మూడు రోజుల్లో ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్‌తో జరిగిన చర్చా కార్యక్రమంలో ఏబీడీ మాట్లాడాడు. విరాట్ గురించి తొలి నాళ్లలో ఏమనుకున్నావు అని గేల్ అడిగిన ప్రశ్నకు ఏబీడీ సమాధానం ఇచ్చాడు. వీరిద్దరూ విరాట్ కోహ్లీతో కలిసి



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఆడిన విషయం తెలిసిందే.''నేను ఇప్పటికే చాలాసార్లు సమాధానం ఇచ్చా. విరాట్‌ను తొలిసారి కలిసినప్పుడు అహంకారిగా భావించా. అతడి హెయిర్‌స్టైల్, ఆడంబరంగా ఉన్న విధానం చూసిన తర్వాత నేను అలా అనుకున్నా. అయితే, కోహ్లీ ఆత్మవిశ్వాసం స్థాయి మాత్రం అదుర్స్. అతడి ఆటను చూశాక నా అభిప్రాయం మారింది. అయితే, విరాట్ మానవత్వాన్ని దగ్గర నుంచి గమనించాక గౌరవం పెరిగింది. నేను తొలిసారి కోహ్లీని కలిసినప్పుడు అతడి చుట్టూ ఏవో అడ్డంకులు ఉన్నాయనిపించింది. అతడు ఆకాశం నుంచి భూమి మీదకు దిగాల్సిన అవసరం ఉందని అనుకున్నా. తొలినాళ్లలో అతడి వ్యవహార శైలిని ఇష్టపడలేదు కానీ.. ఇప్పుడు అతడు అత్యున్నత వ్యక్తిత్వం కలిగిన ఆటగాడు'' అని డివిలియర్స్ తెలిపాడు. ఎలాంటి డ్యాన్స్ అయినా నాదే విజయం: గేల్ విరాట్ కోహ్లీతో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాలను నిర్మించిన క్రిస్ గేల్ కూడా తన డ్రెస్సింగ్ రూమ్ అనుభవాలను చెప్పాడు. ''విరాట్ కోహ్లీ, ఇతర సభ్యులతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోవడం బాగుంది. ఎప్పుడూ సరదాగా ఉండేవాళ్లం. డ్యాన్స్ చేస్తూ సంతోషంగా గడిపేశాం. విరాట్ కోహ్లీలోనూ అద్భుతమైన నైపుణ్యం ఉంది. అతడూ తన డ్యాన్స్ చేసేవాడు. అయితే, ఇండియన్ డ్యాన్స్ అయినా కరేబియన్ డ్యాన్స్ అయినా క్రిస్ గేల్‌దే విజయం (నవ్వుతూ)'' అని గేల్ గుర్తు చేసుకున్నాడు.

## క్రికెట్ కిట్ కోసం పాల ప్యాకెట్లు వేశాడు..

### రోహిత్ శర్మ గురించి సంచలన విషయాలు బయటపెట్టిన ప్రజ్ఞాన్ ఓజా



న్యూఢిల్లీ: టీమిండియా మాజీ క్రికెటర్ ప్రజ్ఞాన్ ఓజా.. భారత క్రికెట్ జట్టు ప్రస్తుత సారధి రోహిత్ శర్మకు సంబంధించి బయటి ప్రపంచానికి తెలియని ఓ సంచలన విషయాన్ని బయటపెట్టాడు. టీమిండియాతో పాటు ఐపీఎల్లో ముంబై ఇండియన్స్కు కలిసి ఆడిన ఈ ఇద్దరు చాలా సన్నిహితంగా మెలిగేవారు. ఒకరి కష్టాలు ఒకరు షేర్ చేసుకోవడంతో వీరి స్నేహ బంధం మరింత బలపడింది. సెటిల్ అవ్వకముందు హిట్మ్యాన్ కష్టాలను దగ్గరి నుండి చూసిన ఓజా.. ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన రోహిత్.. ఒకానొక సందర్భంలో (అండర్-15 ఆడే రోజుల్లో) కిట్ కొనేందుకు పాల ప్యాకెట్లు డెలివరీ చేసేవాడని ఓజా తెలిపాడు. అక్కడి నుంచి మొదలైన హిట్మ్యాన్ జర్నీ ఇవాళ ఎక్కడుందో చూస్తుంటే చాలా గర్వంగా ఉందని తెలిపిన ఓజా.. టీమిండియా కెప్టెన్ని ప్రశంసల వర్షం కురిపించాడు. రోహిత్ యువతరానికి ఆదర్శప్రాయుడని కొనియాడిన ఓజా.. ఫైవ్ టైమ్ ఐపీఎల్ విన్నింగ్ కెప్టెన్ను ఆకాశానికెత్తాడు. ఈ వార్త ప్రస్తుతం సోషల్మీడియాలో వైరలవుతోంది. ఇదిలా ఉంటే, రోహిత్ శర్మ మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న ఐపీఎల్-2023 సీజన్ సన్నాహకాల్లో బిజీగా ఉండగా, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ అయిన ఓజా తన పనుల్లో తాను బిజీగా ఉన్నాడు. గత రెండు సీజన్లుగా పేలవ ప్రదర్శన కనబరుస్తున్న ముంబై ఇండియన్స్ను ఎలాగైనా గాడిలో పెట్టాలని భావిస్తున్న హిట్మ్యాన్, తదనుగుణంగా వ్యూహాలు రచించడంలో నిమగ్నమై ఉన్నాడు. ఏప్రిల్ 2న ఆర్సీబీతో జరిగే మ్యాచ్తో ముంబై ఇండియన్స్ ఐపీఎల్-2023 సీజన్ జర్నీ మొదలవుతోంది.

## లక్నోకు బలం ఆ ఇద్దరే..



న్యూఢిల్లీ: ఐపీఎల్ – 2023లో స్టార్ బ్యాటర్లు క్వింటన్ డికాక్, కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ప్రధాన బలమని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ అన్నాడు. కానీ, ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు వెళ్లడం కష్టమేనని అంచనా వేశాడు. దానికి కారణం ఆ జట్టు బౌలింగ్ విభా గం బలహీనంగా ఉండటమే కారణంగా పేర్కొన్నాడు. ''కేఎల్ రాహుల్, క్వింటన్ డికాక్ ప్రత్యేకమైన ఆటగాళ్లు. వారి బలాలు, బలహీనతలు ఒకదానినొకటి భర్తీ చేస్తాయి. కాబట్టి వారు ఈ సీజన్లో రాణిస్తారని భావిస్తున్నాను. అయితే, ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు వెళ్తుందని మాత్రం నేను అనుకోవట్లేదు. ఎందుకంటే ఆ జట్టు డెత్ బౌలింగ్‌లో బలహీనంగా ఉంది. మార్కస్ స్టొయినిస్, నికోలస్ పూరన్, కృనాల్ పాండ్య, దీపక్ హుడా వంటి బ్యాటర్లతో జట్టు బలంగా ఉంది. వారు రాణించి గొప్ప స్కోరును ప్రత్యర్థి ముందు ఉంచితే జట్టుకు లాభం చేకూరే అవకాశం ఉంది'' అని తెలిపాడు.''లక్నోలో అందరూ ఆత్రుతగా ఎదురుచూసేది నికోలస్ పూరన్ కోసమే. ఎందుకంటే వేలంలో చాలా ఎక్కువ మొత్తం చెల్లించి అతడిని లక్నో సొంతం చేసుకుంది. గత సీజన్లో అతడు రాణించలేదు. కానీ, అతడు ఎంత విధ్వంసకరమైన ఆటగాడో మనకు తెలుసు. ఇన్నింగ్స్ ఆరం భం లోనే అతడు ఎక్కువ స్ట్రైక్‌రేట్‌తో గొప్పగా రాణించగలడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగే దీపక్ హుడా ఈ సీజన్లో ఆడతాడని అనుకుంటున్నా. అతడు తన దూకుడు స్వభావాన్ని కొనసాగి స్తాడని ఆశిస్తున్నా'' అని పేర్కొన్నాడు. ఇక లఖ్నవూ ఏప్రిల్ 1న దిల్లీ కాపిటల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది.

## శ్రీలంకకు ఏదీ కలిసి రావడం లేదు..

### కివీస్‌తో రెండో వన్డే వర్షార్పణం.. అంతలోనే మరో షాక్



కొలంబో: 2 టెస్టులు, 3 వన్డేలు, 3 టీ20ల సిరీస్ ఆడేందుకు న్యూజిలాండ్ గడ్డపై అడుగుపెట్టిన శ్రీలంకకు ఏది కలిసి రావడం లేదు. 2-0తో టెస్ట్ సిరీస్ గెలిచి డబ్ల్యూటీసీ ఫైనల్కు వెళ్లాలని భావించిన ఆ జట్టును ఆతిథ్య దేశం చావుదెబ్బకొట్టగా.. కనీసం వన్డే సిరీస్ అయినా గెలిచి వన్డే వరల్డ్కప్కు నేరుగా అర్హత సాధించాలని భావిస్తే, ఆ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు.తొలి వన్డేలో ఓటమిపాలై వరల్డ్ కప్‌నకు నేరుగా అర్హత సాధించే అవకాశాలను దాదాపుగా చేజార్చుకున్న శ్రీలంక.. కివీస్‌తో ఇవాళ (మార్చి 28) జరగాల్సిన రెండో వన్డే వర్షార్పణం కావడంతో వరల్ కప్‌నకు నేరుగా అర్హత సాధించే అశలను పూర్తిగా వదిలేసుకుంది. ఇంతలోనే ఆ జట్టుకు ఐసీసీ మరో షాకిచ్చింది. దీంతో శ్రీలంక అధి కారికంగా వరల్డ్కప్ రేసు నుంచి నిష్క్రమించింది. .కాగా, క్రైస్ట్ చర్చ్ వేదికగా న్యూజిలాండ్‌తో ఇవాళ జరగాల్సిన రెండో వన్డే వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దైంది. దీంతో శ్రీలంక సిరీస్ గెలిచే అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికే తొలి వన్డేలో నెగ్గిన కివీస్ 3 మ్యాచ్ల సిరీస్లో 2 వన్డేల అనంతరం 1-0 ఆధిక్యంలో ఉంది. ఒకవేళ శ్రీలంక ఆఖరి వన్డేలో గెలిచినా సిరీస్ డ్రా అవుతుందే తప్ప, ఒరిగేదేమీ ఉండదు. మూడో వన్డే మార్చి 31న హామిల్టన్ వేదికగా జరుగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య 3 మ్యాచ్ల టీ20 సిరీస్ జరుగనుంది.

## మహిళా క్రికెటర్ స్నేహ్ రానా కోచ్‌పై పోక్సో కేసు



న్యూఢిల్లీ: భారత మహిళా క్రికెటర్ స్నేహ్ రానా కోచ్ నరేంద్ర షాపై లైగింక వేధింపుల కేసు నమోదు అయింది. ఒక అమ్మాయిని వేధిస్తున్నట్టు ఆడియో ఆధారం లభించడంతో అతడిపై ఉత్తరాఖండ్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఆడియో లీక్ విషయం తెలియగానే నరేంద్ర ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చమోలి జిల్లాకు చెందిన మైనర్ అమ్మాయి చదువుకుంటూనే డెహ్రాడూన్‌లో క్రికెట్ శిక్షణ తీసుకుం టోంది. ఆమెతో నరేంద్ర అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఆ అమ్మాయితో ఫోన్లో అతను అసభ్యకరంగా మాట్లాడుతున్న ఆడియో క్లిప్ బయటకు వచ్చింది. ఆ ఆడియో వైరల్ కావడంతో అతడిపై పోక్సో చట్టం, ఐపీసీ సెక్షన్ 506తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు బుక్ చేశామని నెహ్రూ కాలనీ పోలీస్ స్టేషన్ ఇంఛార్జ్ లోకేంద్ర బహుగుణ తెలిపాడు. అంతేకాదు ఈ కేసుకు సంబంధించి దర్యాప్తును ముమ్మరం చేశామని ఆయన వెల్లడించాడు.

**పదవి నుంచి తొలగింపు**

ప్రస్తుతం స్నేహ్ రానాకు కోచ్గా ఉన్న నరేంద్ర ఉత్తరాఖండ్ క్రికెట్ సంఘం మాజీ సభ్యుడు. నరేంద్రపై కేసు నమోదు కావడంతో ఉత్తరాఖండ్ క్రికెట్ అసోసియేషన్ (ఇఅ) అతడిని మహిళా క్రికెట్ కో-కన్వీనర్ పదవి నుంచి తొలగించింది. ఈమధ్యే ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ తొలి సీజన్లో రానా గుజరాత్ జెయింట్స్(ఎజ్జిట్బ ఎజ్జ్టేట)కు ఆడింది. తొలి మ్యాచ్లో గాయపడిన కెప్టెన్ బేత్ మూనీ టోర్నీ మొత్తానికి దూరం కావడంతో యాజమాన్యం ఆమెకు సారథ్య బాధ్యతలు అప్పగించింది. అయితే.. కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించిన గుజరాత్ ప్లే ఆఫ్స్కు చేరలేదు. టేబుల్ టాపర్స్ ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫైనల్లో అడుగుపెట్టాయి. ఉత్కంఠ రేపిన టైటిల్ పోరులో ముంబై 7 వికెట్ల తేడాతో ఢిల్లీపై గెలుపొందింది. నాట్ స్కీవర్ బ్రంట్ అర్ధ శతకంతో చెలరేగడంతో ఆ జట్టు తొలి సీజన్ చాంపియన్గా అవతరించింది.

## 'బాబర్ కంటే కోహ్లీనే బెస్ట్ ప్లేయర్'.. పాక్ మాజీ బౌలర్ ప్రశంసల జల్లు..



న్యూఢిల్లీ: ఎప్పుడూ భారత్, టీమిండియా ఆటగాళ్ల మీద నోరు పారేసుకునే పాక్ మాజీలు ఈ మధ్య తమ పంథా మార్చుకున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా టీమిండియా ప్లేయర్ల మీద ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. రెండు రోజుల క్రితం పాక్ మాజీ ఆఫ్ స్పిన్నర్ సక్లైన్ ముస్తాన్ 'సచిన్, రాహుల్ ద్రావిడ్ మైదానంలో చిరుతలు, వారిని ఔట్ చేయడం అంత తేలిక కాదు' అని కీర్తించాడు. తాజాగా పాక్ మాజీ ఆల్రౌండర్ అబ్దుల్ రజాక్ కోహ్లీని తన పొగడ్తలతో ముంచెత్తాడు. అంతేకాక తన దేశానికి చెందిన బాబర్ అజామ్ కంటే కింగ్ కోహ్లీ అత్యుత్తమ ఆటగాడని పేర్కొన్నాడు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఈ పాక్ మాజీ ఆటగాడు విరాట్ ప్రపంచ స్థాయి ఫిట్‌నెస్‌ని కలిగి ఉన్నాడని, ఆ విషయంలో బాబర్ అజామ్ తేలిపోతాడని తెలిపాడు. 'విరాట్ కోహ్లీ అత్యుత్తమ ఆటగాడు. కెప్టెన్‌గా కూడా జట్టును అద్భుతంగా నడిపించాడు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటూ.. టీమ్ నైపుణ్యాలను చక్కగా వినియోగించుకుంటాడు. విరాట్‌లో మరో అత్యుత్తమ విషయం తన ప్రపంచస్థాయి ఫిట్నెస్. ఇక విరాట్‌తో పోలిస్తే బాబర్ అజామ్ ఫిట్‌నెస్ చాలా పూర్‌గా ఉంటుంది. అంతర్జాతీయంగా వన్డేల్లోనూ బాబర్ అజామ్ టాప్ ప్లేయర్. ఫార్మాట్ ఏదైనా నిలకడగా ఆడతాడు. విరాట్‌తో బాబర్‌ను పోల్చాల్సిన అవసరం లేదు. ఇదెలా ఉంటుందంటే.. కపిల్ దేవ్, ఇమ్రాన్ ఖాన్ మధ్య పోలిక పెట్టినట్లు ఉంటుంది. కాబట్టి, విరాట్ కోహ్లీ భారత్ అత్యుత్తమ ఆటగాడు. బాబర్ పాక్‌కు చెందిన టాప్ ప్లేయర్. ప్రతిదేశానికి వారిలాంటి ప్లేయర్లు ఉంటారు. వీరిద్దరూ ప్రపంచస్థాయి ఆటగాళ్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, ఫిట్నెస్ విషయంలోనే వీరి మధ్య కాస్త తేడా ఉంటుంది. ఆ విషయంలో కోహ్లీదే పైచేయి. అందుకే బాబర్ కంటే విరాట్ అత్యుత్తమం' అని అబ్దుల్ రజాక్ తెలిపాడు. పాక్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్.. భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ ఓ రేంజ్లో ఆకాశానికి ఎత్తేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. అటు కోహ్లీ అభిమానులు మాత్రం రజాక్ తమ అభిమాన క్రికెట్ప చేసిన కామెంట్స్ పట్ల పొంగిపోతున్నారు.

## మన్కడింగ్ చేశాడని కోపంతో బ్యాట్ విసిరేసిన క్రికెటర్..

### నెట్టింట వీడియో వైరల్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్లో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. బౌలర్ మన్కడింగ్ చేయడంతో చిర్రెత్తుకొచ్చిన బ్యాటర్ ఏం చేశాడో తెలుసా..? కోపంగా బ్యాట్ను విసిరేశాడు. అంతే కాదు ఆ బౌలర్ను దూషించుకుంటూ మైదనాం వీడాడు. క్లారెమాంట్, న్యూ నార్ఫోక్ జట్లు తలపడిని మ్యాచ్లో ఈ సంఘటన జరిగింది. నాన్‌స్ట్రయిక్లో ఉన్న జరోడ్ కయే బౌలర్ బంతి విసరడానికి ముందే క్రీజు దాటాడు. అది గమనించిన బౌలర్ వెంటనే మన్కడింగ్ చేసి, ఔట్ అంటూ అంపైర్ వైపు చూశాడు. దాంతో, ఫీల్ అంపైర్ వెంటనే ఔట్ ఇవ్వకుండా థర్డ్ అంపైర్ నిర్ణయానికి వదిలేశాడు. థర్డ్ అంపైర్ జరోడ్‌ను ఔట్‌గా ప్రకటించాడు.ఊహించని పరిణామంతో తీవ్ర అసంతృప్తికి గురైన అతను పెవిలియన్ వెళ్తూ వెళ్తూ బ్యాట్, గ్లోవ్స్‌ను దూరంగా విసిరేశాడు. అంతేకాదు ఆ బౌలర్, అంపైర్‌పై జరోడ్ అసహనం వ్యక్తం చేశాడు. నాన్ స్ట్రయికర్ రనౌట్ చట్టబద్ధమేనని ఐసీసీ, మరిలేబోన్ క్రికెట్ క్లబ్ పదేపదే చెప్పినా ఆస్ట్రేలియన్లు దాన్ని తేలికగా తీసుకోవడం లేదు అనడానికి ఇదొక ఉదాహరణ. మొదట బ్యాటింగ్ చేసిన న్యూ నార్ఫోక్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 263 రన్స్ చేసింది. ఛేజింగ్లో క్లరెమాంట్ జట్టు 214 పరుగులకే ఆలౌట్ అయింది. జరోడ్ కయ (43),రిక్‌మార్టిన్(70)మాత్రమే రాణించారు.కీలక ఇన్నింగ్స్ ఆడుతున్న సమయంలో మన్కడింగ్ ద్వారా ఔట్ కావడంతో జరోడ్ తీవ్రంగా నిరాశ చెందాడు.

## ఓటీటీలోనూ దూసుకుపోతున్న 'బలగం'..




స్టార్ హీరోహీరోయిన్స్ కాకుండా.. కంటెంట్ బాగుంటే ఎంత చిన్న అయినా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ చేస్తుందని మరోసారి నిరూపించింది బలగం చిత్రం. తెలుగు తెరపై కమెడియన్‌గా అలరించిన వేణు యెల్దండి రూపొందించిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్‌పై శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మించిన బలగం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో ప్రియదర్శి, కావ్య కళ్యాణ్ రామ్, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు ప్రధాన పాత్రలలో నటించారు. ఎలాంటి అంచనాలు లేకుండా చిన్నగా మార్చి 3న విడుదలైన ఈ పాజిటివ్ టాక్ సంపాదించుకుంది. అంతేకాకుండా ప్రతి ప్రేక్షకుడిని ఎమోషనల్ గా టచ్ చేసిందని ఆడియన్స్ చెప్పుకొచ్చారు. అటు బాక్సాఫీస్ వద్ద భారీగానే వసూళ్లు రాబట్టిన ఈ సినిమ యా.. అతి తక్కువ సమయంలోనే ఓటీటీలోకి వచ్చింది.థియేటర్లలో రిలీజ్ అయి నెల తిరక్కుండానే అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చింది బలగం చిత్రం. ఓవైపు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నప్పటికీ థియేటర్లలోనూ భారీగానే వసూళ్లు రాబట్టింది ఈ చిత్రం. బలగం బ్రేక్ ఈవెన్ టార్గెట్ రూ. 1.2 కోట్లు కాగా.. మొదటి వీకెండ్‌కే బ్రేక్ ఈవెన్ సాధించింది. ఇక 24 రోజులు పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా రూ. 10.37 కోట్లు షేర్ రాబట్టింది. ఇప్పటివరకు ఈ రూ.9.17 కోట్లు రాబట్టినట్లు తెలుస్తోంది.మరోవైపు ఓటీటీలోనూ దూసుకుపోతుంది బలగం చిత్రం. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తుంది. డిజిటల్ ప్లాట్ ఫాంలో టాప్ 2 ట్రెండింగ్ లో ఉంది. అంతేకాకుండా.. రికార్డ్ స్థాయిలో వ్యూస్ అందుకుంటుంది ఈ చిత్రం. ఈ తో దర్శకుడిగా భారీ విజయాన్ని అందుకున్నారు వేణు యెల్దండి. ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందించారు.

## మీకు ఎప్పటికీ రుణపడి ఉంటా..

### 20 ఏళ్ల సినీ ప్రస్థానంపై బన్నీ పోస్ట్



'గంగోత్రి' సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అల్లు అర్జున్. నాటి నుంచి ప్రతి సినిమాకు వైవిధ్యం చూపుతూ తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక 'పుష్ప' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సంపాదించుకున్నాడు. ఈ ఐకాన్ స్టార్ సినీరంగ ప్రవేశం చేసి నేటితో రెండు దశబ్దాలు పూర్తయింది. ఈ సందర్భంగా బన్నీ తన అభిమానులకు థ్యాంక్స్ చెబుతూ సోషల్మీడియాలో ఓ స్పెషల్ పోస్ట్ చేశాడు.''నేను చిత్ర పరిశ్రమకు వచ్చి నేటితో 20 ఏళ్లు పూర్తయింది. మీరందరూ ప్రేమాభిమానాలతో నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారు. నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న మీ అందరికీ ధన్యవాదాలు. నేడు నేను ఈ స్థాయిలో ఉండడానికి ప్రేక్షకులు, అభిమానులే కారణం. ఎప్పటికీ మీకు రుణపడి ఉంటాను'' అంటూ తన అభిమానులకు బన్నీ కృతజ్ఞతలు తెలిపాడు.ఈ సందర్భంగా అల్లు అర్జున్‌కు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'సినిమాలపై మీకున్న అంకితభావమే మిమ్మల్ని ఈ స్థాయిలో ఉంచిందంటూ' కామెంట్స్ పెడుతున్నారు. 'గ్లోబల్ ఐకాన్ స్టార్' అనే హ్యాష్ ట్యాగ్‌తో ట్వీట్లు చేస్తున్నారు.ఇక పాన్ ఇండియా హీరోగా ఇమేజ్‌ను సొంతం చేసుకున్న బన్నీ తన అభిమానులతో ఎప్పుడూ టచ్‌లో ఉంటాడు. ఆయనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఫ్యాన్స్‌తో పంచుకొంటూ వారిలో జోష్ నింపుతుంటాడు. ప్రస్తుతం 'పుష్ప2' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న రిలీజ్ చెయ్యనున్నారు. 3 నిమిషాలు ఉండే ఈ టీజర్లో బన్నీ ఎలా కనిపిస్తాడా అని ఆయన అభిమానులు ఎదురుచూస్తున్నారు.

**మనం సినిమా**

## దాని కోసం యాచించాల్సిన అవసరం నాకు లేదు..: సమంత



సినిమారంగంలో ఉన్న అగ్ర కథానాయికల్లో సమంత ఒకరు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. త్వరలోనే ఈ టాలెంటెడ్ హీరోయిన్ 'శాకుంతలం' సినిమాతో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధంగా ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సామ్ నటీనటుల పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.చిత్ర పరిశ్రమలో నటీనటులకు సమాన పారితోషికం గురించి మాట్లాడిన సామ్.. ''నేను ప్రత్యక్షంగా కాకపోయినా ఈ విషయంపై పోరాడుతున్నాను. అలాగని సమానంగా పారితోషికం ఇవ్వాలని నేను పోరాతున్నట్లు కాదు.. కష్టాన్ని చూసి రెమ్యునరేషన్ ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను. నా శ్రమ చూసి 'మేము మీకు ఇంత పారితోషికం ఇవ్వాలనుకుంటున్నాం' అని సినిమాకు చెందిన వాళ్లే చెప్పాలి. అంతేకానీ నాకు ఇంత రెమ్యునరేషన్ ఇవ్వండి అని నేను యాచించాల్సిన అవసరం లేదు. ప్రేమ అనేది స్త్రీ, పురుషుల మధ్య మాత్రమే కాదని.. ఇద్దరు స్నేహితుల మధ్య కూడా ప్రేమానురాగాలు ఉంటాయ ని చెప్పింది. ఒక రిలేషన్‌లో విఫలమైతే అంతా అయిపోయినట్లు కాదు అని ఆమె తెలిపింది. ఇక సమంత ప్రధాన పాత్రలో నటించిన 'శాకుంతలం' సినిమా ఏప్రిల్ 14న విడుదల కానుంది. ఇప్పటికే ట్రైలర్, ఫస్ట్ లుక్‌లతో చిత్రబృందం ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. గత కొన్నిరోజులుగా వరస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఈరోజు సాయంత్రం ఈ సినిమాకు సంబంధించిన త్రీడీ ట్రైలర్‌ను విడుదలచెయ్యనున్నారు.

## ప్రపంచ రికార్డు సాధించిన జయజానకి నాయక



యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ జయజానకి నాయక ప్రపంచ రికార్డు క్రియేట్ చేసింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించింది.జయజానకి నాయక తెలుగులో భారీ విజయాన్ని అందుకోలేకపోయింది. 2017లో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. కానీ యాక్షన్ సీన్స్ మాత్రం బోయపాటి మార్క్ ఉంటుంది. ఇక ఈ యూట్యూబ్ లో హిందీ వర్షన్ అందుబాటులో ఉంది. జయజానకి హిందీ వర్షన్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ తాజాగా ప్రపంచ రికార్డు సాధించింది.709 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఇప్పటివరకు ప్రపంచం మొత్తంలో 709 కోట్ల వ్యూస్ వచ్చిన మొదటి సినిమాగా రికార్డు క్రియేట్ చేసింది జయజానకి నాయక. మన దగ్గర ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయినా హిందీ ఆడియన్స్‌ను మాత్రం బాగా మెప్పించింది. ఇక ఈ తర్వాత కేజీఎఫ్ 702 కోట్ల వ్యూస్‌తో సెకండ్ ప్లేస్‌లో ఉంది. ఇక ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ ఛత్రపతిని హిందీలో రీమేక్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బాలీవుడ్‌లో రిలీజ్ కానుంది.

## ముంబైలో మెరిసిన ఎర్ర గులాబీ



లేడీ పవర్ స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకుంది హీరోయిన్ 'సాయి పల్లవి'. శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేసిన ఫిదా సినిమాతో తెలుగు తెరపై మెరిసిన సాయి పల్లవికి ఫస్ట్ సినిమాతో సూపర్బ్ ఫేమ్ వచ్చింది. డెబ్యూతోనే స్టార్ హీరోయిన్ అనిపించుకున్న సాయి పల్లవి, తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. సాయి పల్లవి ఫిల్మోగ్రఫీలోని లవ్ స్టోరీ, శ్యాం సింగ రాయ్, విరాట పర్వం లాంటి సినిమాల పేర్లు చూస్తే ఈ మధ్య కాలంలో ఏ హీరోయిన్ ఇంత పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న రోల్స్ పడలేదు అంటే అతిశయోక్తి కాదు. చీర కట్టులో కూడా మోస్ట్ గ్లామరస్‌గా కనిపించగల సాయి పల్లవికి తెలుగు రాష్ట్రాల్లో సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఆమెని చూడడానికే ఆడియన్స్ థియేటర్స్‌కి వెళ్తున్నారు అంటే సాయి పల్లవి క్రేజ్ ఏ రేంజులో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సినిమాలకి కాస్త దూరంగా ఉన్న సాయి పల్లవి, గత రాత్రి నుంచి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంది.ఇందుకు కారణం సాయి పల్లవి, తన ట్రేడ్ మార్క్ లాంటి రెడ్ సారీలో కనిపించడమే. ముంబైలో జరిగిన క్రిటిక్స్ ఛాయిస్ అవార్డ్స్ ఫంక్షన్‌లో సాయి పల్లవి తళుక్కున మెరిసింది. గతేడాది రిలీజ్ అయిన 'గార్గి' సినిమాకి గాను సాయి పల్లవికి 'బెస్ట్ హీరోయిన్' అవార్డ్ వచ్చింది. ఈ అవార్డ్‌ని అందుకోవ డానికి సాయి పల్లవి ముంబై వెళ్లింది. ఈ సందర్భంగా రెడ్ సారీలో కనిపించిన సాయి పల్లవిని కెమెరాలు బంధించాయి. అంతే సాయి పల్లవి కొత్త ఫోటోలు ట్విట్టర్‌లో ట్రెండ్ అవుతున్నాయి. లాస్ట్ ఇయర్ నుంచి సినిమాలని సైన్ చెయ్యకుండా సైలెంట్‌గా ఉన్నా సాయి పల్లవి క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు అనడానికి ట్విట్టర్‌లో అవుతున్న ట్రెండే ఉదాహరణ. అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2 సినిమాలో సాయి పల్లవి నటిస్తుంది, ఈ పాన్ ఇండియా సినిమా కోసం పది రోజుల కాల్ షీట్స్ కూడా కేటాయించింది అనే వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఇందులో ఎంతవరకు నిజముందో చూడాలి.

## యంగ్ హీరోతో కలిసి మాస్ రాజా మల్టీస్టారర్..



మాస్ మహారాజ్ రవితేజ వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీద ఉన్నారు. ఇప్పటికే బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొట్టారు రవితేజ. త్రినాథ్‌రావు నక్కిన దర్శకత్వంలో ధమాకా చేశారు రవితేజ. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ మంచి విజయాన్ని అందుకుంది. ఆ వెంటనే మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్యలో నటించారు రవి తేజ. ఈ కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక ఇప్పుడు వరుస సినిమాలను లైనప్ చేసి ఆయా షూటిం గ్స్‌తో బిజీగా ఉన్నాడు. వీటిలో ముందుగా రావణాసుర అనే సినిమాతో రాబోతున్నాడు మాస్ రాజా. సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తోన్న ఈ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ నుంచి విడుదలైన పాటలు, టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలాగే ఈ సినిమా తర్వాత టైగర్ నాగేశ్వరావు అనే సినిమా చేస్తున్నాడు.అయితే ఇప్పుడు రవితేజ ఓ యంగ్ హీరోతో కలిసి మల్టీస్టారర్ చేస్తున్నారని తెలుస్తోంది. ఓ యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే ఆ దర్శకుడు ఇద్దరు హీరోలకు కథ చెప్పాడట. ఇద్దరికీ కథ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చారట.శర్వానంద్ ప్రస్తుతం వరుస ఫ్లాప్‌లతో ఉన్నాడు. ఈ మధ్యలో చేసిన ఒకేఒక జీవితం మంచి టాక్ సొంతం చేసుకున్నప్పటికి సాలిడ్ హిట్ అవ్వలేకపోయింది. దాంతో శర్వానంద్ ఇప్పుడు రవితేజతో కలిసి చేసే సినిమాపైనే ఆశలు పెట్టుకున్నాడు. ఈ క్రేజీ కాంబో నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందన్నది ఇండస్ట్రీ టాక్. మరి ఈ ఎలా ఉంటుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.